UNIVERSAL LIBRARY
OU_204644
UNIVERSAL LIBRARY

# శ్రీ మహమ్మద్ రసూల్ వారి చరిత్ర

ఇది

## శ్రీ ఉమర్ అలీషాకవి కృతము

శ్రీ ఉమర్ ఆలీషాకవి గ్రంథ ప్రచురణ సంఘమువారిచేఁ
ప్రకటింపఁబడినది


పి ఠా పు ర ము

కాపీరైటు రిజిష్టరు ]

[ వెల రూ. 2-8-0

రెండవటి కూర్పు 1000 ప్రతులు
1 9 5 5

శ్రీ సరస్వతీ ముద్రాక్షరశాల
రా జ మ ం డ్రి



**Dr. Umar Ali Shah,** D. Litt (A. I. A.)

TELUGU POET

**[ PHOTO 1935 ]**

# శ్రీ ఉమర్ అలీషాకవిగారి జీవితసంగ్రహము

శ్రీ ఉమర్ అలీషాకవిగారు పీఠికాపురమున క్రీ. శ. 1885 వ సం॥ లో జన్మించిరి. వీరి తండ్రిగారు మహర్షి మొహియద్దీన్ బాషా గురువర్యులు. వీరి జనని చాంద్‌బీబీగారు.

వీరి తండ్రిగారు అరబ్బీ, పారశీక, సంస్కృతాంధ్ర పండితులు, ఆధ్యాత్మిక విద్యాపీఠాచార్యులు, ఆత్మవిద్యాపారంగతులు. వీరి కుటుంబము పూర్వమునుండియు భాషాపాండిత్యమునకు, ఆధ్యాత్మికవిద్యా సంపత్తికిని ప్రఖ్యాతిగాంచినది. శ్రీ కవిగారు చిన్ననాడే సంస్కృతాంధ్రములు విశేషముగా నభ్యసించిరి. తదుపరి అరబ్బీ, పారశీ ఆంగ్లభాషలు నేర్చిరి. వీరు ఆంగ్లమున వ్రాయుట, మాట్లాడుట యెఱుంగుదురు. కాని ఆంగ్ల పద్య కావ్యములందు ఎంతమాత్రము వీరికి ప్రవేశము లేదు. వీరు సహజకవులు. వీరి 14 వ వర్షమున తెనుగున ధారాళముగా కవిత్వము చెప్పిరి. వీరి 18 వ యేట 'మణిమాల' యను నాటకము వ్రాసి అచ్చొత్తించిరి. అది షేక్స్‌పియర్ మహాకవి నాటకమువలె నున్నదని అప్పటి పత్రికలు కొనియాడినవి. వీరి కనేకచోట్ల ఉద్యోగము లిచ్చెదమని ఆహ్వానించినను వాటి నంగీకరింపక భాషాసేవ దేశసేవ చేయుచు తమ జీవితమును గడిపిరి. వీరు 1924 వ సంవత్సరము డిశంబరు నెలలో అఖిలభారత శాసనసభకు సభ్యులైరి. ఆపదవి వీరి మరణమువరకు నుండెను.

వీరికి International Academy of America వారు 1936 సంవత్సరమున Doctor of Literature బిరుద మొసగిరి. శ్రీ కవిగారు వంశపారంపర్యముగా వచ్చుచున్న ఆధ్యాత్మిక విద్యాపీఠమునకు ఆచార్యులై పదహారువేల జనమును శిష్యులుగా నొనర్చిరి.

వీరి యోగికజ్ఞానమును కొనియాడుచు జ్ఞానసభాసభ్యులు వీరికి బ్రహ్మర్షి బిరుద మొసంగిరి. వీరి సతీమణి అగ్బరు బీబీగారు వీరితో డిల్లీ నగరమువెళ్ళి ది 5-4-35 తేదీని దివి నలంకరించిరి. ఆదినమున డిల్లీ శాసనసభ మూయబడెను. వీరు గతించినప్పుడు వీరికి అయిదుగురు కుమారులు యిరువురు కుమార్తెలు పెక్కురు పౌత్రపౌత్రిక లుండిరి.

శ్రీ కవిగారి జీవిత చరిత్ర ప్రత్యేక పుస్తకముగా వ్రాయబడుచున్నది. వీరు రచించిన సూఫీ వేదాంతగ్రంథమందు వీరి జీవితము సంగ్రహముగా నిట్లు వ్రాసిరి.

## —• స్వీయము •—

క. ఆమొహియద్దీన్ బాద్షా
నామ మహాయోగి కగ్రనందనుఁడను నా
నామహితాగమ హిత వి
ద్యామత "ఉమ్రాలిషా" మహాకవి నేనున్

సీ. రచియించినాఁడ విభ్రాజితనవ్యప్ర
బంధముల్ పది కావ్యబంధములుగ
వ్రాసినాఁడను కల్పనాసక్త మతి పది
నాటకంబులను కర్నాటసక్కిఁ
కూర్చినాఁడను కళాకోవిదుల్ కొనియాడ
నవలలు పది నవ నవల లనఁగ
తెలిగించినాఁడ నుద్దీపితాఖండ సా
రసి కావ్యములు పది రసికులలర

తే. రసము పెంపార నవధాన క్రమములందు
ఆశువులయందు పాటలయందు కవిత
చెప్పినాఁడ నుపన్యాస సీమలెక్క
యనని "ఉమ్రాలిషాకవి" యనఁగ నేను

ఉ. రాజులఁ జూచితిన్ సుకవిరాజుల నోర్చితిఁ బేరుమ్రోయ రా
రాజుల నోలగంబుల విరాజితపండిత సత్కవీంద్ర వి
భ్రాజిత మాలవీబిరుద పట్టముఁబొందితి యూనివర్సిటిన్
దేజము మీఱ సభ్యుఁడయితిన్ మతిబోధకుఁడైతిఁ గ్రమ్మఱన్.

ఉ. వ్యాసములున్ విమర్శనలు భావకవిత్వరసైకచారు వి
న్యాసములున్ మతాంతరమహాపరివర్తన తత్త్వరూపకో
పాసనముల్ పురాణములు వ్రాసితి భారతభూమి నే నుప
న్యాసము లిచ్చుచున్ దిరిగినాఁడను "ఉమ్రలిషా" కవీంద్రుఁడన్.

ఉ. వేలు రచించి విద్యలను బెట్టి గడించితి పారితోషికా
ద్యాళిని వేయినూట పదియార్లను సింహతలాటముల్ మహా
కీలక సత్కళా కనక విశ్రుతముల్ జయభేరిమ్రోఁత హిం
తాలవనీనటత్కవి తండము లేమిటి లెక్క మాకడన్.

సీ. సాధించితిని యోగసాధనంబులు హిమా
గమ మెక్కి మాతిని చక్కాడియాడి
బోధించితిని జ్ఞానసాధనక్రమములు
చెవినిల్లుగాఁ జేసి చెప్పిచెప్పి !
సవరించితిని పెద్ద సారస్వతంబును
శబ్దశాస్త్రంబులు జదివిచదివి;
చూపించితిని రాజ్యలోపంబు లాంగ్ల ప్ర
భుత్వంబు ముంగర మోపి మోపి,

తే. ఇప్పుడప్పుడె నలుబదియేండ్లపైన
దాఁటిపోయెను వయసు నీనాఁటికైన
శాంతి గలుగదు నీకళాధ్వాంతమందు
జీవితము తెన్ను సుడిబోవు నావపోలు.

మ. నను నీజ్ఞానమహాసభాసదులు నానందాన వర్ధించి ఆ
దిని మీపూర్వపితామహుల్ గురువులై దివ్యత్వమే పొరఁగా
ఘనవిజ్ఞానకళాప్రవృత్తి (నజిహ్వా)త్కాంతారముల్ నింపి రా
మని మీరాకృతి బోధసేయఁదగు 'ఉమ్రాలీష' భాషాగతిన్.

మ. అని నెయ్యంబునఁ గోరఁగా విని మహోర్షంబు సంధిల్ల నా
నని యాజ్ఞానమహాసభాకథ, మత్యంతంబు కష్టంబు మే
దిని సంసారనిమగ్నమానసులు వర్ధింపంగ సాధ్యంబు గా
దని యున్నంత తెలుంగ సేతువని నే నారంభమున్ జేసితిన్.

భారతదేశ శాసనసభా సభికత్వపదంబుఁ జేర నేఁ
గోరఁగ జ్ఞాన సభ్యులు నకుంఠితదీక్ష జగంబు మెచ్చగా
భూరితప స్సమాధి తమ బుద్ధిని నిల్పి జయంబుఁ దెచ్చినా
రారయు జ్ఞానశక్తికి నజాండము కంపిలుచుండు జూచితే.

చ కవిత తెలుంగనట్టి పృథుకాలము వ్రాసితి పుస్తకంబు లా
కవిత తెలింగి వ్రాయుటకు గంటము రాదు నుపన్యసించు నా
డివముల విద్యతోఁ గలసి తృప్తిఘటించెడు వాని నిప్పుడో
లవము నుపన్యసించుటకు లజ్జఘటించెడు నేమిచెప్పుదున్.

శా. ఢిల్లీ భారతశాసనైకసభ రూఢిన్ బ్రాతినిధ్యంబు సం
ధిల్లన్ జేరి మహత్తరోజ్జ్వలకళాధిక్యంబు రాజిల్ల వి
ద్వల్లోకంబున రాజకీయకలనావ్యాపారపారంగతం
బెల్లన్ వేట్కను నిర్వహించుచును నేనీగ్రంధమున్ *వ్రాసితిన్.

ఉ. ఏను హిమాలయంబుపయి కెక్కి తపస్వులఁజూచి వారి వి
జ్ఞానములన్ గ్రహించి విజనంబగుచోట రచించినాఁడ నా
నా నవ కావ్యమార్గము లనంతముగా హృదయాంతరంగ వి
జ్ఞానము విశ్వరూపముగఁ గన్పడునట్లు దృశంబు మార్చుచున్.

శా. నాలోనున్నవి నేనుజూచినవి విన్నాణంబులై లోకమం
దాలోకింపఁగ రాని యీ యమరవిద్యాతత్త్వమర్మంబు లం
దేలోటున్ జనియింప దీశ్వర రహస్యైకైక మీమార్గమే
మేలా దాచెదమంచుఁ జెప్పితిమి మీరిద్ధాత్ములై తేరఁగన్.

కం. మాతాతయు మాతండ్రియు
ఖ్యాతిని ఆఖైలలీ మహాగురువర వి
ద్యాతత్త్వము నేర్చిరి త
ద్రీతుల వివరింతు యోగరీతులు తెలియన్

ఉ. ఎల్లరు జెప్పుచుండిరల యీశ్వరుఁడీవని మీరుగూడ నా
కల్లలు బొల్లులల్లి కధగా నిటుకల్పనఁజేసి చెప్పగా
నొల్లునెయంచు మీరలన నోపుదు రేమొ తదీయవాస్తవం
బల్ల రహస్యమున్ దెలిపి యద్భుతమార్గము విప్పిపెట్టితిన్.

మ. కనదుల్ పాదరసంబు తాత్త్వికుడు బంగారంబుగావించున
ట్లనుమానాస్పదమై వినాశకరమై యల్లాడు జీవుంను బ్ర
హ్మనుగా మార్చెడు శ్రోతజాపితి నిది ధ్యాసంబు సంధించి మీ
కనులన్ విప్పెడు శూన్యమందు హరిసంకాశంబు సంధిల్లెడున్.

---

* సూఫీవేదాంత దర్శము.

ఉ. మేమురచించు గీతములు మృత్యువాయువు పథంబులందులో
క్షేమియు నర్థహానికెడమియ్యక ఉన్నది యున్నయట్లుగా
నేమహనీయుడున్ వసిచి యీశ్వరరూపమెఱుంగ నేర్చునో
ఆమహితాత్ముడొక్కఁడె యదార్థమెఱింగి మృతిన్ జయించెడున్

శా. నాతోనున్న మహాకవీశ్వరుల నానా కావ్యముల్ వ్రాసినెం
తో తత్త్వాత్మక దృక్ప్రపంచకము నుద్యోగించి చిత్రించుచున్
చైతన్యంబు గలుగంగ జేసితి మహాసత్యస్వరూపంబుతోఁ
జేతోవీధి నీశ్వరుంగనెడు వైచిత్ర్యంబు జూపించితిన్.

ఉ. ఎవ్వరి నొవ్వనాడమిటు లెవ్వరినోరును కట్టివేయమే
మెవ్వరిదారి దూరిమరలింపము మాకడవచ్చు వారితో
నివ్వటిలంగ నీతెలివునేర్పి తరించుమటంచు చెప్పి మా
దివ్వెవెలుంగ జేసెదము దివ్యులుగన్పడ బుద్ధ్రమాన్పడన్.

—♦ అగ్బరాంబ ♦—

శా. ఆఢిల్లీనగరాంగ్ల శాసనసభాభ్యర్థిత్వ మర్థింపుఁ డం
చాడన్ నేను కృతార్థుఁడై జనిన నాకై వచ్చి ప్రాణంబులన్
వీడెన్ నాసతి అగ్బరాంబిక చలత్ విద్యుల్లతన్ బోలె; యీ
నాఁడే నక్రులు 'గోరి' పై విడుచుచు న్వర్తింతు నిర్జీవినై.

ఉ. ఏను రచించినట్టి కృతు లెన్నిఁటినో విని తల్లి; తండ్రి నా
నా నవ నాటక ప్రకరణంబులు నాఁడగ జూచినారు, ఢి
ల్లీ నగ రాంగ్లభారతమహీధవ శాసనసభ్య సత్పదం
బానఁగగాంచి "అగ్బ" రమ శాలయమేఁగె వెలుంగుచుక్కయై.

శా. ఎన్నోబాధలు బొందుచుండు మఱి నన్నీ భూమివర్జించి యా
పున్నాంపుంగని అగ్బరేఁగె దివికిన్ బూర్ణేందు బింబంబు వా
ర్థిన్నింద్రింపగ బోయి నట్లేఁక మహాంధీభూతమాలిన్య సం
ఛన్నాస్మన్నిషిద్ధజీవిత మభావం బెన్నినాళ్ళుండినన్.

సీ. ఏమాట చెప్పిన నెదురాడఁగా లేదు
పరమసాధ్వీత్వంబు వరలఁ కతన
ప్రాణాల నర్పించి పరిచర్యలను జేసె
పరమహర్షంబు ముందరను నిలువ
కలిమిలేములను నొక్కటిగాఁ గణియించె
నిత్యకల్యాణంబు నెలకొనంగ
ఏవురు కొడుకుల నిద్దరు కూఁతుల
ననిశంబు దీవించు నాత్మశాంతి

తే. ప్రతిదినంబు చదువు ఖురాన్నమాజో
శౌచశీలాన నలువది వత్సరములు
ధరణి జీవించి స్వర్గాన కరిగె అగ్బ
రాంబ దివిజులు నీరాజనంబులిడఁగ.

చం. పరమపవిత్ర యీవెలది పండితురాలు నితాంత సత్యసం
భరిత రసాత్మక ప్రకృతి వడ్డికిబారెడు ప్రేమమూర్తి సుం
దర సముపాసితం బయిన ధర్మపథంబును సంతరించి యీ
శ్వరునెద నగ్బరాంబ కడు ప్రార్థనసేయుచు నెల్లవేళలన్.

శా. పల్లెన్ బుట్టిన ఢిల్లిలో బ్రిటిషుసామ్రాజ్యంబు పాలించు వా
రెల్లన్ వచ్చి సమాధిజేసిరి భవన్మృత్యున్ విచారించి యో
ఫుల్లాబ్జానన్ "అగ్బరాంబిక" భవత్పుణ్యంబు దేశాల రా
జిల్లున్ విచ్చిన కుందఁబోలె వెస నే జేరాడుమన్నా నిటన్.

చం. హృదయము ముక్కలౌనటుల నేడ్చుచుఁ గన్నులనీరు కాల్వలై
చెదరఁగ నిమ్నలోకములఁ జేరుటకంటె సమాధిశొంటి నీ
సదనము జేరు మార్గము విచారణజేయుట లెస్స యైహి కా
స్పద విభవానుషంగభవబంధము వాసిన నిన్ను చూడఁగన్.

శ్రీ కవిగారు యిస్లాం మతస్థులు. వీరి మాతృభాష ఉర్దూ. ఆంధ్రభాష మాతృభాషగా కానివారు తెనుఁగున సరసకవిత్వముఁ జెప్పినవారు ఈకవిగారొక్కరే.

వీరు రచించిన గ్రంథము లేబదివర కున్నవి. శ్రీ కవిగారు తమ శిష్యులకు దర్శన మిచ్చుటకై నరసాపురము (పశ్చిమగోదావరిజిల్లా) వెళ్ళి అచ్చట ది 23 జనవరి 1945 వ నాటి సాయంత్రము 5 గంటలకు దివి నలంకరించిరి. వీరి భౌతికదేహమును పిఠాపురముc దెచ్చి 24 వ తేదీ సాయంత్రము రైలుస్టేషను వద్ద నున్న వారి యారామములో సమాధి చేసిరి.

# పీఠిక

కీర్తిశేషులు శ్రీ ఉమర్ అలీషాకవిగారు నాకుఁజిరమిత్రులు. కవిగా, పండితుఁడుగాఁ, వక్తగా, అధ్యాత్మవేత్తగా, కేంద్రశాసనసభ్యుఁడుగా వారు విశ్రుతి గాంచియుండుట యాంధ్రలోకమునకు సుపరిచితము. వారు బహుగ్రంథకర్తలు. ఆకృతులలో వారిజీవిత కాలములోఁ గొన్ని నాటకములు, నవలలు, తత్త్వగ్రంథములు, గేయములు మాత్రమే ముద్రితములయి లోకమున వెలువడియున్నవి. కాని గణ్యములగు నుత్తమకృతులు కొన్ని వారు జీవించియుండఁగా ముద్రితములయి ప్రకటనమందు భాగ్యమునొంది యుండలేదు. అందుచే వారి పుత్త్రులు, శిష్యులు వారి యముద్రితకృతులను బ్రకటించుటకును, ముద్రితములయినవానిలో నవరసమైనవానిని పునర్ముద్రణము గావించుటకును సంకల్పించి తన్మూలమునఁ ధన్యులగుటకు "శ్రీ ఉమర్ ఆలీషాకవి గ్రంథ ప్రచురణ సంఘము" అను పేర సారస్వత సంస్థను నెలకొలిపి భాషాసేవను గావించుచుండుట మిక్కిలి ప్రసంసనీయము. ఈ గ్రంథమండలిపక్షమున నింత వఱకుఁ గవిగారి యముద్రితకృతులలో, శ్రీ ఉమర్ ఖయ్యామ్, ఖండకావ్యసంపుటి, "అనసూయ – కళ" నామక నాటకద్వయము తత్త్వసందేశము, అనునవి ప్రకటితము లయి ప్రచారమందున్నవి. పితృకీర్తిని సుస్థిరమొనర్చుచు నిట్లు పితృసేవాపరాయణులగు శ్రీ కబీరుషాగారివంటి సత్పుత్త్రులు నేటికాలమున మిక్కిలి యరుదని చెప్పనక్కఱలేదు. ఏతాదృశ్యపుత్త్రరత్నమువలన శ్రీ ఉమర్ ఆలీషాగారు పుత్త్రవంతులలోఁ జరితార్థులయి నందుకు వారిమిత్రుఁడను నేనెంతయు సంతసించుచున్నాను.

శ్రీ ఆలీషాకవిగారికి శ్రీ మహమ్మదు ప్రవక్తయెడఁ గల భక్తి మేర యిడరానిది. ఆంధ్రదేశమున మహమ్మదీయసోదరులందఱుఁ గావించెడి "మహమ్మదు జయంతి" సందర్భములలో వారొసంగెడి యుపన్యాసముల విన్నవారి కీవిషయము విదితమయే యున్నది. బహుగ్రంథకర్తగాఁ గవిగారెన్ని గ్రంథములువ్రాసినను నవి వారి హృదయమున కంతగా సంతుష్టిని గూర్చియుండలేదు. శ్రీ మహమ్మదు రసూలువారి జీవితచరిత్రమును మహాకావ్యరూపమున రచించి ప్రచురించినఁగాని తమజీవితాదర్శము పరిపూర్ణము కానేరదని వారు భావించుచుండిరి. అందుచే జరమదశలోవారు తత్కావ్యరచనముకయి యుపక్రమించియుండిరి. కాని "శ్రేయాంసి బహువిఘ్నాని" అను సూక్తిచొప్పున వారా కావ్యరచనము పూర్తిగావింపక మున్నే యకాలమునఁ గీర్తిశేషులగుట గొప్పదురదృష్టము.

ఆలీషాకవిగారు నిరంతరము బహుకార్యనిమగ్నులై యుండెడివారు. అది వారి మిత్రమండలికి నాత్మీయవర్గమునకు లెస్సగా ననుభవమయిన విషయమే. ఏగ్రంథరచనకుఁ బూనుకొన్నను వారికి నిండయిన మనశ్శాంతితోఁ దదేకదృష్టితో మహాదీక్షావిధితో దానిని నిర్వహించు నవకాశముండెడిదిగాదు. పద్యములగాని గద్యములగాని మునుముందు కొందర కొందరగా రచించి చిత్తుస్థితిలో వానినుంచివేసి, తరువాతఁ బ్రకటనావసరములందు మాత్రమే వానిని మరలసరిచూచి సవరించి ముద్రణమునకిచ్చుట పరిపాటిగా జరిగెడిది. అందువలన జరమ దశలో వారు మఱింత యలజడితోనే కాలమును గడపినవారు. అందుచేత నెంత యభిమత కార్యమయినను నవసానదశలో నుద్యమింపఁబడిన యీమహాగ్రంథరచనము, అసమగ్రముగ నిలచిపోవుటయే గాక, రచింపఁబడినంతవఱకయినను వారిచే మరలసరిచూడఁబడి, ప్రకరణవిభాగమేర్పడి ముద్రణమునకనువగురీతిని సాపుగా వ్రాయఁబడుట జరిగియుండలేదు. అందుచే శ్రీ కబీర్ షాగారు అందనుకులుగా మిక్కిలి చిత్తుస్థితిలోనున్న యీగ్రంథశకలములను జేర్చి సాపువ్రాయించి యీకృతిని ప్రకటనార్హముగు గతికిఁదీర్చి పరిష్కరించుభారమును నాకప్పగించిరి. ఇది నాతలకుమీఱినపనియని బాగుగా నెఱింగియు, గ్రంథావతారికలోని మొదటి 65 పద్యములను జదివినంతనే. కీర్తిశేషులయిన నామిత్రులు ఆలీషాకవిగారెట్టి పవిత్రోన్నతభావముతో నీమహాగ్రంథరచనము సంకల్పించి యుపక్రమించినదియుఁ దక్కిన కృతులకన్న నీకృతిరచనము వారికెంత యభిమతమయినదియు వ్యక్తము కాఁగా, మిత్రవర్యుని యీయుత్తమ కృతిని లభించినంతవఱకయిన లోకమునకుఁ బ్రకటించుటలోఁ దోడ్పడుట నాకుఁగూడఁ బరమవిధియని గ్రహించి నాయశక్తి యసమర్థత గమనింపకయే చేతనయినంతవఱకు శ్రమించి పరిష్కరించి వాకరిర్పించితిని.

ఇస్లాముమతమునకు సంబంధించిన పూర్వగ్రంథములేవియు నేను జదివియుండలేదు. అరబు, పెర్షియను వాఙ్మయములతో నాకు బరిచయమునులేదు. అందుచే మతతత్త్వ నిరూపణములోనేమి కొందఱు పురాతనవ్యక్తుల నామముల నుదాహరించుటలోనేమి యిందుఁ బెక్కువ్యత్యాసములు దొరలియుండవచ్చును. నాపరిష్కరణము చాలవఱకు భాషావిషయికమయినది మాత్రమే.

ఆలీషాకవిగారు మహమ్మదువారి జీవితచరిత్రమును ఇస్లాముమతప్రచారచరిత్రము నెంతదనుకరచించి గ్రంథము కేరూపమున నెట్టిస్థితిలో ముగింపనెంచిరో తెలియదు. ఇస్లాముమత మేకేశ్వరోపాసనాత్మకమనుట జగద్విదితము. మహమ్మదువారు జనించునప్పటికి అరేబియాదేశము బహురూపకములయిన విగ్రహారాధనములకు, దురాచారములకు నిలయమైయుండెడిది. దేశీయులు వానికిలోనయి, తరతరములనుండి వేళ్ళుపాఱిన,

సాంఘిక దురాచారములకు దాసులయి, సదసద్విచారవిమూఢులయి, పూర్వాచారములందలి మూఢవిశ్వాసములతో వాని నిర్వహించుటలో మొండిపట్టుదలను గలిగియుండెడి వారు అట్టివారికి హితబోధ గావించి, వారిలో సత్యసమ్మతమయిన యేకేశ్వరోపాసనా మతమును నాటుకొల్పుట యెట్టివారికిని దుర్ఘటమే యని చెప్పనక్కరలేదు. ఇట్టిపరిసరములలోఁ బరిస్థితులలో నవతరించిన మహమ్మదువారెన్నెన్ని బాధలుపడి యరబులలో ఇస్లామును నెలకొల్పఁగల్గినది ప్రకృతగ్రంథమునఁ గాననగును. వారివంశము, జననము బాల్యము, వివాహము, సంతానము, పూర్వప్రవక్తలచరిత్రము మున్నగువిషయములు సంగ్రహముగ వివరింపఁబడి యటుతరువాత ఇస్లాము మతతత్త్వసిద్ధాంతములు, వాని సహింపక పూర్వాచారపరాయణులగు ఖురేషులు మహమ్మదువారితోఁ బ్రతిఘటించి వారికి ఘటించిన కష్టపరంపరలు నెక్కువగా నుదాహరింపఁబడినవి. ఎట్టియిక్కట్టు లెదురొన్నను సత్యమతస్థాపనకయి ప్రవక్తగాఁ దన్నవతరింపఁజేసిన అల్లాయే (పరమేశ్వరుఁడే) యడ్డంకులనెల్ల నివారించి నిజాభీష్టమును జయప్రదముగా నిర్వహింపఁగలఁడను దృఢవిశ్వాసముతో మహమ్మదువారీశ్వరునే శరణముగాఁగొని యెంతమాత్రము నిరుత్సాహమొందక తమ మతబోధను సాగించుచుండిరి. అనన్యశరణ్యబుద్ధితో నీశ్వరోపాసనమొనర్చువారికిఁ దాసిల్లు సిరులెల్ల మంచువలె విరిసి విజయసిద్ధి గలిగితీరునని సకలదేశ వాఙ్మయములు నుడువుచున్నవి. "కులిశం కుసుమతి, దహనస్తుహినతి, వారాంనిధిర్ధ్రువం స్థలతి. శత్రుర్మిత్రతి విషమప్యమృతతి, శివేశప్రలపతో భక్త్యా" (పిడి పుష్పంబగు నగ్ని మంచగు నకూపారంబు భూమిస్థలంబవు శత్రుండతి మిత్రుఁడౌ విషము దివ్యాహారమౌనెన్నఁగా నవనీమండలిలోపలం శివశివ వేత్యాభాషణోల్లాసికిన్.) అని చాటినాఁడొక మహా భక్తుఁడు. ఇట్లే మహమ్మదు వారిని ప్రబలవిరోధులయి ప్రతిఘటించిన ఉమర్ మున్నగు ప్రతిపక్షప్రముఖనాయకులే క్రమముగా నాత్మప్రబోధమంది మహమ్మదు వారికి శిష్యులయి తన్మతప్రచారమునకయి వారికి బాసటగనిల్చిన తెఱంగులిందు దెలింగింపఁబడినవి. అంతటితోఁ దక్కిన ఖురేషులెల్ల బీరము నీఱయి, వేఱుగతిగానక ధైర్యము దక్కి నిర్వేదముతో స్వదేశనిర్గమన మొనర్చివారని చెప్పుటతోఁ బ్రకృతగ్రంథమందలి కథాభాగము ముగిసినది. ఇందువలన మహమ్మదువారి విజయసిద్ధి ప్రతిపాదితమయినట్లే గ్రహింపనగును. అందుచే దీనిని ప్రథమభాగమని పేరిడి ప్రకటించితిమి. గ్రంథము చివరనున్న గద్యము మేము కూర్చినదే గాని. అలీషాకవిగారు వ్రాసినది కాదని చదువరులకు నివేదించుచున్నాను.

ఎంతశ్రద్ధతో ప్రూఫులు దిద్దినను ముద్రణము మఱొకచోట జరుగుటచే కొన్నియచ్చు తప్పులుండక తప్పినది కాదు. అట్టివానిలోఁ బ్రధానమయినవి శుద్ధపత్రికలోఁ జేర్చితిమి. మొదటిపుటలోని, మొదటిపద్య పద్యమందలి "ఇస్లాం" "భక్తి" ఇత్యాది

సంయుక్తాక్షరయుతశబ్దములలోవలె సంయుక్తాక్షరములడుగున దేలిపోయిన తావులెక్కువగానుండవచ్చును. అట్టివాని నన్నిటిని జేర్చిన శుద్ధప్రతి పెద్దదియగును గావున గొన్నిటినిమాత్రమే చేర్చితిమి. అరసున్నలంటని తావులు, అనవసరములుగను వ్యత్యస్తములుగను ముద్రితమయినచోటులు, వత్తులు, "థ" కారమధ్యమున బొట్టులుంటని తావులు నందందుగలవు. ఇట్టివన్నియు బాఠకులు సులభముగ గుర్తింపనేర్తురు కావున వారే వానిని సవరించుకొందురుగాక యని ప్రార్థింతును.

ఆంధ్రులలో మహమ్మదీయసోదరులేగాక యితరులుగూడ నీకృతి నాదరించి శ్రీ మహమ్మదుప్రవక్త వారిచరిత్రమును గ్రహించి ధన్యులయ్యెదరుగాక యని యాశించుచున్నాను.

ఇట్లు
విద్వద్విధేయుఁడు
బండారు తమ్మయ్య

కాకినాడ
18 - 3 - 55

# అభివందనములు

శ్రీ ఉమర్ అలీషాకవి గ్రంథప్రచురణ సంఘము యేర్పడిన నప్పటి నుండియు శ్రీ కవిగారి అముద్రిత గ్రంథములు, తిరిగి ముద్రింపబడవలసిన గ్రంథములు ప్రకటించు కార్యము భగవదనుగ్రహమువలన కొనసాగుచున్నది. శ్రీ అలీషాకవిగారి గ్రంథములు ప్రచురించి ఆంధ్రభాషావధూటి నలంకరించుచున్న ఈ గ్రంథ ప్రచురణ సంఘము వారిని ఆంధ్రమహాజను లెంతయు కొనియాడుచున్నారు. వీరి యావద్గ్రంథములు ప్రచురించి కృతకృత్యు లగునట్లు భగవంతుడు మమ్ము తోడ్పడుగాక.

ఈ సంవత్సరము శ్రీ అలీషా కవికృత మహమ్మద్ రసూల్‌వారి దివ్యచరిత్రము ప్రచురించినాము. ఇది శ్రీ కవిగారు వ్రాసిన పద్యకావ్యములలో ఆఖరిది.

ఈ గ్రంథ ప్రచురణకై ఈ దిగువ పేర్కొనిన జ్ఞాన సభాసభ్యులు ధనసహాయ మొనర్చిరి ;

శ్రీమతి అల్లూరి సత్తెయ్యమ్మగారు
శ్రీమతి పెనుమెత్స బంగారమ్మగారు
శ్రీ మేకా వెంకటరాయుడుగారు
శ్రీ తమ్మినీటి సత్యంగారు
శ్రీ యార్లగడ్డ వీర్రాజుగారు
శ్రీ మేకా రామస్వామిగారు
శ్రీ తేటినేటి చినసత్యనారాయణగారు

వీరెల్లరకు మా కృతజ్ఞతాభివందనములు.

చిన్నచిన్న కాగితములపై వ్రాసియున్న ఈ గ్రంథమును పరిశోధించి గ్రంథప్రచురణమునకు తోడ్పడిన "విమర్శకాగ్రేసర" శ్రీ బెండారు తమ్మయ్యగారికి మా కృతజ్ఞతాపూర్వకములగు వందనములు.

శ్రీ సరస్వతీ ముద్రణాలయాధికారులగు శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు గారు శ్రీ కవిగారియెడల ఆదరాభిమానములు గలిగి ఈ గ్రంథమును జాగ్రత్తగా ముద్రించినందులకు వారికి మా వందనములు.

పిఠాపురము
5 – 4 – 1955

ఇట్లు
శ్రీ ఉమర్ అలీషా కవి
గ్రంథ ప్రచురణ సంఘము

# కృతి

## శ్రీ అక్బరున్నిసా బేగంగారు

అద్వితీయపరబ్రహ్మ మబ్ధిగాగ
అందు మొదటి తరంగమై యలరివెలయు
నామహమ్మదుస్వామి నేనాత్మయందు
దలతు నైహికాముష్మిక ఫలములకును.

*     *     *

అతి సుగుణాన్వితయగు నా
సతి " అక్బరు " ఢిల్లి పురిని చనియెను దివి కి
కృతి కృతిగా నిడెద సు
కృతిని మహమ్మద్రసూలు కృప కాపాడన్.

---

# శ్రీ మహమ్మద్ రసూల్ వారి చరిత్ర

శ్లో. హేఅల్లా కరుణాంక ! లోకజనకా ! కల్యాణసంధాయకా !
పాపానేకదురంతదోషహరణా ! సర్వంసహావందితా !
ధ్యానధ్యేయమతత్రయైకవినుతా ! ఇసాం ప్రతిష్ఠాపకా
త్వాం మాంపాహి "ఖుదా" నమామి సతతం భక్తి స్వరూపాన్వితం. 1

మ భగవంతుండు దయామయుండు నిఖిలవ్యాపారపారాయణుం
డగుణుం డవ్యయుఁ డక్షరుండు భయమాయాతీతుఁ డోంకారుఁడై
జగముల్ మూఁడు సృజించి తత్ప్రజకు విజ్ఞానంబు ధర్మంబుఁ దె
ల్పఁగ నూహించి ప్రవక్తలన్ బనుచు నల్లాఁగొల్తు నిష్టార్థినై. 2

శా. అల్లాయంచు జపించుచున్ మది నిధి ధ్యాసంబు గావించు వా
రెల్లన్ జన్మతరింతు రీశ్వరుని నెంతే నాత్మదర్శింతు రే
కల్లోలంబులఁ జెందరన్నిట మహాకల్యాణముల్ శాంతి సం
ధిల్లన్ గాంతురు జీవితాశయము వ్యక్తిత్వంబు సౌభాగ్యమున్. 3

ఉ. నీదయకేదిసాటి మహనీయుఁడవీవు కృపాప్రపూర్ణ! నీ
వేదితలంచినన్ జరుగ దీ? శ్వరుఁడీవు చరాచరాళి నీ
లోదయివాఱు రేఁబవలు లోకములన్నియు దేవదేవ ! మా
పై దయఁజూపు మ్రొక్కెదము బంధమువాయ రహీంఖుదాప్రభూ. 4

## శ్రీ రసూల్ మహమ్మద్ వారు

శా. ఆయాధ్యాత్మిక దివ్యతేజమొక కేంద్రాకారమై భూనభో
ధ్యాయంబై పరతత్త్వమై యమృతదివ్యద్యోతకంబై ప్రజా
గేయంబై యరుదేర నాతెఱఁగు జేగీయంబుగా వెల్గుఁ ద
న్మాయాదూరమహాపదార్థమె మహమ్మద్‌తేజ మూహింపఁగన్. 5

ఉ. ఏది వెలుంగు తాత్త్వికుల కేది నికేతన మేది యీశ్వరో
త్పాదితమైన మాయను బ్రధానముగాఁ గొని సృష్టిసేయఁగా
నేదితలంచుఁ దద్ధృతియతేంద్రియమై సదసత్స్వరూపమై
యాది "అనానియత్తు"ను మహమ్మదునే వినుతింతు నాయెదన్. 6

శా. ఏతేజంబు చరాచరాత్మక ప్రపంచేచ్ఛావిహారక్రియా
చైతన్యాత్మకమై గుణత్రితయనిస్స్వాణంబు మాత్రోర్మ్యనీ
భూతవ్రాతమనంత విశ్వచయసంభూతంబునై వెల్గునో
యాతేజంబు మహమ్మదై వెలసె "అల్లారబ్‌రహీ" మంచనన్. 7

మ. ఒకఁడే యీశ్వరుఁ డన్యదేవతల నుద్యోగించి ధ్యానించి మా
యకులోనై ప్రతిమార్చకుండగుచు మట్టైపోక విశ్వాకృతిన్
ప్రకృతిన్ మ్రాన్పడియున్న శక్తిని బరబ్రహ్మంబుగా మోసపో
వక "అల్లా" యనుఁడంచుఁ దెల్పిన మహమ్మద్ తేజమూహించెదన్. 8

ఉ. ఏది యసాధ్యమీయఖిల మెవ్వనియందుఁ బ్రదీప్తిగాంచు నిం
దేదిపదార్థ మేది సృజియించుచు నున్నదొ యేది యీజగ
ద్భేదములన్ వెలార్చి గుణభేదము లొందని యీశ్వరుండు వాఁ
డే దయివాఱు దైవమని యెంచు మహమ్మదునేఁ దలంచెదన్. 9

ఉ శోకము మోదమున్ గలిగి శోభిలుచున్ నిజకాంతిలేని యీ
లోక మదేమివస్తువా విలోకనసేయుట కందరాని య
స్తోకమహాపదార్థములు తోరణకట్టెడు నందు రూఢమై
యేకము నద్వితీయమగు నీశ్వరుఁగన్న రసూలు నెంచెదన్. 10

తే. గీ. అణువులందు రేణుల జలకణములందుఁ
గలఁడు సర్వేశ్వరుండైనఁ గానివాని
వదలి యేకాద్వితీయదైవమును దలఁచుఁ
డను మహమ్మదు ప్రభుని నేనభినుతింతు. 11

శా. వ్యాసుండీశుఁడు బుద్ధమౌనియు మతవ్యాఖ్యాత యాశంకరుం
దేసుక్రీస్తును మున్ప్రవక్తలు ప్రపంచేచ్ఛావిహారక్రియా
వ్యాసంగంబులఁ జెప్పలేని హరి విశ్వాకారు "అల్లా" నిధి
ధ్యాసన్ జూపిన శ్రీమహమ్మదును నిత్యంబేను నర్థించెదన్. 12

ఉ. మూఁడు జగంబులం దెవనిఁబోలు మహాత్ముఁడు పుట్టఁబోఁడొ ! యే
నాఁడు నమోమహమ్మదను నామము దిక్తటకుంభికుంభముల్
వేడుకనెక్కి పాడుచుఁ బ్రవీణతనాడునొ కీర్తికాంత మా
ఱేఁడని ; యారసూల్ ప్రభువరేణ్యుని నెంచెద నేఁదరించఁగన్. 13

ఉ. ఎవ్వని జీవితావధి యహింసకుఁ బ్రేమకు యౌగికాప్తికిన్
దివ్వెవిధాన లక్ష్యమయి దీప్తివహించునొ యెల్లవేళలం
దెవ్వని పాదధూళి వివిధేప్సితసిద్ధులఁ గూర్చు భూతియో
యవ్విభులోకవంద్యుని మహమ్మదునే శరణంబు వేఁడెదన్. 14

మ. భగవంతుండు వచించు వాక్యములు 'జిబ్రాయేలు' బోధింప నీ
జగముల్ మూఁడు తరింపఁబాడెను ఖురాన్ స్వర్గీయ సద్గీతికా
మగవిన్ స్వారిగఁబోయి యీశ్వరునితో మాట్లాడి యిస్లాము భూ
మగతిన్ దీరిచి యుద్ధరించిన మహమ్మద్స్వామి సేవించెదన్. 15

చ. ప్రతిమలఁ గొల్చువారి భగవంతునిపేర సరీసృపంబులన్
స్తుతి నొనరించువారి రవిసోముల విష్ణు వినాయకాదిదే
వతలను మ్రొక్కువారి జడభావములన్ బరిమార్చి యీశ్వరుం
డత డొకఁడే ఖుదాయను మహమ్మదు నెంచెద మోక్షసిద్ధికిన్. 16

చ. ప్రతిమలఁబట్టి దేవుఁడని పామరులై భజియించువారు దు
ర్గతి నరకాగ్ని కింధనములై పడి మాడి నశింతు రీశ్వరుం
డతుల దయాసముద్రుఁడు ననంతుఁ డతీంద్రియుఁ డౌట నిర్గుణా
కృతి భజియించుఁ డంచు విధియించు మహమ్మదునేఁ దలంచెదన్. 17

ఉ. ఏమహనీయమూర్తికయి యీజగముద్భవమై తరించెనో
కామదవాగ్నిలోఁ బడి వికావికలై నశియింపనున్న యీ
భూమిఁ బ్రజాప్రపంచముఁ బ్రపుణ్యపదంబునఁ బెట్టి కాచెనో
యామహమద్ రసూలును నహర్నిశమున్ మదినిల్పి వేఁడెదన్. 18

ఉ, ఈశ్వరుఁ డొక్కఁడే ప్రజలనేకులు భ్రాంతులు తారతమ్యముల్
నశ్వరమైన భావము లనంతకళాకలితంబునైన యీ
విశ్వము రెండునాళ్లవి వివేకముతోఁ బరమార్థమందు మీ
శాశ్వతదృష్టి నిల్పుఁడని చాటినమేటి రసూలు నెంచెదన్. 19

ఉ. పుట్టినదాది కష్టములఁ బొందుచు నుగ్గుఁబాలతోఁ
బెట్టినరీతి నోర్చుచుఁ బవిత్రచరిత్రముచేత వైరులన్
బట్టి యథార్థమార్గములఁ బావనులన్ బొనరించినట్టి స
ద్రమోట్టు రసూల్ ప్రవక్తఁ బరమప్రభు నే శరణంబు వేఁడెదన్. 20

ఉ. నేరని చిన్ననాఁడు జననీజనకుల్ దివికేఁగ నా నిరా
ధారదినాలలోఁ బిలిచి ధైర్యము చెప్పెడువారు లేక కాం
తారములందు గొఱ్ఱెల నదల్చి ప్రవక్తపదంబుగన్న తే
జోరవి శ్రీమహమ్మదు రసూలును నే శరణంబు వేఁడెదన్. 21

ఉ. పూతచరిత్ర మన్నిటికి ముఖ్యము నైతికశక్తి లేనిదే
జాతియుఁ బైకివచ్చి మనఁజాలదు కావున "ఇస్లాము" వి
ఖ్యాత వినీతి సత్వపుఁ బునాదులపై నెలకొల్పి పాతక
వ్రాతము నాపదాహతిని బాపితి నన్నరసూలు నెంచెదన్. 22

చ. అరబుల జాతిగుండియల నన్నిటిఁ బ్రేమరసైకకాంతి సం
భరితముఁజేసి యీశ్వరుని భక్తినిబోసి ప్రపంచవాంఛలన్
దొఱఁగ నమాజుశీలమును దోరపుశౌచము పూసి పుణ్యస
న్నిరతము సల్పినటి మహనీయు మహమ్మదు నాత్మనెంచెదన్. 23

ఉ. జూదరు లాత్మవంచకులు క్షుద్రదురాగ్రహులాసవాదికో
న్మాదపదార్థసేవకులు మానవహంతకులంగనారతుల్
కాదనకట్టి మూర్ఖుల నఖండవివేక ఖురానుగ్రంథసం
పాదనచే మరల్చిన కృపారసపూర్ణు "నబీ" ని నెంచెదన్. 24

కం. ధరణి దురాచారంబుల
బరిమారిచి శౌచశీలపక్కని నేకే
శ్వరుని నుపాసించుచు లో
నరయఁగబోధించు నామహమ్మదుఁ దలఁతున్ 25

కం. కరుణయు దీనులపై నా
దరణము స్త్రీలయెడ నీతిధర్మము భ్రాతృ
స్ఫురణము ఋజుమార్గము ప్రజ
లరయఁగ ఇస్లాము నామహమ్మదునెంతున్ 26

ఉ. ఎవ్వని జీవిత ప్రతతి యెల్లతమస్సును బాపితేజమై
నివ్వటిలంగనోపునొ యనేకమహత్త్వములొక్క వ్రేల్మిడిన్
నెవ్వెఱఁగంధఁజూపెనొ యనేకచరాచర జీవకోటిలో
నెవ్వని కాంతినిండి యగుపించునొ యట్టిరసూలు నెంచెదన్ 27

ఉ. ఈశ్వరుఁడన్న పేరు బహుశేశ్వరమైనది కాని యొక్కఁడే
విశ్వవిభుండటంచు నొకవేత్తయుఁజెప్పడు ; చెప్పె శ్రీరసూల్
శశ్వదలంకృతంబయిన సర్వము భౌతికరూపభేదమీ
నశ్వరమందు దేవుఁడు కనంబడునన్న రసూలునెంచెదన్ 28

తే. గీ. నశ్వరంబగు జగము విన్యస్తమైన
వస్తువున కుపాదానమై పరగునట్టి
యీశ్వరునకును జైతన్యమెనసినపుడు
తోఁచినవెలుంగె మహమదు స్తుతియిఁకేల ? 29

చ. అదియమృతంబు సత్పదము నవ్యయ మాసుబహాన్ సముత్సుక
ప్రదమహిమానుషంగము సబాహ్యమునంతర మింద్రియానుషం
గదహన కారణంబును బ్రకంపిత మైహికమా మహ
మ్మదు మహనీయతేజము నమాజునఁ జూతురుగాదె భక్తులున్ 30

### అబూబకర్ సిద్దీఖ్

చ. కలధనమెల్ల నర్థులకుఁ గాదనకిచ్చిన దాత నూతిలోఁ
జిలువవిషంబునున్ సరకుసేయక వేడ్క రసూలుసేవలో
నిలిచిన మేటి భక్తిరస నీరధిలోఁ జనునావ ; ప్రేమ రా
జిలు ఘనుఁడా "అబూబకరుసిద్దిఖు" నెంచెద నిష్టసిద్ధికిన్ 31

### ఉస్మాన్

చ. ఖిలమయిపోవకుండఁ బలుక్లిష్టసమస్యల నుక్కడంచి కే
వలము "ఖురాను" సంపుటమువ్రాసి సముద్ధరణంబొనర్చి ని
శ్చలసముపాసితంబగు యశస్సునుగన్న మహాత్మునుస్మాన్
దలఁచెద నిష్టసిద్ధికి నితాంత మహామహనీయశీలునిన్ 32

### ఉమర్

ఉ. మూఁడుపురంబులన్ శివుఁడుమున్ను జయించెనటంద్రు; ధాత్రిఁబో
రాడి యనేక లక్షలపురంబులుగెల్చె ఉమర్ మహాత్ముఁ డా
నాఁడు జగంబుమెచ్చఁ గరుణామయుఁ డాతని కెవ్వరీడు కొం
డాతఁ బదార్థశక్తు లొకటన్ విడఁదీసిన మేటినెంచెదన్ 33

అలీ

ఉ. కాలునినైనఁ ద్రోలు ఘనకాయ 'మహాబలశాలి విద్యచేఁ
జాలి యనంతవిశ్వమును జక్కడగించి తపస్సుచేత లో
కాళిని గీలుబొమ్మలుగనాడఁగఁ జేసిన తత్త్వవేత్తమౌ
లాలిని లోకమాన్యునిఁ గళాపరిపూర్ణుని నాత్మనెంచెదన్ 34

ఫాతిమాదేవి

కం. సతులకుఁ దలమానికమై
స్తుతిగాంచిన లోకమాత సూనృతయమృతా
కృతసుగుణాన్విత సద్వ్రత
మతి నే సేవింతు ఫాతిమాదేవి నెదన్. 35

హసన్ హుస్సేన్

కం. మతముఖిలాఫ తెజీదులు
హతమార్పఁగఁ జూడ వారి నవరోధింపన్
బ్రతినవహించి రణావని
హతులైన హసన్హుసేన్ మహాత్ములఁ దలఁతున్. 36

పిరానెపీర్

ఆ. గీ. శ్రీపిరానెపీర్ "నబీ" పాదములు మూఁపు
నందు మోయ యత్పదాబ్జములమ
గురువులెల్ల మోయఁగోరిరొ యట్టి మొ
హియ్యుదీన్ జిలాని నెదఁ దలంతు. 37

ఆఖల్ అలీషా

శా. మాయాతీతుఁడు భక్తవంద్యుఁడు జగన్మాన్యుండు నధ్యాత్మికా
ధ్యాయాధిష్ఠితుఁ డవ్యయుండు నిజవిద్యన్ జ్ఞానమార్గంబు త
ద్ధ్యేయధ్యానగరిష్ఠమైన పదముద్దీపింప బోధించునా
శ్రీయాఖై లలిషాగురూత్తముని నేసేవింతు నిష్టార్థినై. 38

అస్మద్ వంశము

కం. మాతాత కహనషావలి
మాతండ్రి మొహిదినుబాద్ష మానితగురుల
ద్వైతాధ్యాత్మిక విద్యా
నేతలయి వఱలిరి భక్తనివహము మెచ్చన్ 39

చాన్బియాంబిక

చం. పరమపవిత్రసూత్ర సముపాసితచారుచరిత్ర సాధ్వి వి
స్ఫురితతపస్సరోరుహసముజ్జ్వలమిత్ర కళావిచిత్ర, భా
సురనుతిపాత్ర సూనృతవిశోభిత యాస్తికకల్ప వైత్రబం
ధురశశిగాత్ర మజ్జనని దోయిలిమ్రొక్కెదఁ జాన్బియాంబికన్ 40

ఉ. కావ్యములున్ ప్రబంధములు గాథలు పాటలు నాటకంబులున్
దివ్యకవిత్వ శిల్పములు దీర్చితిఁబల్నవలల్ పురాణముల్
భవ్యచరిత్రముల్ కథలు వ్రాసితినాఖవుగాఁగ నెన్నియో
నవ్యవధానముల్ సలిపినాఁడను ఉమ్రలిషాకవీంద్రుఁడన్ 41

ఉ. ఏను ప్రవాహవేగమున నేఁగెడు మత్స్యములీలలోకవాం
ఛానదిఁబోవుచుండ నొకసారి మహమ్మదువారువచ్చి పు
ణ్యానుపఠింపఁజేసి రతిగౌరవమొప్పఁ దెలుంగు సేయ నా
మానసమందుఁదోఁచె ఋజుమార్గమునన్ బ్రజలున్ దరింపఁగన్ 42

శా. ఆపుణ్యాను ప్రవక్తజీవితముతోఁ బ్రారంభమై లోక వి
ద్యాపారాయణమైన వాఙ్మయముతోఁ దర్శించి యధ్యాత్మిక
శ్రీపర్వంబులమోసి యీశ్వరునెదన్ సేవించు మార్గంబుతో
రూపించన్ జనుదెంచెఁ గావున రసూల్ రూపంబు చిత్రించెదన్ 43

కం. ఆమహనీయ మహమ్మద్
స్వామిమహా జీవచరిత చారిత్రక వి
ద్యామార్గంబునఁ గలనిజ
మేమిటొ యెఱుగంగఁ బలుకునెద నొకనాఁటన్ 44

గీ. శ్రీమహమ్మద్ రషూలు సంస్థితితలంచి
శాంతి నిద్రించమాతల్లి చాన్బియాంబ
కలిసిమక్కాను జెంజెము కొలనినీరు
త్రావుచున్నట్టు కలవచ్చెఁ దత్పదమున 45

ఉ. ఒకమహనీయమూర్తి విమలోజ్జ్వలకీర్తి దయార్ద్రనైకకృ
త్స్నకల కలాకలాప గుణసంపదవర్తి విశోభితాభినం
దక విజయప్రపూర్తి భవదాహనివర్తి పవిత్రవిస్ఫురత్
ప్రకటనటత్ ప్రవక్త పదవర్తి మహమ్మదుచక్రవర్తిదాన్ 46

సీ. ధారాధరంబులు తోరణంబులుగట్టి
కుంభవృష్టిని సుధల్ కురియుచుండ
ముక్కోటిదేవతల్ ముందరకేతెంచి
స్వస్తిపాఠంబులు సలుపుచుండ
స్వర్ణదీనారముల్ స్వరయుక్తకృతుల ను
స్వాగతంబులు బరాబరులుసేయ
సృష్టిచరాచర జీవజాలంబులు
రమణీయ దివ్యహారతులనీయ

తే. గీ. ఇట్లు స్వర్లోక మిలఁ దిగినట్లుతోఁచ
స్వచ్ఛమైన ప్రశాంతతేజంబునందు
ఆమహమ్మదువారు ప్రత్యక్షమగుచుఁ
బ్రేమనాశ్వీరదించె నివ్వెఆగుఁజెంద 47

సీ. కాలమేఘంబులు కలిసిపోయెడువేళ
మెఱపులతోఁదోఁగు మింటిపగిదిఁ
బున్నమనెలఁతేఁడు పొలుపునోయగములు
వెలఁ బోసికొను వజ్రములతెఱంగు
ఆణిముత్తెపు సరులలరారు రంగారు
రంగవల్లికలఁ జెలంగునట్లు
వలిగాలియును నుషస్సులు మాటలాడుచుఁ
గళలతో నైక్యమై వెలయునట్లు

తే. గీ. తేజమురసమ్ముతోఁ గూడితేటతెల్ల
మైన సంధ్యలను నిశావధూనికేత
నములఁ బొల్చురాగారుణ నవ్యదివ్య
దీధితుల నబీమహమదు తెలియవచ్చె 48

చం. ఆదినిజమైన తేజము మహాద్భుతమందుఁ బ్రపంచసత్కళా
స్పదములు కేంద్రమై సొగసు సౌరభముప్పిళులూరు నామహా
పదము సుధాంశుసన్నిభము భావ్యము రాలు వరాలు వోసితేఁ
గదొరకదువినూత్న కథకంబగు దృశ్యమువేయు నేర్చినన్ 49

వ. అంత మహమ్మదు రసూలువారు. 50

కం. ఎదురై మాస్తుతులకు నా
స్పదమగు గారవముగూర్చి చనితన "గోరి"
సదనము స్వర్గీయ మహా
పదమును జూపించెఁ బ్రేమపద మేపారన్ 51

ఉ. ఆనిరవద్యమై విమలమైన మహాబహిరంగమందు మై
దానము చూడఁజోద్యము గతాగతికంబగు నేలజాలతో
జానయి సొంపులేని యొక చక్కి సమాధినిజూపి శ్రీరసూల్
స్థానముగాఁగఁ జెప్పెనది తథ్యమె చెప్పఁడటన్న నాతఁడున్ 52

కం. ఒకవ్రేలితోడ సంజ్ఞను
బ్రకటింపఁగ "గోరి" రెండుద్వారాలై వి
ప్పక విడిపోయెను పచ్చని
మకమలు మేల్మొసుఁగుతోడ మఱియొకటుండెన్ 53

చం. ఇది మహమద్రసూలు విభవేప్సితమైన సమాధి బాహ్యాదృ
క్పదమున సొంపుచాలనియ గారముకట్టిరిగాని యామహ
మ్మదు మహనీయమూర్తి నిజమార్గముఁగన్న ప్రజాప్రపంచమా
సదమల స్వర్గధామమునె సారెకుఁజూతురటంచుఁ జెప్పుచున్ 54

వ. తిరోహితమై చనియెనంత నావ్యక్తియే శ్రీమహమ్మద్‌వారుగ్గా
నెఱింగి తద్దయు 55

సీ. ముత్యాలు మలిపిన ముస్తీబుగల రత
నాల తోరణములు చాలమెఱయఁ
బచ్చని హురుమంజిపాయగంబులనేలఁ
గ్రాలుజల్తారు ముద్రలనుగలిగి
కార్చోపుగల కలంకారిఫర్షులు మేలి
ముసుఁగు పసిండిసొమ్ముల నగళ్ళ
పగడాలగడపలు నగిషీలతలుపులు
దంతాలచౌకట్లు వింతమెట్లు

తే. గీ. గలమహాదృశ్యమందు శృంగాటకముల
వెన్నెలబయళ్ళ తేజస్సు వెలసినట్లు
అమృతవృష్టి నిర్ఘరులు సొంపారినట్లు
శ్రీమహమ్మదుగోరి దర్శింపనయ్యె 56

కం. అదికని పులకితుఁడనగుచు
ముదమును హర్షంబుఁబొంది పుణ్యమున మహ
మ్మదువారి, వారిగోరీ
సదనము వీక్షించితినని సంతుష్టుఁడనై 57

కం. పదపడి రసూలుచరితము
ముదమొదవరచింప నిహము మోక్షముగలదం
చెదఁ దలఁచి తలఁచి పుణ్యము
కదయని యువ్విళ్లులూరు ఘనమతితోడన్ 58

తే. గీ. దేశదేశాల శ్రీరసూల్ దివ్యచరిత
పాడి ప్రకటించి జీవచ్ఛవాలులేవ
మోళ్ళుచిగురింప వ్యాసంగముల నొనర్చి
యెట్టకేలకు వ్రాయ నూహించినాఁడ 59

కం. ఇది సంస్కృత కావ్యముగా
మొదట రచించుటకుఁ బూని మదమొదవ మహ
మ్మదువారి చరిత తెలుఁగునఁ
గదా తెలియనగు నటంచుఁగడఁగితి వ్రాయన్ 60

కం. దీనికి "అల్లా" తోడై
ధ్యానాధీన ప్రసక్త తర్కితమతి నా
నానూనాధిక కవితా
స్థానము రసమును బ్రబంధశైలిని నిడుతన్ 61

కం. ప్రతి పద్యము హృద్యంబుగఁ
జతురత రచియింప నెవరిశక్యము; వానన్
బ్రతిచినుకు ముత్యమై శో
భితమతి రాజిలదుశక్తి వెలసినమాత్రన్ 62

తే. గీ. ప్రేమదృక్కుల లోపముల్ వెతకఁబడవు
ప్రేమలేనప్డు చదువఁగ విసుగుపుట్టు
నెనసి జ్ఞాన పిపాసగల్గిననెకాని
యిట్టి చరితలు చదువుట వట్టిమాట 63

కం. ఇనుమును బంగారముగాఁ
గనుమార్చెడు పరుసవేదికై వడి జడభా
వునినైన శాశ్వతునిఁ జే
యును మహమదువారి చరితమొగిఁబఠియింపన్ 64

షష్ఠ్యంతములు

కం. శీలికినుతగుణ విద్యా
శాలికి నానాప్రపంచసంస్తుత్య కళా
పాళికి "ఇస్లాం" ధర్మా
ధ్యాళికి మహమద్రసూల్ పయంబరుద్యుతికిన్ 65

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన శ్రీమహమ్మదు ముస్తఫా
వారి చరితమను మహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టిదనిన 66

అరబుదేశము

కం. శ్రీకరమై సురుచిర శో
భాకరమై వీరశూర బహుజనచయ ర
త్నాకరమై యభిమాన గు
ణాకరమై సకలవిభవమై యరబొప్పున్ 67

మ. ఘనమై సర్వధరాప్రపంచమును ధిక్కారించు శైర్యోన్నతో
ల్బణమై తైర్థకళాప్రశస్తమయి కళ్యాణప్రదంబై మహా
జనవిద్యా విబుధాలయంబయి మనోజ్ఞంబైన "అరేబియా"
యనుదేశంబుడువీథి సూర్యనిభమై యైతిహ్యామై యొప్పెడున్ 68

మ. ఘనమధ్యందిన చండభాస్కరుని ధిక్కారించు తేజంబుతో
ననలంబైనను జల్లనైయెనయు రూక్షాలోకనజ్వాలతోఁ
గనదుత్తుంగతురంగమప్రకట శృంగారైక భావంబుతో
జనువీరావళి సొంపునింపరబుదేశంబందు స్వేచ్ఛారతిన్ 69

తే. గీ. ప్రకృతి సంక్షుభితస్వరూపమునఁ దిరుగు
ఘోరదారుణజ్వాలా విహారభూమి
సంతత వధావిధాన విశ్రాంతిహీను
లైన జనులుండు వాడలాయరబుచూడ 70

సీ. పృథువారి పూరపూరితనదీనదసము
జ్జ్వలసరోవరము లచ్చటనులేవు
లలిత సస్యశ్యామలములౌ ప్రసూన వి
స్ఫారిత పదము లచ్చటనులేవు
వివిధమృగార్భక వితతిమేపుచుఁబోవు
జంతుసంతతులు నచ్చటనులేవు
నానావిహంగ వితానకుహూకల
స్వనసుధాలహరులచ్చటనులేవు

తే. గీ. అలమందలు బిట్టిలు నచటలేవు
అడవులనెమిళ్ళు కోయిల లచటలేవు
అబ్జములు తుమ్మెదలరొద లచటలేవు
హాయినిడు గంధవాహము లచటలేవు 71

చం. ఇసుకయెడారి మధ్యమున నెండనుబీటలువాఱి, వారిలే
కసువుల మోము వాసి తమకంబెఘనుల్ మటిలేరు లేరటం
చెసఁగిశిరంబు నాకమునకెత్తి పథశ్రమఁబోపు వారికిన్
వ్యసనభయంబులన్ గొలుపుపర్వతపంక్తులు చూడనయ్యెడున్ 72

చం. అదియొకకోట భూమికిని నాకసమున్ గబళించి పెట్టునన్
చవిగొనుగాలిగిలికిని జాలనిపట్టునఁ బైకిలేచి యా
యవిరళ పాదపచ్ఛవి నహర్నిశమున్ గబళించు నామహో
రవి నిరోధపెట్టు ననురాగముకౌఁగిట నాఁచికొంటకున్ 73

తే. గీ. రెండుకొండలు పొడవై యజాండ భీక
రంబులై యొప్పుచుండు నరబ్బుదేశ
కంఠహారంబులను మహాగరిమఁగాంచి
యాకసముతోడ మంతనమాడు ననఁగ 74

మ. గిరిగర్భంబులు రెండుఁజీల్చుకొని సంకీర్ణంబులై చారుని
ర్ఝరసంజాతము వెల్లువై వసుధ సస్యశ్యామలం జేయఁగాఁ
బఱతెంచన్ మరుభూమి రాక్షసిపలెన్ భక్షించునాఁ కొన్నమో
హరతిన్ స్వార్థపరాయణుల్ పరుల లాభైశ్వర్యముల్ చూతురే 75

తే. గీ. ఎండచేఁగాలి గాలిచేనెగిరిధూళి
నిండినిండారు నాకాశమండలంబు
మేఘములపేరెఱుఁగని నిదాఘవేళ
దుర్దినంబన నిదెయని తోఁచుచుండు 76

తే. గీ. కర్మసాక్షి మహాతీక్ష్ణకరము లచటఁ
జూచినై కతకణముల సంతరించి
యనలముగ మార్చితనుఁజూచి యడుగువారి
కిద్దిపాపభూమియని వచించుచుండు 77

ఉ. ఆశమనాలయంబున నజాండము క్రింద నెడారిపైని నా
కాశముదక్క రెండవది కానఁగరాదు భయంబుశోక సం
దేశమొసంగు నాప్రకృతి తీవ్రవచోరవమాలకించి యా
దేశమువంక నెవ్వరును దిక్కుమొగంబయి చూడరించుకేన్ 78

తే. గీ. ఈ "అరేబియ" యనుపేరు హీబ్రుభాష
యందెడారి యటన్న శబ్దార్థమగుట
నిది మహావాలుకారాశి యిదిప్రపంచ
మున మహాభీషణక్షేత్రమనఁగ నొప్పు 79

ఉ. అట్టిభయంకరంబగు మహాటవియందు నరబ్బులెందఱో
లొట్టియలెక్కి పోవుదురు లోలమతిన్ సుడిగాలివచ్చి యో
పెట్టున వారినెత్తి వినువీథికిఁ గైకొనిపోవ దీపపుం
బురుగులవోలెఁ బైకెగిరి పోవుదురార్తిని మృత్యువీటికిన్ 80

ఉ. వంచనయందుఁ బ్రేమయుఁ గృపాణమునందుఁ గృపారసంబు వ
ర్షించినరీతి యాసికతసీమఖర్జూరపుఁ దోఁటలుండి శో
భించును నచ్చటచ్చటుడువీథిని జించియుఁ స్వర్గలక్ష్మి వీ
క్షించుచునున్నదోయనఁగఁ జెప్పకచెప్పుచుఁ బాంథకోటికిన్ 81

ఉ. నీరములేని యాయిసుకనేల ఖజూరపుచెట్లు నిండి నిం
డారు రసప్రపూర్ణతక్షుధార్తులకెల్ల సురాగమంబులై
పేరిమిఁగోర్కెలన్ దనుపఁ బేదకుఁ బెన్నిధివోలె నింపు సొం
పారఁ బథశ్రమప్రచయమార్చు నెడారిబిడారు కైవడిన్ 82

చం. దినములు పక్షముల్ నెలలు దివ్యశరత్తులు వచ్చిపోవుచు
న్నను జలదంబువచ్చి యొకనాఁడొక చిన్కునురాల్చి పోవదం
దినుఁడు నిరంకుశత్వమున నేల సతంబును దద్వసుంధరన్
జనులకుఁ జోటొసంగక ప్రజన్ దెకమాడ్చుచు నుండునుగ్రుఁడై 83

చం. జలధి సమీపమందెనసి జానపదంబులు నచ్చటచ్చటన్
వెలయు నివాసయోగ్యమయి భీషణదృశ్యము మాటుసేయుతోఁ
టలును గుటీరపంక్తులు గుడారములున్ రచియించికాఁపురం
బుల నొనరింతు రచ్చ టరబుల్ తురగంబులు తోడుసూపఁగన్ 84

తే. గీ. మెరకసస్యాలు ద్రాక్షఖర్జూర ఫలాధి
వనవితానంబు బారుతీవలు జలావ
గాహనములైనచోట్ల ముక్కాలుపంట
పండుచుండును సిరితాండవంబు సలుప. 85

ఉ. వారలలోనఁ బట్టణనివాసులు కొందఱు పేరుపేరు వ్యా
పారము సేతురాఫ్రికయు, భారతదేశము, పారసీకమున్
జేరి యనేకవస్తువులు చిత్రగతిన్‌గొని విక్రయించి వి
స్తార ధనంబుగూర్చి ప్రమదంబునఁ బుత్తురు జీవితంబులన్. 86

ఉ. ఒంటెలమూఁపుపై సరకులొత్తుగఁబోసి యిజిప్టు సీరియా
తొంటిపలాసటీను బహుదూరపుదేశములేఁగి పాడియున్
బంటలునమ్మితెచ్చి తమవాసముఁజేరి నిజేచ్ఛనుంద్రు వె
న్నంటినవారి కుంకువగ న్యాయముగా సగపాలు పెట్టుచున్. 87

ఉ. పండ్లనుఁ కూజాలుగొట్టియలు వారువముల్ వసనాలు లొట్టెలన్
బండ్లను విక్రయించి విభవంబులు మౌక్తికతారహారముల్
కండ్లకుఁ గట్టినట్లుగ నఖండముగా గడియించితెత్తురా
యిండ్లరమావధూటి వివిధేప్సితరీతిని దాండవింపఁగన్. 88

సీ. ఖర్జూరమమ్మి ద్రాక్షలు కొనుచుందురు ·
ద్రాక్షలఁగొంద్రు ముత్యాలపేర్లు
ముత్యాలుపోసి సొమ్ములు గొనుచుందురు
సొమ్మిడికొంద్రు కస్తూరిపెట్లు
కస్తూరిపెట్టి బంగారము కొనుచుంద్రు
బంగారమిడికొంద్రు వస్త్రచయము
వస్త్రంబులిడి పెక్కువజ్రంబులను గొంద్రు
వజ్రాలనిడికొంద్రు వారువములు

తే. గీ. ఇట్టు లగరును జవ్వాది యెసకమెసఁగ
మాతులుంగ లవంగాది మలయజములు
ధాన్యములు గోధుమలు చాలధరలుపెట్టి
కొనుచు నమ్ముచుఁ బోవుదు రనుదినంబు. 89

ఉ. మేఁకలు లొట్టెలశ్వములు మెండుగఁ గైకొని సంచరింతురా
సైకతసీమలన్ వివిధ జానపదంబుల నంతెకాని యో
ప్రాకటమైన నెన్నెలవుపట్టుమనన్ బదినాళ్ళు శాంతిమైఁ
జేకొనుచోటులేక తమజీవితముల్ ముగియింతురా దెసన్. 90

ఉ. వారలునిర్జనంబులు నపారము లౌమరభూములందు సం
సారము సేయుచున్ బ్రతుకుసంపదనేరక సంచరించును
ద్వీరుఁ ''బుద్దు'' లం చచటఁ బిల్తురు నీతెగమోటు జాతులన్
బారముముట్టుచున్నది ప్రపంచచరిత్రమువింత గొల్పఁగన్. 91

ఉ. మాఱెను బెక్కురాజ్యములు మాఱెఁ బ్రపంచచరిత్ర లెన్నియో
మాఱులు భూమివైఖరులుమాఱెఁ గులంబులు సంఘజాలముల్
మాఱెనుగాని "బుద్దు'' తెగమాఱఁగ లేదొకలేశమైన నీ
హారధరాధరంబు పపనాహతిఁ గ్రుంగిచలింపనట్లుగన్. 92

సీ. ఈ ''బుద్దు'' తెగ లాయరేబియా కాదిమ
వానులై పేర్గాంచి వఱలుచుంద్రు
వీరు స్వాతంత్ర్య ప్రవీణాభిలాషులు
గిరిదరీద్వారాలు దిరుగుచుంద్రు
దారిలేనట్టి యెడారుల నివసించి
కాలంబువేడుకఁ గడుపుచుంద్రు
మేమె మానవులము మేదినీప్రజ పశు
ప్రాయులటంచును బలుకుచుంద్రు

తే. గీ. మిన్ను మేఘాల మెఱపులు చెన్నుగూర్ప
లతలుపువ్వులు చెట్లు ఫలంబులిచ్చు
నవని యమృతోపమాన సస్యములొసంగు
నిట్టులీశ్వరసృష్టి వర్ణించుచుండ్రు 105

ఉ. ఇట్టు లజాండభాండమున నీశ్వరసృష్టివిలాసముల్ మదిన్
బట్టగరాని మోహమున భావనసేయుచు ఱాళ్ళనేళ్ళనున్
బుట్టలఁ జెట్ల జంతువులఁ బూజలుసల్పుచు వారివాహముల్
ముట్టఁగవిత్వమల్లుచును బోవుచునుండిరి మూర్ఖచిత్తులై 106

వ. ఇట్లునానాప్రకారంబులఁ బెద్దకాలముగడచి పోవుచుండెను. కొన్నాళ్ళ కేతత్ప్రాంతవాసు లరబునను వలసపోవ నుద్దేశించి యాతాయాత సంఘములవారిమైత్రిని బడయ నాగరకతాసంవిధానంబులఁ బొద్దులు పుచ్చుచుండి రంత 107

## అరబులు

కం. "ఇసలాము" మతోద్ధరణా
వసరంబులనంత దివ్యవాసరము లరబ్
వసుమతి నుదయించుట త
ద్రసభరిత చరిత్రనెత్తి వ్రాయఁగవలదే 108

కం. మాయయు మాయకునుబ్రతి
చ్ఛాయయునగు నీశ్వరుండు సద్యఃకాంతిన్
జేయఁగ సృష్టిమనోహర
మీయపురూపంబు సంఘటించెను గంటే 109

కం. తొలుతవసుంధర యజ్ఞము
బలెమండుచుఁ బెద్దజ్వాలవలెనుండెను ద
జ్జ్వలనము చల్లాఱె ధరా
వలయము చూపట్టె జీవవసతులకిరవై 110

వ. ఇది యీశ్వరనిర్మితమహాపరివర్తితదివ్యవిధానము వాచామగోచరము
తొల్లి 111

ఉ. భూమిరసాతలంబునకు ముట్టఁగఁగాలిన యగ్నిగోళమో
యేమొయనన్ బ్రదీప్తమయి యెన్నోయుగాలకు నాఱిపోయి యా
ధూమమలీమసంబయిన తోయముతోయముతోడఁ గూడినా
నామహిత ప్రపంచకరణంబగు దృశ్యముతోఁచు నెంతయున్ 112

కం. నానాఁటికది విశేష
స్థానానూనప్రభాప్రశస్త వినూత్న
శ్రీనిడు సస్యశ్యామల
మై నెలవయ్యెను మనుష్యమగు సంతతికిన్ 113

శా. ఏరాణంబనులోయలో మొదటజన్మించెన్ మనుష్యత్వ సం
సారంబాదిఁ దదీయవంశములు విశ్వంబెల్ల వ్యాపించెఁ ద
చ్చారిత్రైకవిచారణం బఖిలదోషవ్రాత దుర్ధ్వాంత ని
ర్వారంబీప్సితసిద్ధి యిద్ధవిజయోపాస్యం బవశ్యంబుగన్ 114

వ. మఱియు 115

శా. నీరున్నిప్పునుగల్లు లోయలను జన్మించెన్ మనుష్యుండు తత్
పారంపర్యము వ్యక్తలోకమగుచున్ వ్యాపించె మూఁడాఱు సం
సారంబుల్ విభజింప లక్షణములన్ సాధించి వాదింతు రా
ధారంబుల్ తెగఁజెప్పి ఖౌతికమహాతత్త్వజ్ఞు లుద్యుక్తులై 116

చం. నదులు వనంబు లద్రివిపినంబులు కందరముల్ మహాభయ
ప్రదమగునంతరంబుల నివాసముచేయుచుఁ దాత్త్వికంపు సం
పదలనుగూర్చు మార్గములఁబట్టి వికావికలైన నైతికా
స్పద సముపాసితంబయిన సంగతిదెచ్చిరినాఁడు నాఁటికిన్. 117

చం. తొలుత మనుష్య లాపశువుతో సమమైన జడత్వభావ సం
కలిత వధావిధానగుణకంబగు మార్గమునందుడింది యా
వల సముపాసితంబయిన వ్యక్తిగడించి నివాసయోగ్యమౌ
కలన రసాన్నపాన కుతుకంబును దుస్తులు సేకరించెడున్. 118

వ. ఇట్లు దినదిన ప్రవర్ధమానమానితంబగు మానవసంతతి సుహితమధుర
పదార్థసముపాసనోపాసితదివ్యభవ్యాలంకారశోభితమహానందగరిమ నల
రార నారంభించెనందు 119

కం. నానావిధరుచి భేద
ధ్యానానూన ప్రభావిధానంబుల వి
జ్ఞానము గలుగఁగ దశదిశ
లానందము మీఱవెడలిరట నివసింపన్. 120

ఉ. వారలునల్పుతెల్పు టురువర్ణము వారుగఘాటిపోయి సం
సారమలీమసంబయిన సంగతి సంకరమై ప్రభిన్నవాం
ఛారతిఁ జీలిపోయిరి విశాలజగన్మహాస్థలి సుందరో
దారగిరీదరీ విపినతర్కితమార్గములన్ నెలాంట్చుచున్. 121

చం. ఎముకలు లెక్కపెట్టునెడ హెచ్చును, తగునువచ్చుబోరపైఁ
గ్రమముగనుండవీశిరము కాళ్ళును జేతులుకొల్వ హ్రస్వదీ
ర్ఘములుగఘటించునీతెఱఁగుఁ గాంచిన మర్త్యకుటుంబ లోకభే
దము లెఱుగంగవచ్చును వితర్కిత జీవచరాచరంబులన్. 122

ఉ. తెల్లనిజాతి కాక్ససులు దీరులరబ్బులు భారతీయు, లా
నల్లనిజాతి నీగ్రోణులనంబడు, చైనికజాతి మధ్య రా
జిల్లు తదీయవంశములు చేరినసంకరజాతి, లోకమం
దెల్లెడఁ గానుపించు నిది యీశ్వరసృష్టి రహస్యమోయన్. 123

కం. సుర లసురులు రాక్షసులనఁ
బరగెడు భేదములువీనిఁబట్టి కలిగెనా
తెఱఁగునె దైత్యదివిజులను
వరుసయు దేశాలమార్పువలన ఘటించెన్. 124

కం. భారతదేశములోఁగల
వారలు సురలనుచు దాని పరిసరజనులా
వారల నసురులుగాఁ గై
వారంబులు చేయుచును బ్రపంచించిరొగిన్. 125

ఉ. వారికి వీరికిన్ సమరవర్తనముల్ విమతత్వవైఖరీ
ద్వారము లెప్పుడున్ దెఱచి వారనిపోరుఘటించుచుండెఁద
ద్దారుణముల్ పురాణములఁ దర్కవితర్క కథావిధానముల్
నేరుపుసూప వ్రాసిరది నేరనివృత్తముగాదు నేఁటికిన్ 126

కం. ఒకజాతికి నొకనీతికి
నొకసభ్యత కుదురనేర దొకరొకరు సదా
వికటముగఁ బోరు సలుపుచు
నొకరొకరు నశింత్రు పెరుఁగు నుద్రేకములన్. 127

కం. క్రమముగ నూఱులనిమ్నము
సమున్నతములుగఁ దమతమ శక్తిని నావా
సములను నెలకొల్పి మహా
సమరంబుల నోటుగెల్పు సాగించిరొగిన్. 128

కం. ఆయెడ విపరీతములుగ
నాయవ్యయములఁ బెద్దవ్యత్యాసములన్
జేయుచుఁ బోయిరి తమ్ము న
జేయులుగాఁ బరిగణింపఁ జేయుచు జగతిన్ 129

ఉ. కావున జంతుజాలములు కాదనకిప్పటికైన మర్త్యసం
భావితమైన సేవసముపాస్యముగా గ్రహించుచుండె, నా
నావసుధాపకాళశమనంబగు శాంతికిఁ దోడుగాఁగ ; నీ
శేవప్రభుత్వపున్నరుని శీవిగనంబడు నెల్లచోటులన్ 130

వ. అందరబుజాతి శుభ్రనీలమిశ్రితమనికొందఱు తాత్త్వికులమతము 131

మత్తకోకిల. మూఁడువార్ధులు మూఁడువంకల మూడ నాల్గవవంక వె
న్నాఁడుభూమి యరబ్బుదేశము నాడునాఁటి కజేయమై
పోఁడిమిన్ జెడిపోక పెద్దప్రపుణ్యకీర్తివహించె నా
నాఁడు శ్రీమహమద్రసూల్ జననాథుడచ్చటఁ బుట్టుటన్ 132

వ. మఱియు 133

శా. ఏదేశంబు జడావభావముల కెంతే పుటినిల్లై మహా
ప్రాదుర్భావముగాంచెనట్టి యరబున్ బ్రఖ్యాతతేజస్స్వరూ
పాదిత్యుండనఁజెల్లె శ్రీమహమదాప్రాజ్ఞ్మండలిన్ బుట్టి తాఁ
బాదంబుంచి ప్రబోధసేయుకతనన్ బ్రహ్మాండ మోహలా యనన్ 134

సీ. అజ్ఞాన తిమిరహృదాగారముల యందు
విద్యాప్రదీపికల్ పెట్టెనెవరు
కఠినశిలావేదికలయందుఁ బ్రేమప్ర
వాహముల్ పాఱించి పరగెనెవరు
ఘోరదురాచారకుధరవర్గంబులఁ
గులిశాకృతినిదాల్చి కూల్చెనెవరు
మృద్దారుశిలల నర్చించు మూర్ఖాచ్ఛాద
పటము భేదించు ప్రవక్తయెవరు

తే. గీ. సమరములు మాన్పినట్టి సంస్కర్తయెవరు
విశ్వమానవోద్ధారక విభవుఁ డెవరు
ప్రజలభ్రాతలఁ జేసిన ప్రభువెవండు
అట్టి మహమద్రసూలు వా రవతరించె 135

వ. ఆమహనీయ మహమ్మదు ముస్తఫారసూలువారి దివ్యచరిత, చారిత్రక ఫక్కినొందు పొరపొచ్చమైన దొరఁలని యథార్థతత్త్వ ప్రతిపాదకంబుగా వ్రాయనూల్కొని యందలి పాఠభేదంబులను గడించుచు నాఁటి చారిత్రక ప్రసిద్ధుల రచనలనుండి యొండు గ్రహించి మఱియు 136

చరితములు

చం. చరితలు వ్రాయవచ్చుఁ గడు జక్కనిశైలినిగాని యందులోఁ
బరమరహస్యముల్ తెలుపు పట్టున మాయసిమచ్చలౌ వచ
స్స్ఫురణములన్ వెలార్చు పొరపొచ్చము లేకరువెట్టగంటముల్
దొరలెడుఁ బ్రేమలోపములఁ దోఁచగనీయదుగాదె యేరికిన్ 137

చం. నిజములు వ్రాసివ్రాసి నవి నింద్యములో యభివర్ణనంబులో ?
సృజనమలీమసంబయిన సేమముగల్గదు చిత్రకారుఁడేన్
ఋజుగతిమై లిఖింపఁగను నెంచినవన్నెలు నల్లనైనచో
గజిబిజిగాక యందమును గన్పడఁ జేయునె చిత్రమించుకేన్ 138

ఉ. పూర్వకథావిధానములు పొత్తములన్ రచియించువార లా
పర్వదినాల గాథలను వ్రాసిరెగాని నిజాలు చూచి యా
నిర్వచనాలుచూచి తమనిర్వృతి వెల్లడిసేయలేదు తత్
సర్వము భ్రాంతిమాత్రమొ, నిజప్రతిపాదకమో తలంపఁగన్ 139

తే. గీ. ముందువెనుకలు చరితచెప్పను జగాన
గాన సూత్రకారులగొప్ప గానఁబడును
లేనిచో వృత్తమునఁ బూతమైనచోటు
నొసఁగఁబడ దాకర్షమగు నవసరములను 140

ఉ. వేదఋషుల్ ప్రపంచమున విశ్రుతకీర్తివహించి జ్ఞానసం
పాదనఁజేసి యాతెఱఁగు వ్రాసినదెప్పుడొ కాని కాలమున్
గాదనములేముగాని పరికల్పిత దృశ్యధరానివృత్తియం
దేదిచరిత్రకంబు నిదమిత్థమటంచును నిశ్చయింపఁగన్ 141

ఉ. రామునినాఁడు తచ్చరిత వ్రాసెను వాల్మికి ; కృష్ణునాఁడు నా
నామహితాత్మకుండయి వినంబడ వ్యాసుఁడు వ్రాసినాఁడు తత్
సామము ; లైనఁ దత్ప్రభుతసంఘములందు మతప్రచారమం
దేమియుఁ బూనలేదుమఱి యేటికివారి కథావిధానముల్ 142

శా. ప్రహ్లాదుండు హిరణ్యకశ్యపు నసత్వాదంబు ఖండించి తా
నాహ్లాదం బొనగూర్చె నాతని సుతుం డాదర్శమైనట్టి ప్ర
త్యాహ్లాదుండు విరోచనుండు నిజవిద్యాసక్తిఁ జార్వాకమున్
కహ్లారంబు జలంబుపోలికల ధిక్కారించి నిర్మించెఁదాన్ 143

సీ. అలవిరోచనుఁడు శూన్యమునెప్డు వాదించె
దానినెప్పుడుఁ ద్రుంచెఁ బ్రాణవాది
ప్రాణవాదులనెప్డు పడఁద్రోసిరల మనో
వాదులు వారిసంవాదమందు

విజ్ఞానవాదు లావిధి బౌద్ధులనువారి
నోడించినారు పేరోలగముల
అణువాదులనఁగ మధ్యమవాదులనుబట్టి
తర్కించినారు విద్యాప్రసక్తి

తే. గీ. న్యాయ వైశేషికాది నానాప్రకార
మతమతాంతర దివ్యధర్మప్రచార
మెప్పు డెవ్వార లేరీతి నెసకమెసఁగఁ
జేసిరో వారి చరితలు చెప్పలేము 144

చం. గతచరితంబు వ్రాయఁదగుఁ గల్పనలేమియు లేనిఫక్కిఁ ద
ద్గతగతిభేదముల్ తెలిసిగాదె యథార్థములుండు లేనిచోఁ
బ్రతిమనుజుండు కృత్రిమపుపాత్రల వాడుకపెట్టి లోకసం
గతిఁ బరిమార్పఁజూచుఁ జిరకాలము దాఁగదు మాయమృచ్ఛిలన్ 145

తే. గీ. నూర్లువర్షాలు గడిచెను దొర్లిపోయి
క్రీస్తుచరితము లోకంబు ప్రస్తుతింప
వచ్చెమూఁడేండ్ల జీవిత ప్రతతిసిలువ
వేసిదండించినట్టు తచ్ఛాసనంబు 146

గీ. మూఁడు వందలయేండ్ల కేనాఁడొ మూస
జూసు గురువులచరిత ప్రభాసమేత
మగుచుజగతికిఁ దెలిసె నాయుగమునందు
నేదియెటులైనదో మనకేమియెఱుక 147

చ. కలదు జగానఁ దత్ప్రళయకాలము నూహుప్రవక్తనాఁడు త
ద్విలయమువచ్చి వార్ధులుడు వీథులుముంచఁగ నౌకఁబెట్టి యా
కలవరమాపి తాఁ బ్రజలఁ గాచిన దివ్యకథాకలాపముల్
తెలిసికొనంగఁ దన్నిజము తేలదవేయుగ వార్తలైననున్ 148

గీ. ఇట్టి చారిత్రకంబు లవేయుగమున
నేవిధంబున జరిగెనో యెఱుఁగరాదు
వాని నౌను గా దనువారి వాదములకుఁ
దగిన ప్రత్యుత్తరంబు దుస్తరముగాదె 149

చం. అరబునఁ బుట్టి తచ్చరిత మంతయుఁ బూసనుగ్రుచ్చినట్లు వి
స్తరము ప్రభాసమేతము ప్రశస్తపథంబున వ్రాసి తత్కథా
సరణి సమస్తలోకములు చాటె యథార్థక మౌచుఁ గీర్తివి
స్ఫురితమునౌ మహమ్మదు రసూల్మహనీయచరిత్ర మెంతయున్ 150

చ. అరబునఁబుట్టి జీవితము నందగచాట్లు గతాగతంబులై
వఱలినఁ బెక్కులోపములు ప్రాయికమైన విషప్రసక్తి వి
స్ఫురమునన్ మహమ్మదు రసూలు మహామహనీయమూర్తి నెం
దఱు దురపిల్లఁజేసిరో యథార్థము లేమఱరాదు లోకమున్ 151

చ. ఇట్టిపవిత్రజీవితము నిటియథార్థము నిట్టినైతికో
ద్ఘట్టపటిష్ఠ మార్గమునౌ కానొకఁడేని విమర్శచేసియా
పట్టున జీవితావధిని బన్నుగ మార్చిన మూఁడులోకముల్
ముట్టఁగృతార్థుఁడౌనిహము మోక్షమునున్ సఫలంబు చెందఁగన్ 152

సీ. ప్రాచీనమేదో యర్వాచీనమేదో యె
ఱుంగక భ్రాంతితొరంగఁబోరు
చారిత్రకవ్యక్తి చాటిన ఋజుమార్గ
మాదర్శమదియు నధ్యాత్మికంబు
లేనిచోఁ గవితావిధానంబు వాగ్జాల
ముల నుపన్యాసాలవలన నిజము
తేలఁగాఁబోదు విద్యాలవదుర్విద
గ్ధులువాను మార్గాలు పలుకుచుంద్రు

తే. గీ. వాని ఖండించి యీశ్వరవాణిఁ దెచ్చి
సార్థకంబు గమ్యస్థాన సంగ్రహంబు
కరతలామలకంబుగాఁ బరగఁజేసె
మహితత్త్వమిస్లాము శ్రీమహమ్మదు రసూలు 153

కం. ఇదికేవల చారిత్రక
మిదికాదన నెవరితరము నేయెడవిద్యా
స్పదము పవిత్రముగుణసం
పదలఁదనర్చెడు రసూలు పదముముదమునన్ 154

ఉ. శంకరుఁ డెవ్వఁడో యతని సంగతియేమిటో కాలమెప్పుడా
వంకగతాగతంబులయి వచ్చినవాదము లేమిటోయదే
శంకను మాధ్వవైష్ణవుల సంగతి యీమతమూల సూత్రనా
మాంకితమేమిటో తెలియనయ్యెడు పేరెయెఱుంగ రెవ్వరున్ 155

కం. మతమన వ్యాఖ్యానము త
ద్గతి నదినేమూల సూత్రదర్శములకు నా
మతములు వర్తించునొ యా
శ్రుతు లేయేజాతి వాక్కొ చూపరెవరునున్ 156

ఉ. క్రీస్తునుబట్టి క్రైస్తవము కేంద్రముగాఁగ జొరాస్త్రయూధవి
న్యస్తమతాంతరంబులకు నామములాయత కర్తలే యదే
వస్తువు భౌతికంబను నెపంబునవచ్చును "ఇస్లాము" లో
కస్తుతమైన ప్రాక్తనవికాసమునున్నతి గూర్చునెంతయున్ 157

సీ. ఏదివిగ్రహముల నేమియులేదని
యేకేశ్వరోపాస నైకమైన
ఇస్లాము అల్లా నొకేదేవునిఁగ గతి
కల్పించి ద్వంద్వసంకలన మాన్పి
ఇదియ భౌతికము నియ్యది సత్తునాధ్యాత్మి
కాపత్తిసృష్టికి నాస్పదంబు
ఇదిఋజుమార్గంబు నిదిమహత్తరమని
సిద్ధాంతపఱచి ప్రసిద్ధపఱచి

తే. గీ. ఇద్ధసంస్కార బీజాల నెల్లయెడలఁ
జల్లిజ్ఞానంబు విద్యను వల్లెవేసి
విశ్వమానవలోకంబు వెలయఁజేసి
నట్టిదిది నెలకొల్పె మహమ్మదరయ 158

వ. మఱియు నంతకుఁబూర్వము 159

### అరబువాసులు

సీ. కృతయుగాదిని నూహు కేవలచారిత్ర
కప్రసిద్ధుడు మత కర్తగలఁడు
అతనికి 'సాం' అను నాత్మజుఁడుండెను
నాతని వంగడ మరబులనఁగ
మూదు జరీసులా నాదు అంలాఖుతి
యాస్మ యాయా యీము లనఁగ నందు
నాయాప్రదేశాల నావాసమొనరించి
వేర్వేఱు పేరుల వెలయుతెగలు
గీ. ఉండిరే కొని వారి పాషండమతము
లుండఁగా నీయలేదు తన్మండలములు
వారి సంతతి యాపేరి వంగడములు
నేవి యెటులైనవో చెప్ప నెవరి తరము. 160

కం. ఇహ తానను వంగడమున
మహితులు జర్హూమును నరబు మల్లుల కులముల్
సహితము ఖ్యాతిగనె నరబు
మహికి నలంకరణములయి మాన్యత గనుచున్. 161

### అదనాన్

కం. అదనానుని కులమరబున
దుదకును వ్యాపించె వారితోఁ దెగ లేచెన్
అది యిస్మాయేలుని సం
పదయును సంతతిగఁ జెప్పఁబడియెను జరితన్. 162

వ. ఆయుదంత మేమనిన, ఖజయా అదనాను పుత్త్రుఁడనియు నాతఁడు వంగడమునకు మూలపురుషుఁడనియుఁ జెప్పుదురు. కాని ఖజయా తల్లి అదనానును బెండ్లియాడు నప్పటికే ఖజయా యామె కడుపున నుండెను. అతఁడు హమీరను ప్రభుని కుమారుఁడు. కాని నాఁటి ప్రజలతని నెఱింగి మాతృప్రసూనుఁడని అదనాను నందు పరిగ ణించిరి. అదనాను ఇస్మాయేలు పుత్త్రుఁడని కలదుకాని యతఁడు పౌత్త్రుఁడో, ప్రపౌత్త్రుఁడో, యంతకన్న దూరబంధుఁడో యైయుండును. ఇస్మాయేలు సంతతి క్రమాగతముగాఁ జెప్ప సాధ్యముకాదు గాని చరిత్రకారులు కహతానుని విషయమున పెద్ద యభిప్రాయభేదముల నూఁగులాడుచున్నారు. అతని నిజమగుపేరు 'యఖ్ తన్' అనియు, నీకథావిధానము బైబిలు ప్రాతనిబంధనయందుఁ గలదనియు, 'ఖహతాను, అమద్' అనువాని పుత్త్రుఁడనియుఁ జెప్పుచున్నారు. కావున, నీ 'ఖహతాన్' ఇస్మాయేల్ వంశస్థుఁడు కాఁడని ఆమర్ సంజాతుఁడని తోఁచును. మఱియు 163

కం. ఖహతానుని యనుజుఁ డరబు
మహిని బ్రభుత్వంబు నెఱపి మంజులవాచా
లహరిని గళలను నేలఁగ
సహజముగాఁ దలఁచె యవన సామ్రాజ్యమునన్. 164

వ. కావున నతఁడు తనరాజధాని యమనునకు మార్చె నంత నతని పుత్త్రుఁడు ఉమరున్ బషీక ఇబ్నెకల్_దూన్ సబాచిన్ ఎషజబ్ చిన్ యారబ్ చిన్ ఖహతాన్ వాని తరువాత సబా అనువాని కొడుకులు హమీర్ కహలాన్' అరబునందు పెద్ద భూభాగము జయించి స్వాధీనమునం దుంచికొని చాల నభివృద్ధికిం దెచ్చిరి. 165

సీ. యవనదేశంబు రాజ్యముసేయు ఖహతాను
పుత్త్రులిర్వురు లసద్గాత్రులగుచు
యారబు జరహములనుపేరఁ బరగుచుఁ
జిరకాలమేలిరా ధరణివారు
యారబునను వాని పేరనరబ్బు దే
శంబని వాడుక సంఘటిల్లె
జరహము వెడలె హుజ్జాజున కచ్చటఁ
బెద్దరాజ్యంబు స్థాపించినాఁడు

తే. గీ. వారి వంగడమునఁ జక్ర వర్తులైరి
శ్రీయలగ్జాండరొకజగ జ్జేతయతని
పేరు సంక్షోభకరమని విశ్రుతిగనెఁ
జూలుగొనియె యాజూదుమజూదు లతఁడు 166

కం. ఆ యారబు సంతతిలో
సాయను పురినేలికీర్తి సాగించిన బల్
ఖీయనురాజ్ఞీమణి ధీ
గేయచరిత్రయును వారికిం జెందినదే 167

సీ. పన్నిద్దఱుసుతులఁ బడసెనిస్మాయేలు
వారంత భూమినిఁ పంచుకొన్న
పగిదిఁ జెల్లాచెదరుగఁబోయి రాజ్యాల
సాపించి రస్త్రశస్త్రముల బలిమి

నందులో నదనానుఁడను వానిసంతతి
యరబుదేశమునకు నాటపట్టు
అదియె రసూలు మహ్మాదువారి వంగడ
మాపరంపరలు సత్యద్భుతములు

గీ. మఱియునందునె సిద్దీఖ్ ఉమర్ అలీయుఁ
బ్రథితులుస్మానులనుఖలీపాలుపుట్టి
పౌరుషంబున నెల్లడఁ బెరుమోసి
వాసి నిస్లాము వెలయింపఁ జేసినారు 168

ఆ. వె. ఆయరేబియా భయంకరసీమల
రెండుతెగలగ పడుచుండునందు
బుద్దు హజరులనఁగఁ బురములఁ బల్లెల
నుండు కతనఁబేరు లొండురెండు 169

ఆ. వె. మాఱుచుండు వారి మర్యాదలనుబట్టి
పల్లెటూరిప్రజల పక్కి వేఱు
పట్టణాలలోని ప్రజలనాగరకత
ప్రతిఫలించుఁబోరు ప్రతిఘటించు 170

సీ. బుద్దులు మొదులువోలె నాయసుకనే
లలపో గాలను గృషి కలనఁబెరిఁగి
యెదులనావులఁ బెదఖరోష్ట్రాల
మేఁకలఁబెంచి చీకాకుపడుచు

స్వాతంత్ర్యజీవితా వసరాలుకల్పించి
గర్వించి చరియింత్రు పర్వతముల
మోటుతనంబును మూర్ఖత్వమును నుగ్గుఁ
బాలతోఁ గ్రోలిన లీలఁదోఁచు

తే. గీ. పాటకపుజాతి, విద్యాప్రపత్తులందు
నభినివేశమేమియులేని యట్టివారు
గానివారిలో నతిథుల గౌరవంబు
చేయునాచారమింతని చెప్పలేము 171

శా. ఆతిథ్యంబును గౌరవంబు విజయవ్యాపారవ్యగ్రంబులౌ
నాతీరుల్ సహనోల్బణంబులగు చర్యాపద్ధతుల్ ధాత్రినే
జాతిన్జూడఁగరా వరబ్బులఁబలెన్ సన్మానముల్ సేయు ప్ర
ఖ్యాతిన్గాంచిరె యెట్టివారు నిజవిజ్ఞానంబు రాణింపఁగన్ 172

చం. హితులును జుట్టముల్ బుధులునింటికివచ్చిన నర్ఘ్యపాద్యముల్
కుతుకముమీఱఁగూర్చి తమకున్గలదెల్ల సమర్పణంబుగా
క్షితినిడి దాసుఁడిచ్చినది చేకొనుఁడంచు వచింతురీజనుల్
బ్రతికినయన్నినాళ్ల మఱవంగనురాని ప్రియంబుసేయుచున్ 173

గీ. అది యనన్య సామాన్యంబయది ప్రపంచ
కమున నేరికి సాధ్యంబు కానియట్టి
దయ దరిద్రులు ధనికులందఱును విశ్లె
గౌరవమొనర్తు రతిథిని గన్నవేళ 174

ఉ. హాతిము గొప్పదాత వివిధార్థము లర్థులకిచ్చు వాని వి
ఖ్యాతి ప్రపంచరంగమున నాశశితారకమై తనర్చెడున్
ఆతఁడు బుద్ధుజాతి యర బన్నది యేమఱరా దొకప్పు డీ
దాతలు రాజకీయమను దారికిఁ బెట్టనికోట లయ్యెదర్ 175

చం. అరబుల పౌరుషంబు సముదంచితశౌర్య పరాక్రమంబు లీ
ధరణినిదక్కమానవ శతంబులఁ గానము; ప్రాణమన్నఁ ద
త్పురుషుఁడు గడ్డికన్నఁ గడుఁదుచ్ఛముగాఁ గనుచుండు నాజిలో
మరణము వచ్చునాయనుచు మార్గములారయు నెల్లకాలమున్ 176

శా. ఏదోయొక్కమిషన్ ఘటించితెగలై యేర్పడ్డ యావంశముల్
పాథోరాశిగవచ్చి కొట్టుకొని యాపద్యోతకాభీల దు
ర్వాదంబుల్ పచరించియొండొరులు పోరాటమ్ములందేల నా
పాదింపంబడు ద్వేషబీజములు మొల్వన్‌సాగె నంతంతకున్ 177

చం. రుజలకుఁజిక్కి తెల్లనగు రోమము లూదలలీలఁదోఁపఁ ద
న్నిజ బలహీనయానముల నేర్చిజరాభరమందు మ్రాన్పడన్
గజిబిజినొందు జీవితము గౌరవమంచనియెంచఁ డాయరబ్
ప్రజనొకఁడైన నాజిబడి ప్రాణమువీడుటె యిచ్చగించెడున్ 178

ఉ. రాజ్యములాచికొంటకు దురంబులు సేయరు పేరుపెట్టి వా
ణిజ్యములన్ గడించుటకు నేరములెంచరు గౌరవైక సా
యుజ్యము స్త్రీలశీలము సముజ్జ్వల ధర్మపథంబు న్యాయమున్
వ్యాజ్యముఁ జెందెనే నిరుషవచ్చు నరబ్బుల కెంతయేనియున్ 179

గీ. అదిశతాధిక వర్షంబు లధిగమించి
ప్రజల బలిగొను బలురక్తపాతములకు
దారితీయును వంశగతప్రవృద్ధ
మైన క్రోధాగ్నిమ్రగ్గు కాష్ఠార్తిగూర్చి 180

గీ. ఒక్కకేకవేసి యుద్ధంబుప్రకటింప
వచ్చెదరు జనములు వందలుగను
తోమరములుబాణ తూణీరపటహకా
హళములఁగొనిపెద్ద ప్రళయమట్లు 181

ఉ. మాటయు నమ్మకంబు ఋజుమార్గముగలిన ప్రాణికన్న నా
మాటను నిల్పు పట్టుదల మంచికిఁజెడ్డకుఁ దోడునీడగాఁ
బాటిలునంచు గౌరవము వారితలీలనునందుఁ బెట్టిరా
చోటి యరబ్బులంద అతిచోద్యముగానుడి నిర్వహింపఁగన్ 182

కం. ఎక్కడి యేకేశ్వరమత
మెక్కడి ప్రతిమార్చనంబు లీగతిమాయన్
జిక్కినవారికి మోక్షం
బెక్కడ? నిక్కమగుమార్గ మేర్పడఁగనరే 183

సీ. అరబుదేశము విగ్రహారాధకులకుఁ గా
ణాచిగానుండెఁ గొన్నాళ్ళదాఁక
నవతల యూదుల కాటపట్టైగ్రాలె
నంతక్రైస్తవకుల మాక్రమించె

నది నేటికినిగల దాతెగ లోకానఁ
గల క్రైస్తవులకంటె ఘనమటంద్రు.

గీ. అందుకొంద ఱే మతమును జెందకుండ
సర్వతంత్ర స్వతంత్రులై సర్వమతమ
తాంతరులఁ బ్రహసించుచు నవనితామె
మానవులమని గర్వించి మసలుచుంద్రు 184

వ. వారు శూన్యవాదమునకుఁ జెందినవారై యుండిరి. 185

సీ. దేవుఁడు దయ్యంబు దివియును నమృతంబు
ననునవి పిల్లల యనృతకథల
వంటివి యిహమన్నఁబరమన్న విశ్వంబె
చెట్లుచేమలవలె జీవితంబు
జరుగును వచ్చును దిరిగిలేచును గాల
వాహినులన్‌బడి పరిధవిల్లుఁ
గాన సాగిన రసాగారాలద్వారాలఁ
గాపురంబులసేయఁ గడఁగవలయు

తే. గీ. ననుచు నాస్తికవాదంబు నవఘళింత్రు
కొందఱాత్మ జిజ్ఞాసయుఁ గోవిదత్వ
మును మహాభక్తి యీశ్వర బుద్ధిగలిగి
పరగుచుం దరరేబియా వసుధయందు 186

వ. అబ్రహాం మతమునకుఁ జెందినవారును స్వల్పసంఖ్యాకులందందుఁ
గానవచ్చుచుండిరి. వారు 187

కం. నీతియు నింద్రియ నిగ్రహ
మాతత మేకేశ్వరత్వ మనువ్రతములఁ దా
మేతీరున విడనాడక
నీతాత్ములగుచు వఱలిరి నిశ్చలమతులై 188

వ. వారు షీష్, ఇద్రీస్, ప్రవక్తలభక్తులుగ నుండిరి. వారి మతము
లపై వారికెంతో మక్కువయు, సంతృప్తియు, విశ్వాసమును
అఖండదీక్షయు నుండెడివి. వారిలో 189

గీ. ప్రార్థనము లొక్కదిన ముపవాసదీక్ష
దివములను నీశ్వరార్చనా వివశమైన
పూజలుండెనుగాని, యాపూతసరణి
పోయి చుక్కలఁ గొల్చెడు పొలుపుఁగనిరి 190

కం. నక్షత్ర సప్తకంబును
సాక్షాదీశ్వరునిఁగాఁగ సంభ్రమమతితో
నక్షయ్యంబగు భక్తిని
నీక్షించి గడింపనెంతు రిహామున్ బరమున్ 191

వ. ఆకాలమునఁ గొంద అబ్రహాముభక్తులు నుండిరి. వా రతి స్వల్ప
సంఖ్యాకులై యక్కడక్కడఁ బేర్కొనఁ బడుచుండిరి. అందునాఫీల్
కొడుకు జయ్యద్ బీన్ ఉమర్ పర్షియా కుమారుఁడు నొఫీల్. అబ్దుల్లా
తనూజుడు హజష్ముస్లిందీక్ష నవలంబించెను. కాని నీగ్రోదేశమునకుఁ
బోయి క్రైస్తవుఁ డై పోయినాఁడు. అరబుదేశీయులు విద్యయందును,
గళాకౌశలము నందును, నగ్రగణ్యులై యుండిరి. కాని విస్మయ

జనకములయిన జడభావములందుఁ బరిభ్రమిత మానసులై పెక్కు దురాచారము లొనర్చుచుండిరి. అందు భాషావిషయ ప్రసక్తిని 192

కం. మాటల నుచ్చాటనముల
పాటవము, కళాకలాప వైదుష్యము, క
ర్ణాట విలాసము గూర్చుట
పాటింతు రరబ్బుప్రజలు పల్లెలనైన 193

వ. ఆయరబ్బీభాష 'సామి' అను సాంకేతమగు గ్రాంథికపక్కియని వాడుచుందురు. ఇది యాదేశమునఁ బ్రచారమున సుండెను. 194

కం. ఈ 'సామి' భాషను నే
యాసామి వచించు నరబునందాతనికే
వాసియు గౌరవముండె శ
బాసనఁ బండితులుకవులు వాదముఖములన్ 195

గీ. అరబువారికిఁ దమభాష యందుఁబెద్ద
గౌరవంబుండె నదె జీవకళకలదని
యన్యములు మృతభాషలు ననితలంచు
చుండ్రి తమబాసపౌలభ్య ముండుకతన 196

వ. అందు సమాసము లిష్టమైనపొందిక నింపొందుచుండునని పెద్ద వాదములందు సిద్ధాంతము లేకరువుపెట్టుచుఁ బ్రాచీనవాఙ్మయ ప్రకారంబుల నొకరించుచుందురు. 197

సీ. నిర్దుష్టభాష వినిందితశైలి ప్ర
సిద్ధ ధారాశుద్ధి చెలఁగునట్లు
పెక్కు శబ్దములసొంపెక్క వాడుచు రసా
స్పదవైఖరిని నెడఁ బాయకుండ
మాటలఁ గవితల మలపుచునూత్న శ
బ్దములు ప్రయోగించు వాణియందు
గౌరవంబుంచి త త్కాలశల పదశిల్ప
ములు తమబాసలో వెలయునట్లు

తే. గీ చూచి వ్యక్తిత్వమును, స్వతంత్రోచితత్వ
మవఘళింపగ యత్నింతు రనవరతము
నిదియె తమకాణయాచిగా నెంతురదియె
తల్లికన్న స్వర్గముకన్న ధన్యమనుచు 198

తే. గీ. క్రొత్తశబ్దము దొరకిన కొండొకగతి
తీసికొంటయొ యట్టి వాచాసమృద్ధి
మార్చియో సమన్వయమును గూర్చియో, ప్ర
యోగ బహుళతపైదృష్టి యుంచియరబు
వాఙ్మయమున బెంతు రెంతెంతొ పట్టుదలను 199

కం. ప్రతికళ ప్రతిశబ్దము సం
ప్రతించి వాఙ్మయమునందు రాజిల్లెడు సం
గతి నాదర్శముగానిడి
సతతము చిత్రింత్రుకవిత సాగినదాఁకన్ 200

కం. తనబాషయుఁ దనకవితయు
ఘనతర భావప్రపంచ కలననురాణిం
చినఁగాని గౌరవము లే
దనితలచి కృషియొనరింతు రరబుకవీశుల్ 201

కం. ఒకరికృతియందు కన్న మ
తొాకరు తమకృతులఁ జమత్కృతోన్నత సరణిన్
స్వకపోలంబులు రుచిభే
దకము సమకూర్తు క్రొత్త దారులువెలయన్ 202

గీ. కావ్యములు చెప్పుటనఁగదు గౌరవంబు
వానిలోఁ బెద్దభావాల బట్టినిండు
సభల సన్మానములుచాల జలుపుచుందు
రరబు పరిషత్తులనఁబ్రభు లదరుచుండ్రు 203

గీ. అరబులో వాఙ్మయంబు మెండయ్యెనింట
నింట శాబ్దికుఁడుండెఁ గవీంద్రుఁడుండె
నిత్యకళ్యాణములను వాణిని నలంక
రించుచుండిరి వాగ్వైఖరిని రహించి 204

కం. ధ్వనియు నలంకారములం
దనూన పాండిత్యగరిమ యలరఁగ నానా
జన భాషావైదుషి నె
మ్మనమున గీలించికర్త మఱి రచియించున్ 205

వ. మఱియు 206

కం అరబుల తామేయెడసం
గరమునఁగొను దేశములను గల ప్రజలరబీ
కరము వచించెడుగతి సం
స్కారణంబులఁ గూరుచుంద్రు కాదనకుండన్ 207

గీ. అందులో రాజకీయ రహస్యములు స్వ
కీయలాభంబు మాతృభాషాయతంబు
నైనతేజంబు సమకూడు ననుచువారు
తలఁచుచుండిరి తమసొత్తువలెనె సతము 208

వ. ఈజిప్టు నరబులు జయింపకపూర్వము ఖస్తి' యను భాషయుండెను. అందరబ్బీభాష ప్రవేశపెట్టి దానినచ్చట మాతృభాషగా నొనర్చిరి. అట్లే ట్యూనిస్, అల్జేరియా, మరాకష్ మున్నగు దేశాల నరబ్బీ గ్రాంధికభాషగా పరిగణింపఁబడెను. సోడాన్ భాష నేఁ డరబ్బీగా నున్నది. భారతదేశమున ముస్లిముమతభాష యరబ్బీ యగుటయెగాక పండితులకు వాఙ్మయ ప్రవేశమందే యభ్యసింపఁ జేయబడు చున్నది. మఱియు 209

గీ. కవిత చెప్పెడు వ్యాసంగ కలనమందు
ప్రౌఢి గడియించుటయె గౌరవంబుగాఁగ
నెన్నునట్టి స్వభావాల నెనయుచుంద్రు
స్త్రీలు పురుషులెల్లయెడ నా దేశమందు 210

కం. ఏవంగడ మది కవితల
కావాసమొ దానిగాంచి యాదరమున ద
ద్భావాల నెనసి గౌరవ
భావాలను నతిశయములఁ బరగుదురచటన్ 211

గీ. ధనము కన్నను గవిత ప్రధానమనుచు
నర్థవంతులు కవులను నాదరింతు
రదియె దేశాన నూత్నత నందజేఁయు
ననుచు నెంతురు జాతీయతను గణించి 212

సీ. దేశంబు కాలంబు దృగ్దృశ్యముల మార్పుఁ
జెందింప నొంప వచించువారు
అగ్నిబీజము లుపన్యాసాలఁ బెట్టిఁ వా
గ్ధోరణి దివిముట్టఁ దోఁచువారు
యుద్ధాల వీర్య శౌర్యోన్నతి నెత్తుచే
బులుపాటిఁ బోరింపఁ గలుగువారు
శృంగారముల నివసించి రంగారు శృం
గాటకములవంకఁ గలుపువారు

తే. గీ. కలరు కవులందు నరబు వాకిళులముందు
మధువుకన్నను మైకంబు మలపునట్టి
రససముజ్జ్వల కవితలు వ్రాసిప్రజల
హృదయసీమలు పుష్పింపఁ బొదలువారు 213

సీ. దివిఁజూపి భువిని తద్దివిఁగల దృశ్యాల
మలిపించి రాగముల్ గొలుపువారు
ప్రాన్పడి యున్న నెమ్మనముల రసము
జ్జ్వలములు గావింపఁ గలుగువారు
రాళ్లను గల నెలయేళ్లచేఁ బాడించి
శ్రుతివేయు వైఖరి సొక్కువారు
వెన్నెల బయలులందున్న సోయగముచే
నవ్వించి చక్కెర యివ్వవారు

తే. గీ. విశ్వభారతి నాట్యప్రవీణతా ప్ర
సక్తిఁ జూపించి యా యైంద్రజాలమందు
జీవితాశయములు గల్గఁ జేయువారు
కలరు కవులందు నరబు వాకిళులముందు 214

సీ. చారిత్రకంబులు సాధించు నొక్కఁడు
నొక్కఁడు సారస్వతోన్నతిగనుఁ
శాస్త్రీయకంబుల పొంత నైత్యేత్వముల దిద్దు
నొక్కఁడు రూపాల నొదవఁజేయు
శాబ్దికంబగు ప్రపంచముఁ జూచునొక్కఁడు
కళలకు వన్నెనొక్కఁడు ఘటించు
గణితంబు జ్యోతిష గగనంబునకు నొక్క
డరుగును భూగర్భ మరయు నొకఁడు

తే. గీ. ఇట్లు నానాప్రకార విద్యేద్యతరము
లైన వైదుష్యములు చూపి యభినుతిగని
యొక్కరొక్కరు వ్యక్తిత్వ మూర్జితముగ
వెలయు కవులుంద్రు నరబు వాకిళులయందు 215

గీ. నూత్నవిషయాలు కనిపెట్టు యత్నమందు
త్యాగమును దీక్షవెన్నాడ ననవతరము
మఱచి దేహంబు నితరంబు సరకుగొనని
ఘనమతులు పల్వురరబు సత్కవులఁగలరు 216

గీ. జాతిరేకెత్తఁ గవితాప్ర సక్తినెత్తి
నెత్తురులఁపాఱ వైరుల మొత్తుచుంద్రు
కవితచే సంఘమును బోల్పఁగలుగు చుంద్రు
కవిత యఖిలంబునకు జీవగఱ్ఱగాఁగ 217

గీ. పెక్కుగ్రంథాలు వ్రాసిరి భేషజంబు
అంకబీజగణితములు వ్యాకరణము
మున్నుగాఁ బెక్కువిషయాల నున్నతముగ
నవి సముద్రంబు కైవడి నలరుఁగనఁగ 218

కం. ప్రతిరాజును బ్రతికృషికుఁడు
సతతము సారస్వతంబు చదువఁగఁగోరున్
స్తుతియించుఁ దల్లిగాఁదన
మతినిడి వృద్ధికిని దెచ్చు మార్గము లరయున్ 219

## భ్రాంతులు

గీ. కొన్ని భ్రాంతులు నరబులో నున్నవందుఁ
గోడి శకము, చుంచును నిప్పు కోడియిట్టి
క్షుద్రజంతులఁ జంప నుపద్రవంబు
వచ్చునవి వాహనములు దేవతలకంద్రు 220

కం. బిడ్డలు బ్రతుకనివారల
కడ్డంబులు వారి పూర్వకర్మములని యా
చెడ్డతొలఁగ నొకపీనుఁగు
నొడ్డుచు మోఁకాలఁదన్ను చుందురు వారల్ 221

గీ. పాము, పారావతంబును వాయసంబు
దేవతారూపములు వాని ధావనంబు
సేయఁజనుగాని బాధించి చెండనాడ
వలదటులు సేయ బాపంబు వచ్చునంద్రు 222

గీ. ఆపదలయందుఁ బ్రాణభయంబులందు
మృతులశల్యాలు బుతురక్త మిశ్రితాంబ
రములు ధరియింతు రంధపరంపరగను
జదువు చాలదు భ్రాంతులు వదలుకొఱకు 223

ఆ. వె. చిన్నచిన్న ఱాళ్లఁ జేతను గిలించి
మంత్ర ముచ్చరించు మాటిక్కఁగూర్చి
నేల విసరుచుందు వైశమతమకీతి
బాధలున్నఁ దొలఁగవలయు ననుచు 224

ఆ. మళ్ల మంచిగానిచో నశ్వ మెక్కడు
ఎక్కినట్టి యశ్వ మేఁగునపుడు
బోరపైని జెమట పొడమినఁ దన బోటి
వ్యభిచరించుచున్నదనుచు తలచు 225

కం. శకునంబులపై వారల
సకలఫలంబులు జయాపజయములుగల వం
చొకచోటనుండి నొకచో
టకుఁ బోదురు శకున మెంచుటకునయి వారల్ 226

కం. మారి మశూచికములుగల
యూరల్ ఖరమువలెఁ గూయు నొక శశశల్యం
బారగ రక్షగఁ దాల్తురు
మారకములఁ దప్పుకొనెడు మార్గంబనుచున్ 227

కం. కూతుఁరుపుట్టిన భామిని
బాతఁగ నెంతురు దయాప్రపత్తి వదలి త
జ్జాతిని గులగౌరవ సం
ఘాతము నెఱవేర్పఁ దమకు సాగదటంచున్ 228

వ. వడ్డి వర్తకము అరబ్బులకు నియుక్తముగా నుండెను. అందు దుర్గాని సైతము మానక పీడించి కైకొనుచుండిరి. 229

గీ. గుఱ్ఱముల పందెముల వేలకొలఁది యోడి
పెద్దకలహాలు రేపియే ప్రొద్దుపోరు
పెట్టుకొనుచుందు రరబుసంఘట్టనముల
మూర్ఖతకు మేరయుండ దేమూలఁగన్న 230

కం. మధువును మానినులును దమ
పృథివిని హెచ్చించ గౌరవింతురు సుకవుల్
కథలుగ రచియింతురు త
న్మధుపానము బంధుకోటి మరియాదనుచున్ 231

గీ. పెండ్లికాకుండ నుండెడు పిల్ల నిళలఁ
దలవిరియఁబోసి కాటుక పులిమికనులు
నొఁటికాలి భరతము సేయును గరంబు
కీడుతొలఁగుట కదిగొప్ప తోడటంచు 232

గీ. కాటకము పోవుటకు గడ్డి కసరువెన్ను
తెచ్చియావు తోఁకనుగట్టి ముచ్చులవలెఁ
బశ్చిమమువంకఁ దోలుచు వహ్ని పెట్టి
పోవుదురు పెద్ద యడవులఁ బొలములందు 233

ఆ. గీ. భార్య నింటవిడిచి పరదేశమేఁగుచోఁ
జెట్టునకును బొందు కట్టి; తిరిగి
వచ్చినపుడు కానవచ్చిననది తమ
సతి పతివ్రతయని సంతసింత్రు 234

గీ. ఆడుబిడ్డలు పుట్టిన నలఁతియనుచు
బ్రతికి యుండఁగ గోతిలోఁ బాతివైతు
రక్కటా! రాక్షసాధములైన నిట్లు
చేసియుండ రరబ్బులు చేయునఘము 235

ఆ. గీ. మొహరమనెడి నెలప్రపుణ్యమంచని యది
మొదలు నాల్గునెలలు పోరుమాని
దారుణాస్త్రచయము దాఁచి యుంతురు మహా
శాంతులగుచు మెలఁగు జనులపగిది 236

రాజకీయములు

శా. స్వాతంత్ర్యంబు నిజానురాగము మహాభాగ్యాలుగానెంచు తత్
జాతిన్ జాలఁ బరస్పరంబులగు విజ్ఞానంబు రాజ్యాంగ సం
జాతంబైన వివేకముండెను బ్రభాసంయుక్తమై, రూఢమై త
ద్రీతుల్ లోకమునభ్యసించిరి మహాప్రీతిన్ బ్రశంసించుచున్ 237

ఆ. గీ. స్వల్ప సంఖ్యులయ్యు శాసింత్రు కొందఱు;
కొందఱేలు పల్లెలందుఁబెద్ద
రాజ్యములను నేలు ప్రజలకు నెకిమీడు
లుంద్రు కొందఱరబు నందుఁజూడ 238

ఆ. గీ. యవనదేశమందు నధిపతులందఱు
సార్థవాహపు తెగ సంతరింత్రు
అబ్బిసీనియా మహాసార్వభౌమ ప
దంబునందునలరు డంబుమీఱు 239

ఆ. గీ. యవనదేశమెల్ల నబిసీనియా వశ
మయ్యె నాఱవ శతకాబ్దియందు
ఆబ్రహానను నతఁ డాలయ మొకటి ని
ర్మించి పూజసేయ నెంచె బత్తి 240

కం. కాబాప్రదక్షిణంబును
కాబాపైఁ గలుగు భక్తి గౌరవములు త
త్ప్రాబల్యము పోయిన యపు
డే బలపడుఁ గ్రైస్తవమని యెంచెనతండున్ 241

వ. కాని, 242

ఉ. ఆతని మాయ నాయరబు నందు నెఱింగినవారు నమ్మఁగా
నీతి విరుద్ధమంచు తమ నిశ్చితముల్ వెలిఁబుచ్చి రబ్రహాన్
ఘాతుకకృత్యముల్ దెలియగాని భయాధము చేతఁగాబనున్
బాతినశింపజేయఁ దన వాహినిఁ దెచ్చెను బెద్దపెట్టునన్ 243

కం. అదియల్లాగని చాతక
కదంబముల నోటఱాళ్లు కఱపించి యనిన్
వదలెను; సేనయు గజములు
పదపడి నశియించెఁగాబపరిసరసీమన్ 244

కం. అదిగని యబ్రహ నడలుచు
మదగజములు సైన్యమచట మడిసినన్ మాపే
కదలెను గాబా విడుచుచు
నిదియల్లా యిల్లటంచు నెఱుఁగుచు వెసఁదాన్ 245

కం. అదిమొదలు 'కాబ' యల్లా
సదనంబని ప్రజలు చెప్ప సాగిరి విద్యా
స్పదమగు భక్తి నిరీశ్వర
పదమును విడనాడి మ్రొక్కి పగలున్ రేలున్ 246

కం. ఈరీతిఁ బెక్కు దృశ్యము
లారూఢ మహత్త్వముల నహర్నిశమును గం
డ్లారఁగ మక్కాపురి ప్రజ
లారసి తమభక్తినిల్పె రయ్యెయెడలన్ 247

వర్తకము

ఆ. గీ, అరబుదేశము వర్తకమందుఁ బెద్ద
పేరు గడియించె లోకవిస్తారమందు
రత్నములు వెండి బంగారు రాశులుగను
దెచ్చుచుండిరి లాభముల్ వచ్చుకతన 248

కం. అధికోత్సాహముతోడను
బృథివిన్గల పెద్దవస్తు వితతినిగొని యా
పథమున నమ్ముచునుండిరి
కథలుగ రచియింపనేఁటి కాలముదాఁకన్ 249

కం. అచ్చట బానిస వర్తక
మచ్చెరువుగ నుండెనప్పు డప్పటియా వి
వ్వచ్చము గొలిపెడు తత్సం
పచ్చయమూహింప వ్రాయ వశమగునొక్కో 250

సీ. ముకుపచ్చలాఱని ముద్దుబిడ్డలదెచ్చి
దుగ్గాలనులకు నమ్మఁ దొడరువారు
కాంతలఁ గొనివచ్చి కాసువీసాలకు
బానిసలుగనమ్మఁ బూనువారు
యువకులఁదెచ్చి యేవో రూకలుఁగొని గు
లాపువారిగఁజేసి పోవువారు
ఆటకత్తెలఁ బెక్కురందకత్తెల దొంగి
లించి వేలమువేయ నెంచువారు

ఆ. వె. పెక్కుచోట్లఁ జాల బీభత్సకరులైరి
పేదలకును దిక్కులేదు గడచి
పోయినట్టి కాలమునకు వగవలేము
కాని చరిత మాయగలదె తలప 251

కం. పేదల కన్నము కఱవయె
రాదొకకాసె న శ్రమల రాయిడినెందున్
లేదను మాటయెగాని మ
హాదారిద్ర్యమున మృత్యు వందిరి యనదల్ 252

కం. పుట్టించిన యీశ్వరు డి
క్కట్టులఁ బెట్టుటకు నేమికతమో సృష్టిన్
జిట్టచివరకు వినాశమె
పెట్టెను మఱివాదమేల పెట్టగవలయున్ 253

కం. కలవారు తినుచుఁ ద్రేన్చుచుఁ
గలకల నవ్వుచును గడుపఁ గాలము; లేమిన్
నిలువెల్ల మాడ్చికొని వి
హ్వలులై నశియింత్రు కొంద ఱకట నకటా 254

మ. ఇది రాజ్యాంగమునేలువారల మహాషేచ్ఛావిహారక్రియా
స్పదమౌ దూషితలక్ష్య లక్షణముగా వర్తించునేగాని యా
పదలీశ్వరుఁ డాదియందిడినవే భాగాలుగాఁ బంచుకొం
చు దరిద్రత్వముఁ దెచ్చిపెట్టిరికటా ! చోద్యంబవేద్యంబుగాన్ 255

## అబ్రహాము చరిత్ర

సీ. బాబిలూన్ప్రాంత విభ్రాంతులు విగ్రహా
ర్చకులకు మార్గ దర్శకుఁడుగాఁగ
అబ్రహామనెడి మహాధ్యాత్మవేత్త ప్ర
వక్తగా నావిర్భవంబు నొందె
నానాఁడు తద్దేశ భూనాథుఁడు తనదు
విగ్రహమొండు ననుగ్రహించి
పూజింపుఁడని ప్రజాముఖమునఁ జాటఁద
దర్చనలంతట నావరించె

తే. గీ. వానిమాన్పియేకేశ్వరోపాసనంబు
నేర్పి దాసత్వ మాత్మసమర్పణంబు
శుచియు శీలంబుత్రికరణశుద్ధి భూత
దయయుఁ బ్రేమయుఁ గఱపె నెంతయును నతడు 256

ఆ. గీ. బాబిలూనునందుఁ బరగు నయ్యబ్రహామ్
పెద్ద పెద్ద రాజవీరులెల్ల
నతనికులమునందు నవతరించిరి కాని
యతనిమాట చెల్ల దయ్యెనచట 257

వ. దానికేమి హేతువనిన అబ్రహాము ఏకేశ్వరోపాసన సమన్వితప్రప త్తిమై వృత్తిదాయకంబయిన తాత్త్వికాసక్తిని మాయామయాత్మకములగు విశ్వమానవదురాచారములను నంటక కేవలతాత్త్విక ప్రధానంబైన ఋజుమార్గగామియై "అల్లా"ను నూహించుచుఁ బాడుచు,

వేఁడుచు, నానందించుచుండును. అట్టిమహనీయమూర్తిని, అల్లా ప్రవక్తను ప్రజలేగాక చుట్టములు, నన్నదమ్ములు, నిరుగుపొరుగు వారు నసహ్యించుకొనుచుండిరి. ఏమనిన 258

కం. రాజాధి రాజులందఱు
నోజన్ భజియింతురతని యుజ్వలతేజో
రాజి విరాజితమగు పద
రాజీవమె యుభయలోకరక్షక మనుచున్ 259

వ. కాని, 260

కం. ఆనాఁటిరాజు 'ఫిరా
హోను' మహాతీవ్రకోపయుతుఁడై "యిబ్రామ్"
శ్రీనిధిని ద్రోయ నగ్నిన్
బూనికమెయి మరణదండమునువిధియించెన్ 261

ఉ. మంచికినెన్నొ కష్టములు మార్కొనియుండును లోకమందునే
మంచియు మంచిదంచు నొకమర్త్యుఁడు జెప్పఁడు మాటకైన నీ
మంచిసృజించినట్టి ముని మాపున నీశ్వరుడల్ల రాత్రిలో
నుంచె నిజంబుమంచికిని నున్నతిలేదు తలంచి చూడఁగన్ 262

కం. అటువంటి కఠిన గతులను
గటకటపడి యీశ్వరార్చ కంబగు బోధల్
జటిలమగు భాషలోఁ జె
ప్పుట కేఁగును నబ్రహాము పురవీధులకున్ 263

గీ. కాని యాతఁడు చాటెడు కర్ణపేయ
మైన యేకేశ్వరోపాస నానుకూల్య
మైన దివ్యప్రబోధంబు నాలకించి
యొక్కరును వాని గురునిగా నొప్పుకొనరు 264

వ. ఇంతయేల 265

గీ. వాని దగఅచుట్టాలు వంగడంబు
విహితులు శత్రువు లై నితాంత
ఖేదములు దెచ్చిపెట్టిరి క్రియకు ఁడు
అబ్రహామును శిక్షింప నరుగుదెంచె 266

కం. తనగౌరవంబు ప్రభుతను
ఘనతరరాజ్యంబు వ్యక్తిగతముగ, అల్లా
తనకిచ్చి నాఁడటంచును
వినయోక్తినిఁ బూజసేయ వెడలునె జడుఁడున్ 267

కం. రాజున కహింతుడనుచును
నా జడజనులంత నబ్రహామును రోయం
గాఁ జనుచుండిరి మంచికి
నేజగమునఁ జోటులేదొకించుక యేనిన్ 268

వ. అపుడబ్రహామును 269

కం. బంధులు మిత్రులుఁ గడు ని
ర్బంధించిరి నృపాలుమ్రొక్కి ప్రార్థించినచో
బంధములు వాయునంచును
నంధప్రాయులకుఁ దెలియ దల్లామహిమల్ 270

కం. ఆతని యేకేశ్వరమత
మాతని శీలము జితేంద్రియత్వము విద్యా
నైతిక సిద్ధాంతములకు
భూతలనాథుండు వైరమును సాధించెన్ 271

కం. తనవిగ్రహంబు నూరూ
రను బ్రజ పూజింప నీశ్వరప్రతికృతిగాఁ
గను నేకేశ్వరు నర్చిం
చనె యాతండీర్ష మాని సుగతిన్ జెందన్ 272

ఆ. గీ. తనదు గౌరవంబు తదయు నెప్పుడూ
రూరఁ జెప్పుకొనుచుఁ గోరిజనులు
భక్తిఁగప్పములను భరణంబులర్పించు
చుండ మానుకొనునె దండివిభుఁడు 273

చం. యశము ధనంబు గౌరవ మహామహితంబగు రాజ్యకాంక్షకున్
వశపడ నట్టివ్యక్తులు ప్రపంచమునన్ గలరే జరాదులన్
బసచెడి మ్రగ్గు దేహములు వాసెడివేయనుకొన్న నీశ్వరున్
నిశలుపగళ్లు కొల్చుటకు నేర్వరెభూజనులెట్టి వారలున్ 274

కం. ఆరీతి నబ్రహాముసు
నూరక కడు దారుణాగ్నిహోత్రములోనన్
గ్రూరులు పడవేసిరి వం
దారులగుచు సురలు స్వర్గధామముఁ దెఱుపన్ 275

వ. ఆ యబ్రహాముసు నగ్నికబళింపలేదు. అదిచూచి ప్రజలెల్ల రత్యాశ్చర్య నిమగ్నమానసులై కీర్తింపసాగి రదిమొద లీశ్వరప్రసాదలభ్యంబగు విజయ ముభయలోకతారకంబని యెంచి యాతని నుపాసింపసాగిరి. ఫేఁడును తనమౌఢ్యమునకుఁ జింతించి యీశ్వరమాయాలభ్యమైన యా విపరీతపరివర్తమునంగల మహత్త్వము మానవుల కసాధ్యంబని తన మతిని మార్చుకొని, భగవదాస్తికమగు ప్రపత్తి నంగీకరించె నంత- 276

గీ. నాస్తికులు మిధ్యలకుఁ బ్రసన్నతఘటించు
వాదములఁ బెంచి యబ్రహీంమహిమలన్ని
యైంద్రజాలకములనుచు నవగణింప
సాగిరంత నాతనికీర్తి సన్నగిల్లె 277

గీ. విగ్రహములఁ గొల్చుచుఁ దదనుగ్రహంబు
వలన ముక్తిలభించుఁ దద్భక్తివలనఁ
జిక్కు నీఫేదులోకాల క్షేమములును
గాన ప్రతిమార్చనంబు ముఖ్యమనుచుంద్రు 278

గీ. అగ్నివెలువడి వచ్చిన యబ్రహాము
గాంచి యెవరును నెద సంతసించలేదు
ప్రజలు నచటి భేఁదును బగవట్టినారు
ధాన నతని కాఁపురము కొందలమునొందె 279

సీ. అబ్రహామన్న మహామహుండాతని
సమకాలమున గౌరవము హుళక్కి
పెక్కు మాహాత్మ్యముల్ విశ్వరూపంబులుఁ
జూపించినను భక్తిఁ జూపలేదు
మాంత్రికుండని పెద్ద మాయావియని కొంద
ఱాడుచు నిరసించి రచ్చటచట
నొకఁడును నిజమును నకలంకతయును నా
రోపించి పిలువరు రేపుమాపు

తే. గీ. గుంపులుగఁ గూడి యాతని గోడుచెప్పు
కొనుచు నేకేశ్వరుండఁట కొల్చుచుండు
నఁట ప్రజలు తనుఁజేరుచు ననుసరింపఁ
బిలుచు నఁటయని యెగతాళి సలుపుచుండ్రు 280

వ. అదిచూచి యబ్రహాము తానిఁక నీజనావాసంబున నుండజనదని మనస్సునకు నచ్చచెప్పి మతి విఱుచుకొని లేచి నిర్జన మహారణ్యములకుఁ బయనమయ్యె. 281

కం. ఆరీతి నబ్రహాముసు
నూరక కడు దారుణాగ్నిహోత్రములోనన్
గ్రూరులు పడవేసిరి వం
దారులగుచు సురలు స్వర్గధామముఁ దెలుపన్ 275

వ. ఆ యబ్రహాముసు నగ్నికబళింపలేదు. అదిచూచి ప్రజలెల్ల రత్యాశ్చర్య నిమగ్నమానసులై కీర్తింపసాగి రదిమొద లీశ్వరప్రసాదలభ్యంబగు విజయ ముభయలోకతారకంబని యెంచి యాతని నుపాసింపసాగిరి. తేఁడును తనమౌఢ్యమునకుఁ జింతించి యీశ్వరమాయాలభ్యమైన యా విపరీతపరివర్తమునంగల మహత్త్వము మానవుల కసాధ్యంబని తన మతిని మార్చుకొని, భగవదాస్తికమగు ప్రపత్తి నంగీకరించె నంత- 276

గీ. నాస్తికులు మిధ్యలకుఁ బ్రసన్నతఘటించు
వాదములఁ బెంచి యబ్రహీంమహిమలన్ని
యైంద్రజాలకములనుచు నవగణింప
సాగిరంత నాతనికీర్తి సన్నగిల్లె 277

గీ. విగ్రహములఁ గొల్చుచుఁ దదనుగ్రహంబు
వలన ముక్తిలభించుఁ దద్భక్తివలనఁ
జిక్కు నీతేడులోకాల క్షేమములును
గాన ప్రతిమార్చనంబు ముఖ్యమనుచుంద్రు 278

గీ. అగ్నివెలువడి వచ్చిన యబ్రహాము
గాంచి యెవరును నెద సంతసించలేదు
ప్రజలు నచటి షేఁడును బగవట్టినారు
దాన నతని కాఁపురము కొంధలమునొందె 279

సీ. అబ్రహామన్నమహామహుండాతని
సమకాలమున గౌరవము హుళక్కి
పెక్కు మాహాత్మ్యముల్ విశ్వరూపంబులుఁ
జూపించినను భక్తిఁ జూపలేదు
మాంత్రికుండని పెద్ద మాయావియని కొంద
ఱాడుచు నిరసించి రచ్చటచట
నొకఁడును నిజమును నకలంకతయును నా
రోపించి పిలువరు రేపుమాపు

తే. గీ. గుంపులుగఁ గూడి యాతని గోడుచెప్పు
కొనుచు నేకేశ్వరుండఁట కొల్చుచుండు
నఁట ప్రజలు తనుఁజేరుచు ననుసరింపఁ
బిలుచు నఁటయని యెగతాళి సలుపుచుంద్రు 280

వ. అదిచూచి యబ్రహాము తానిఁక నీజనావాసంబున నుండజనదని మనస్సునకు నచ్చచెప్పి మతి విఱుచుకొని లేచి నిర్జన మహారణ్యములకుఁ బయనమయ్యె. 281

ఉ. భక్తుఁడు మాటచెప్పి భగవంతునిఁ గొల్చుటకైన నోచఁడే
వ్యక్తిగతంబుగాఁ బ్రజల బానిస లట్టులచూచి వారినిన్
ముక్తిని గోలుపోవుమని మొత్తెడు రాజుల క్రౌర్యమేమి, యీ
యుక్తిని రాజకీయములు సూరకపోరుచుఁ జచ్చు నిచ్చలున్ 282

వ. అని విత్కరించెను. 283

గీ. రాజు "ఫిరవోను" మిగుల నాగ్రహముతోడ
వెడలఁ గొట్టింప నబ్రహీం నడు నిశీధ
మునను బయనమై యారణ్యభూములకును
వెడలె సారాయు, ఖారాను వెంటనడువ 284

కం. సారా యబ్రాహీంసతి;
ఖారా సోదరుని సుతుఁడు ఘనతర్కశౌర్యో
దారుఁడు; ప్రేమయు భక్తియు
గౌరవమును గదురవెంటఁ గదలి రతనితోన్ 285

సీ. బాబిల్ పురానబ్రాహీముఁ దద్వంశ్య
మహనీయమూర్తులు మాపుజేపు
చిరకాలమై సేవ చేసిరైనను తేని
యాగ్రహమున నబ్రహాముతాను
వెదలఁ గొట్టఁబడఁగ వెంబడింపరు నొక్క
రేని విశ్వాసమిం కెక్కడయ్య !
యదిగాక యెకసక్కె మాడుచు మత్తెక్కి
మనుజనాథుని పగ గొనియెననుచుఁ

గీ. జెప్పిరేగాని యాతఁడు చెప్పినట్టి
బోధ వినరైరి యజ్ఞానమునకుఁ బెక్కు
త్రోవలున్నవి యీప్రజతోఁ బనేమి
లేదనెడువాఁడె తత్త్వంబు పాదుకొలుపు 286

వ. అంత మహారణ్యసీమల నాముగ్గురు కొండొక గుహనాశ్రయించి 287

సీ. పండిరాలెడు పెక్కు ఫలములఁ దిని సెల
యేళ్లనీళ్లను ద్రావి యీశ్వరార్చ
నాదితపంబు నాపాదించి యౌగిక
వృత్తి జీవించుచు వృత్తికొఱకు
మేఁకలగాయుచు నాకాఱడవులలో
సృష్టివిలాసముల్ స్నిగ్ధధూళి
ధూసరంబగు బయ ళ్లాసరోవరములు
నామృగ పోతములా ప్రసూత

తే. గీ. హావభావంబులా సొంపులా నితాంత
తాత్త్వికారామముల సముద్భవములైన
జీవకళలందు నల్లా విశీర్ణతేజ
మెట్లు రాణించుననుచు వీక్షింతు రర్థి 288

వ. అంత 289

ఉ. వేసవివచ్చె బ్రాకులరవిప్పని తీవలు నెండిపోయెనా
నాసువి కాసితంబగు వనంబున నేళ్లసరోవరాలు నీ
ర్వాపి కృశించిపోయెను నిరాశమృగాలు వనాలుపాసియే
కాసికొ లేచిపోయెను వికావికఁ గానల నిప్పుముట్టుటన్ 290

ఆ. వె. చెన్నుఁబాసి పెక్కు తెన్నులఁ బరువిడు
పక్షులు మృగములును బడెడుపాట్లు
చూచి యబ్రహాము లేచిపోయె నిజిప్టు
దేశమునకు భిక్షఁ దెచ్చుకొనఁగ 291

కం. సారావధూటి గుణవతి
దారుణకష్టములఁ బతిపదంబులు శిరమం
దారాధించును నే యెడ
నేరము లెంచదు ప్రశాంత నిధివలెనలరున్ 292

ఆ. గీ. ఆమె "టూత్" ప్రవక్త కనుఁగుఁ జెల్లెలు, రూపు
రేఖలందు సీడు లేనిసోయ
గంపుఁ బైడిబొమ్మ కళ్యాణగుణగణ
భరిత మగువల తలమానికంబు 293

ఉ. ఆయువతీలలామ పరమాద్భుత చారువిలాసవైఖరుల్
సోయగముల్ దిశాంతములఁ జోద్యముగా జనులాడు చుండనా
తోయవు రూపురేఖలల తోయజనేత్రరసలంబు శీలమున్
బ్రాయముఁ జూడఁ గోరికల ప్రమగ్గెనిజిప్టు నృపాలుఁ డెంతయున్ 294

ఆ. గీ. అంత నబ్రహాము నతని సతీమణి
యటకు నేఁగుదెంచిరని యెఱింగి
యామెఁ దనకౌఁగిలింగ నానతిచ్చెను ఛేఁడు
కామికేమిలజ్జ భూమిపైని? 292

వ. ఆయిజిప్టురాజు 296

ఉ. కామి, దురాగ్రహ గ్రహవికారుఁడు, మూర్ఖుఁడు, మానసేంద్రియ
స్తోమ వికారవశ్యుఁడగు దుష్టుడు, మోసముఁజేసి స్త్రీల, నా
రామములందుఁబట్టి కడు రాయిడిసేయుచు వాంఛఁదీర్చుకో
నేమియుజంకఁ డివ్విధుల నెందఱనో వెతలొందఁ జేసెడున్ 297

కం. సారా మహాపతివ్రత
సారవిచారంబుమాని సరసానకు నిం
పారఁగ రమ్మనె, నిహాసం
సారా సారంబు నెఱుఁగఁజాలక ఖలుఁడై 298

వ. అదివిని యబ్రహాము మిగుల భయవిహ్వలుఁడై దిగులుపడి చేయునది లేక, యీశ్వరునుద్దేశించి వగచి, తన యనుంగుఁ బ్రేయసిని వ్యభిచారార్థంబుగాఁ బిలిచిన యీజిప్టుఫేని, పేరోలగంబునకుఁ బంపి, గంపంతవిచారము కడుపులోఁ బెట్టుకొని యేడ్చి నేలఁబడి యుండె నంత. 299

కం. సారా కీజిప్టు నృపుం
దేరాణ వచించునొ మఱి యేకతమునఁ గం
గా రేమొనర్చునొ యని వి
చారంబున నేలవ్రాలె శవమును బోలెన్ 300

ఆ. గీ. ఆమె నెత్తికొనుచు నాందోళికను నిడి
నృపు హజారమునకు నేఁగిరా గు
లాపువార లెట్టిపాపాన కైనను
వెఱవరుగద కూలి విషముద్రావి 301

ఆ. గీ. నృపుఁడు నామెచూచి యెంతయు నానంద
పరవశాన వచ్చి పవ్వళించెఁ
గాని వానికాళ్లుఁ గరములు కదలక
స్తబ్ధమయ్యెఁ జీస్గు చఱచినట్లు 302

చం. అదిగని యాపతివ్రత మహత్త్వము యోగికమంచు భీతుఁడై
మదితలపోసి సిగ్గుపడి మ్రాన్పడి రాజు తనంతఁదాన యా
ముదితకు మ్రొక్కి నేను జడబుద్ధినిదప్పు క్షమింపుమంచు నె
న్నుదుటను నేలమోపెను గనుంగవ నశ్రులురాల నివ్వెఱన్ 303

వ. 'సారా' యాయుదంతమంతయుఁ జూచి పతిని రావించి రాజును సజీ
వునిఁ జేసెనంత. 304

ఆ. ఫేఁడు పూజచేసి తోడఁబుట్టువు హాజ
రాను దాసిగాఁగ నబ్రహాము
వెంటఁ బంపివేసె వెలఁది సుశీలగా
నబ్రహాము పెండ్లి యాడెనామె 305

వ. కొందఱు 'హాజరా' యీజిప్టురాజునకుఁ గూఁతురని చెప్పుదురు. 306

గీ. ఆమె గొప్పయిల్లాలు దివ్యాంగనలును
వచ్చి దర్శింతురామె గర్భంబునందు
నవతరించె నిస్మాయేలు ననఘుఁడతని
త్యాగము తపస్సునిహముఁ బూతంబుచేసె 307

వ. అంతఁ గొన్నినాళ్లకు సారాసతికి 'ఇసహాక్' నామకమహామహుండు
దయించె. 308

కం. ఈ 'యిసహాకు' ను నిష్వా
కేయని కొందఱు చరిత్రలేర్పడ వ్రాయం
బోయిరి కాని నిజానకుఁ
బోయిన నానాఁటి కథలఁ బోల్పఁగఁదరమే 309

గీ. సవతులిరువుర కయ్యాలు సంభవించె
నంత సారావధూటి నెయ్యమునుబాసి
హాజరను మఱియిస్మాయేలు నడవులందు
విడిచిరమ్మని యెంఁదనదు విభునిఁ బిలిచి 310

వ. అబ్రహాము చేయునదిలేక యట్లు గావించె 311

కం. ఆ యడవులు, జనశూన్యము
లాయెడ నేళ్లను జలాశయంబులు నుండన్
బోయెడివిగావఁకను ని
స్మాయేలును హాజరాయు మను పెట్టులటన్ 312

కం. ఇస్మాయేలు శిశువు; భయ
విస్మయములొందెఁ దల్లి విపినములందున్
కశ్మల నిర్జల భూముల
భస్మంబులవానిఁ బెంచపలయునె యనుచున్ 313

కం. తమతోఁ దెచ్చిన పండ్లును
నమల జలంబొకటిరెండు నాళ్లకు సరిపో
యె మఱేమియుఁ దినఁ ద్రావఁగ
నమరక దగచేఁ గృశించు నవసరమందున్ 314

కం. ఉపవాసంబులు సలుపుచు
నపుడపుడు గతంబులకును నాత్మవగచి యా
యపురూపపు వని నీశ్వరు
జపియించుచునుండి కొన్ని సమయములందున్ 315

ఉ. పస్తుల స్రుక్కుచుండుటను బాలును త్రొమ్మన నెండిపోవఁగా
నిస్తుల కష్టనిష్ఠురము లనేకములన్ సహియించి యీశ్వరుం
డాస్తికుఁడేని మాశ్రమల నన్నిటిఁ దీర్చునటంచు నెంచుచున్
వాస్తవమైన భక్తిదయివాఱఁగ నాతనిఁ గొల్చుచుండఁగన్ 316

ఉ. కానలనెల్లఁ గ్రుమ్మఱెనుగాని జలంబు లభించలేదు; తా
మ్మానినఁ బాలులేవు శిశువాకఁట నేడ్వఁ బిపాసదీర్పఁగా
లేనిది తల్లియే యనుచు లేచినిలంబడి యేడ్చి హాజరా
దీనత బిడ్డతో బయలుదేఱఁగ నచ్చట నీళ్లు పొంగినన్ 317

మ. ఇది పాతాళ జలంబె యీశ్వరుఁడు మాకిచ్చెన్ గృపాసాంద్రుఁడై
యిది దామున్నిటలేదె యీచెలమ యిం దెట్లిప్పుడీ యగ్ని ద
గ్ధ దరిద్రావని నుద్భవించె ననుచున్ దైవంబు శ్లాఘించి, ముం
దు దగన్ దీర్చి జలావగాహముల నందుం జల్పి రాయిర్వురున్ 318

కం. తల్లియు బిడ్డయు నటరా
జిల్లు సరోవరము పొంతఁ జేరి నివాసం
బల్లన నేర్పడ సతతం
బల్లాను స్మరించుచుండిరటఁ జెలువొప్పన్ 319

కం. ఆకొలని జలములను దమ
కాఁకలి యగునప్డు ద్రావి యానేలను నే
శాకములో పండ్లో తిని చీ
కాకును బడకుండ బ్రతుకఁ గలిగిరి వేడ్కన్ 320

కం. ఆనీటికై యెడారుల
సానువులఁ జరించు బాటసారులు చని దు
గ్గానులకు జలముగొని దా
హానకుఁ గొనిపోవుచుంద్రు హాజరయిడఁగన్ 321

కం. ఆనాటి నీర మట్టిది
యేనాటను గలుగదచట నీశ్వరుఁడిడె నం
చానోట నోటవినిన ప్ర
జానివహము నీరుఁ ద్రావఁ జనుదెంచుఁగడున్ 322

కం. ఆహాజరావ ధూటికి
దాహముపశమింప బిడ్డడై వాఅన భో
వాహిని "జంజం" పేరను
నాహా ! యటవెలసె నిస్మయలు పుణ్యమునన్ 323

కం. అది "జంజం" పేరిట నిం
పొదవఁ బ్రసిద్ధిని వహించె నుజ్జ్వల తేజః
పదమున "అల్లా" యిచ్చిన
నదిగాఁ దలపోయుచుంద్రు నాఁటికి నేఁడున్ 324

కం. ఆచోటనె మక్కాపురి
రోచిష్ణుత నొందినది పురోవృద్ధిని ద
ద్వాచామ గోచరంబగు
ప్రాచుర్యము దైవవిధిని బ్రకటితమయ్యెన్ 325

కం. అదె మక్కాపేరిటి జన
పదము క్రమక్రమముగాను బట్టణమై యిం
పొదవె నరబ్బుల పాలిటి
సదనములట లేచె స్వరసదనములనఁగన్ 326

వ. ఆ ప్రదేశమట్టిదని యెల్లరెఱుంగుదురు. 'జంజం' వెలసినతోడనే పెక్కు సార్థవాహులు నిరంతర మచటకుఁ బోవుచుండిరి. హాజిరా వారికి వారినొసంగు చుండెను. అంత 327

కం. పదిరెండేడులు వచ్చెను
బదపడి యాయిస్మయేలు బాలకునకు సం
పదయును గలిగెను జలజము
లుదకంబును విక్రయించు నుద్యోగమునన్ 328

గీ. సార్థవాహుల సంగడి సలుపుకతన
మంచిచదువు వివేకంబు మంచితనము
వచ్చె నిస్మయేలునకుఁ బ్రభాత భానుఁ
డనఁగ వర్ధిల్లె నాతఁడు దినదినంబు 329

వ. అనంతరము అబ్రహామొకనాఁడువచ్చి యావైభవముఁజూచి యానం దించి యాసంగతి సారా కెఱింగించి యిస్మాయేలును జూచుటకై పోవు చుండెను. 330

మ. ఇసమాయేలునిఁ జూచి పోవు నిబరాహీమెన్నియోసార్లు సం
తసమేపారఁగ వాని కీశ్వరప్రదత్తంబైన మాహాత్మ్య మ
య్యసమాన ప్రతిభా వికాసములు నెయ్యంబార వీక్షించి పే
ర్మిసుతున్ దీవెనలిచ్చి మెచ్చుఁదన వారింజేరి యెల్లప్పుడున్ 331

కం. అతనికి నొకనాఁడు కలన్
గుతుకంబున నీశ్వరుండు కొడుకును దనకై
ప్రతినవహింపుము బలినిడ
నతులిత భక్తిమెయి నంచు నానతినిచ్చెన్ 332

కం. అదివిని యాతండును దన
మది నివ్వెఱఁగంది యట్టిమాటకు నర్థం
బెదియో యని తలపోయుచు
నదవద నొందుచును జూచెనంతట మరలన్ 333

కం. రెండవ రాత్రిఁగల నెదుట
నుండి యదేరీతిఁ బల్కుచుండుటవిని యా
తం డాశ్చర్యముతో సుతు
ఖండించుట యెట్లటంచుఁ గటకట పడియెన్ 334

కం. ఆమూఁడవ రాత్రి నదే
నేమము పాటింపుమంచు నింగిని మ్రోసెన్
బ్రామాణ్యముఁ దప్పని వి
ద్యామతి వగుదేని యబ్రహామిది వినవే 335

వ. అని దేవవాణి వీనులుమార్మ్రోయునట్టులు గంభీరముగఁ బలుక నెంతయు భయంబంది అబ్రహాము రేపకడఁగొడుకు యిస్మయేలుఁ దలఁచి యేడ్చి వగచి యీశ్వరాజ్ఞ యతిక్రమింపరాదని తన తనయుని భగవంతునకు బలిసమర్పణంబు సేయక తప్పదని యెంచి కన్నీరు మున్నీరుగాఁగ భరంపడి యడుగులుతడఁబడ హాజరాయు, ఇస్మయేలు నున్నతావున కఠిముఖుం డయిపోయి వారింజూచి : 336

గీ. పెద్దవగతోడఁ గడుపునఁ బెట్టుకొన్న
ప్రేమనీరయ్యె నోయనఁ బ్రేగులన్ని
చుమ్మచుట్టుకపోవ మోహమ్ము మీఱ
బాపురనియేడ్చెఁ గొడుకును బట్టుకొనుచు 337

కం. అది హాజర యెఱిఁగియుఁ దన
మదిలోఁ దలపోసి యెదిప్రమాదంబని త
త్సదనము వెలువడి యడిగిన
మొదలంతయుఁ జెప్పె వారిముందఱ నతఁడున్ 338

వ. అంత హాజరా విని కన్నీళ్లునించి యీశ్వరాజ్ఞ నుల్లంఘింపవలదు. నాబిడ్డఁడు పసిపాప. ఏపాపమెఱుంగని చిన్నినిసుఁగు. ఈశ్వరుఁడు సర్వాంతర్యామి. భూనభోంతరాళముల సృజించి పాలించు లోకేశ్వరుఁడు. ఆతఁడు తనమాయచే మమ్ముఁ బరీక్షించుటకు నీ యిస్మాయేలుని గొంతుకకోసి బలిపీఠమును రక్తసిక్తమొనర్చి యాతని కళేబరము కంఠలుంఠితముగాఁగఁ దానఁట నావైచిత్ర్యమును జూడ నుద్దేశించెఁ గాఁబోలును. సరే 339

కం. ప్రాణేశ్వర మీరును నా
ప్రాణాలాహుతిగఁ జేసి బలియిడి హరికిన్
గాణాచి కట్టుకొండని
యేణాక్షి పచించినేల నేడ్చుచుఁ గూలెన్ 340

కం. ఆనాఁడు పంచభూతము
లానాదము నాలకించి యశ్రులురాలన్
గానఁబడి యేడ్చెనోయనఁ
గానంగల దారులన్ని కాల్వలు వాఱెన్ 341

వ. ఇదివిని మహనీయుఁడైన ఇస్మాయేలు తండ్రి నుద్దేశించి 342

కం. వగచెద వేటికి జనకా !
భగవంతుని యాజ్ఞ మీఱవచ్చునె బలిగా
నెగడుట గర్వము గాదే
మగవానికి నాకు గొప్పమర్యాద సుమీ ! 343

మ. అని యూరార్చి ప్రయాణమై జనకుఁ డబ్రాహాముతోఁబోయి యా
జనశూన్యాటవి ఱాల చాటునను నిస్మాయేలు మున్నీశ్వరున్
మన మందెంచి పితా ! మదీయ్ణశిరమున్ మస్తిష్కమున్ నీడుదే
వునకున్ వేబలి సేయుమా యనుచు తీవ్రుల్మీఱఁగాఁ గూలెఁదాన్ 344

వ. అది మదీనాయను స్థలము. అంతఁ దండ్రి అబ్రహాము నిశితకర వాలము పైకెత్తి నిమీలితలోచనుఁడై "అల్లా హో అగ్బర" ని పెద్ద యెలుంగు రాలుపడ మేఘగర్జానినాదము చేసి నంత నింగి నుండి 345

గీ. బాలుఁ డీతండు వధ్యుండె బాలుననుచుఁ
బెద్దనాదంబు వినిపించె నొద్దనేదొ
కొండ పగిలిన పగిది నుద్దండలీల
నబ్రహామ్ కన్నుతెఱవ నయ్యవసరమున 346

గీ. గొత్తె కంఠంబు తెగె నది కొట్టుకొనుచు
నుండె నిదితెచ్చె నెవరనుచుండ నింగి
మ్రోఁగె దేవునియాజ్ఞ యీలాగు గలదు
అబ్రహాం నీవు ధన్యుండవన్ని యెడల 347

మ. ఇబరాహీము ప్రవక్త యీశ్వరుని దివ్యాదర్శముల్ చెప్పుచున్
శబలంబైన ప్రపంచరంగమున విశ్వాసంబు గల్పించెఁద
న్నిబరీ మార్గమునన్ దనూజుని బలిన్ గీలింప నిస్మాయెలున్
గబరిన్ బట్టెనుగాని దేవుఁడొకమేఁకన్ బెట్టి తప్పింపగన్ 348

వ. అంతఁ దండ్రి కొడుకునుఁ గౌఁగిలించికొని యీశ్వరదయామహి మాతిరేకంబులఁ గీర్తించి యింటికింబోయి తల్లినూరార్చిరంత 349

గీ. ఇరువదేండ్లు వచ్చెను నిస్మయేలునకును
దల్లి హాజర దివికేఁగెఁ దల్లడిల్లి
సూదనెడి యింటిచెంగటి చోటునందుఁ
బూడ్చిరామె శవం బెద నేడ్చియేడ్చి 350

వ. అంతఁ గొన్నాళ్ల కబ్రహాముని కల్లా 'కాబా' పునర్నిర్మాణ మొనర్ప నానతిచ్చె 351

కం. అదివిని యిస్మాయేలునిఁ
గదిసి విచారించి మగుడ 'కాబా' నిర్మా
ణదోహదము చేసిరి త
త్పదమున మునుపటిది నేలపాలై యుండన్ 352

వ. అబ్రహాము నీశ్వరోద్దేశము ననుసరించి 'కాబా' భవన పునర్నిర్మాణమునకు నుద్యుక్తుఁడై యిస్మాయేలు ననుగమించి యేతదభినివేశన్నిశితకార్యకరణానుషంగులచేత నతితీవ్రప్రయత్నములు సాగించుచుఁ బరిసరాగమ ప్రదేశ శిలాసముదాయకముల నెత్తియెత్తి

వ. సాలితు ఇస్మాయేల్ ప్రవక్తకగ్రనందనుఁడు. అంతఁ గొన్నాళ్ల కిస్మాయేలు దివినలంకరించె నాతనిని దల్లి సమాధికడ ఖననం బొనర్చిరంత 364

కం. ఇసమాయేలుని సంతతి
వెసఁ దామర తంపరగను బెరిఁగెను మక్కా
వసియింపఁ జాలకునికి వ
లసపోయిరి ఖైసరొకఁ డలరెనట వేడ్కన్ 365

వ. ఈఖైసరు ఇస్మాయేలు సంతతిలో నొకండు 366

కం. జహరంతెగ మక్కాపురిఁ
గరమేలుచునుండె నపుడు కాబార్చన ఖై
సరుదై యుండెను యవనులు
పరువడిఁ గైకొనిరి మక్క పరిసరమపుడున్ 367

వ. ఆ యవనుల కెకిమీఁడు ఖజాయాయను వాఁడుండెను. 368

కం. మక్కాప్రాచీనులు తమ
బొక్కసములు గొనుచు లేచిపోయిరి ఖైసర్
తక్కనసంతతి వ్యధలకుఁ
జిక్కచెదరి పల్లెలందుఁ జేరిరి పెలుచన్, 369

కం. అటఁ దిండికి నీటికి ని
క్కటులొందుచు లేమిచేతఁ గడపిరి కాలం
బటవుల మేఁకల మేపుచుఁ
గటకటపడి వేఁగుచుండ్రి కడుఁగష్టములన్ 370

కం. ఆ యవనులలోఁ బెక్కురు
నాయకులేలిరి ప్రజలఘనంబుగఁ గుములం
జేయుచునంత ఖసీయి
స్మాయేలుని వంగడమున జననంబయ్యెన్. 371

వ. ఈ ఖసీకలాబ్ తనూభవుఁ డిస్మాయేల్ ప్రవక్త సంతతివాఁడుదయించి తన వంగడము వారిని సమకూర్చి ఖజాయాసంతతి రాజప్రకాండము నోడించి మక్కాకుఁ దానుప్రభువుగానుండెదనని ప్రజాపాలనావిధానము నెలకొల్పి నలుగురు ప్రతినిధులచేతఁ బరిపాలనము సాగించుచుండెనందు. 372

కం. ఒక్కఁడు కాబార్చకు నిం
కొక్కఁడు యాత్రికులనరయ నొక్కఁడు సేవా
పక్కికిఁ బరిపాలనకై
యొక్కఁడు నేమింపఁగఁబడిరొగి నల్వురిలోన్. 373

వ. అంత విజేతయగు 'ఖసీ' తనపెద్దకొడుకైన 'అబ్దుల్ మునాఫ్' అను నతనికి మక్కాపైఁ బెత్తనమిచ్చెను. మఱియు నతని సోదరుని

'అబ్దుల్‌దార్'ను 'కాబా' సేవయందు నూఁతగా నుంచుకొన నేమించెను. ఆ యానతిని 'అబుల్ మునాఫ్' ఆదరించెను గాని యాతని సంతతి వారానేమము పాటించరైరి. అంత నానాఁటికి 'కాబా' యర్చకత్వము ఖరియాద్వారమున 'హాషము' అనువాని పరమైనది. 374

కం. ఆ హాషము నిరువది యేం
డ్లే హర్యక్షంబు రీతి నేలిచనియెఁ ద
ద్దేహజునిఁ దల్లి పెంచఁగ
మోహమున మదీన వెడలిపోయెను వేడ్కన్. 375

వ. ఆ మక్కాపురాధికారము హాషము సోదరుఁడగు మతలబునకు లభించెనంతఁ గొంతకాలంబునకు హాషము పుత్త్రుడును, అద నానుకు మేనల్లుఁడును మదీనాలో నున్నట్లెఱింగి తోడ్కొనివచ్చి పెంచి పెద్దను జేసి మక్కాధికారము నొసంగి రతనిపేరు 'షేబా' అనియున్నను 'అబ్దుల్ మతలబ్' అని తనపినతండ్రి పేరనే యతడు పరగుచుండెను. 376

చం. అరబున నెన్నొమండలము లారయనున్నవిగాని యందులో
గరగరయున్ వివేకమును గౌరవమున్ గలవొండురెండు స
త్పురములు పూజ్యభావములు పొల్చును మక్కమదీన నాఁగఁ ద
ద్ధరణిరసూల్ మహమ్మదవతారమునొంది చరించెఁ గావునన్. 377

సీ. ఏ నాఁడు మక్కా మదీనాల కేతెంత్రు
సార్థవాహులు యాత్ర సలుపువారు
తురగ ఖరోష్ట్రాలతో వర్తకులు చాల
గడియించుచుందురే గడియఁగూడ
నివి జగతిని బవిత్రేద్ధతీర్థములగు
పట్టణంబులు ముస్లి మట్టహాస
భాసమాన మహాప్రభా సమేతంబులు
చూడఁజోద్యంబులా సోయగములు

తే. గీ. అందు కాబ మజ్సీదు సొంపారుచుండు
నిండువేడుక నలరారుచుండు నీ య
జాండ వర్తిత మానవజాతు లకును
గేంద్రమగుచోటు లివియె దేవేంద్రసభలు. 378

కం. ఆ యబ్దుల్ ముతలబునకు
శ్రీ యుతులు పదుగురు సుతులు చెలఁగిరి యందున్.
శ్రీ యబ్దుల్లాకామి
నన్ యువతికి శ్రీ రసూల్ మహమ్మదు పుట్టెన్. 379

వ. ఆమినా ఖురేషు యొక్క యత్యుత్తమవంశమునఁ బుట్టిన సతీ
తిలకము. 380

కం. అబ్దుల్లా వ్యాపారము
నబ్దంబులనుండి సేయుచంత మదీనా
కబ్దమొకటఁజని జ్వరతీ
వ్రాబ్ధినిబడి విడిచెనతఁడు ప్రాణములచటన్. 381

కం. చారిత్రక వంశంబులు
గౌరవమును బౌరుషంబుగలవై ప్రజలన్
గూరిమిమెయి నాపదలం
దారసి తోడ్పడుట కనువులర్పించుఁగదా ! 382

వ. అప్పటికాబాస్థితి యెట్లుండెననిన ఇస్మాయేలు సంతతి యున్నంతకాల మది ప్రపితామహ మయిన పూజాస్థలముగాఁ గొనియాడఁబడు చుండెను. తదనంతరమా సంతతియుఁ దచ్ఛిష్యులును నానాముఖముల నానాదేశములకు బుభుక్షాపనయార్థములేచిపోవ నారంభించిరి. అయ్యవసరమున కాబాతాళ్లు తమకు శుభకరములుఁ గార్యసిద్ధికి నాలవాలంబులుగను బరిగణించి తలయొకటాయి తీసికొనిపోయి యాయాచోట్లఁ బ్రతిష్ఠించి పూజింపుచుండిరి. అదిమొదలు విగ్రహార్చనమునకు శిలాప్రతిష్ఠాపనములు దేశమున వ్యాపించినవి. 383

కం. ఆ తెగలు కొన్ని మక్కా-
కేతెంచి వసించి కాబనిడిరా ప్రతిమల్
ప్రాఁతవి క్రొత్తవి వందలు
పూతములని పూజసేయమొదలిడి రపుడున్ 3૪4

వ. మహమ్మదు వారి యవతార కాలమునకు 'కాబా' మూఁడువందల యఱువది విగ్రహముల కాకరమై విరాజిల్లుచు నిత్యధూప నైవేద్యములతో మహావైభవములతో నొప్పారుచుండెను. 385

కం. ఎక్కడి యేకేశ్వర మత
మెక్కడి ప్రతిమార్చనంబు, హీనావని యం
దెక్కడి సాయుజ్యం బీ
ఫక్కి దురాచారములిల వ్యాపించె వెసన్. 386

మానవుఁడుండె దేవుఁడను మాటొకటుండె నిమిత్తమాత్రమై
యీ నిఖిలాత్మకంబయిన సృష్టిని మానవుఁ డూహచేసి తా
నైన ముముక్షుతన్ బడయనౌనది యీశ్వరుఁ డొక్కఁడన్న వి
జ్ఞానమునేర్చి యీమఱుఁగు గాననివారలు వ్యర్థులన్నిటన్. 377

# క థా ప్రా రం భ ము

చం. అరబు ఖురేషువంశము మహామహనీయతఁ జెందె వారి తేఁ
దరయ అబూమతాలబు మహమ్మదు వారి పితామహుండు; గ
ల్గిరి పదిమంది పుత్త్రికులు కీర్తితుఁ డాతనికిం గనిష్ఠుఁడై
పరగిన యబ్దులాకును దపఃఫలమై జనియించె శ్రీరసూల్. 388

వ. ఖురేషువంశ సముద్భూతయు "బనౌజ్ హరా" యనుతెగకు నెకి
మీఁడగు "దహుబా" యనువాని కనంగుఁగూఁతురు నగు "అమినా"
అనునామె నబ్దుల్లాకిచ్చి పెద్దపేరోలగంబున వేడుకమీఱ వివాహ మొన
రించి రంత నెలగడచినవెనుక అబ్దుల్లా పయనమై సార్థవాహులతోఁ
గలిసి వ్యాపారార్థము 'షాం' దేశప్రాంతముల కేతెంచె నచట కొలఁది
మాసములకే మదీనాచేరి జ్వరపీడితుఁడై స్వర్గమలంకరించెఁ దదనం
తరము రెండు మాసముల యెన్మిది దినములకు 389

సీ. అరబు దేశమునందు నతిరమణీయమై
రాజిల్లు మక్కాపురంబునందు
అయిదువందల డెబ్బ దగువత్సరము నిరు
వదితొమ్మిదాగష్టు వాసరమున
సోమవారపు నుషస్సున నబ్రహాం కాబ
దాడిసల్పిన నెలదాటువెనుక
నిరువది దినముల తరువాత శ్రీమహ
మ్మదువారు జన్మింప నదులుపొంగె

తే. గీ. దేవతలువచ్చికీర్తించి దివ్యగీత
వాద్యముల జోలపాడి నైవేద్యములను
హారతులనిచ్చికొల్చి వందారు లయిరి.
మానవోద్ధారకుండని మదులనెంచి 390

సీ. అజ్ఞాన తిమిర హృదంగణమ్ములయందు
విద్యాప్రదీపికల్ వెట్టునితఁడు
కఠినశిలావేదికలయందుఁ బ్రేమప్ర
వాహముల్ పాఱించి పరగు నితఁడు
ఘోరదురాచార కుధరంబులనునెల్లఁ
గులిశాకృతినిదాల్చి కూల్చునితఁడు
మృద్దారుశిలల నిర్మించికొల్చెడు మూర్ఖ
పథముభేదించు ప్రవక్తయితఁడు
గీ. సమరములు మాన్పునట్టి సంస్కర్తయితఁడు
విశ్వమానవోద్ధారక విభవుఁ డితఁడు
ప్రజలభ్రాతలఁజేసెడు ప్రభు వితండు
ఇద్ధమహామద్రసూలునా నెసఁగు నితఁడు. 391

సీ. అరబుల చీకటు లార్పివేసెడు మహా
మార్తాండమండల మండితుండు
ఆమినా అబ్దుల్ల యనుదంపతులకు మ
హమ్మద్రసూలువా రవతరించి
మానవుఁడే తపో మార్గాన నీశ్వరుఁ
డను రహస్యమెఱుంగు ననుచుఁ దెలిపి
నిజములో నిర్వాణ నీరంధ్రతేజంబు
తేజంబులకు మూలదీప్తి యనుచు

ఆ. గీ. లోకమునకుఁజూపి లోపముల్ పరిమార్చి
యూదు బౌద్ధ క్రైస్తవాది మత మ
తాంతరులకుఁగల్గు నజ్ఞాన ప్రతిమార్చ
నములమాన్పె వాస్తవమును దెల్పి. 392

సీ. పరిపూర్ణ విద్యాప్రపత్తి నాధ్యాత్మిక
జ్ఞానంబు నిజయోగ సాధనంబు
పరిపూర్ణసాంఘిక ప్రత్యగభిన్నత
మహనీయ సర్వసమానబుద్ధి
పరిపూర్ణ రాజకీయ రమాప్రవిష్టత
దాయభాగాది కాదాయఫక్కి
పరిపూర్ణ విస్ఫుట స్వాతంత్ర్యమును నాత్మ
గౌరవమ్మును మంచి పౌరుషమ్ము

తే. గీ. ముస్లిమను పేర నెలకొల్పి మూఁడుజగము
లందు సాటిలేదని చాటి నట్టి శ్రీ ర
సూల్ మహమ్మద్ ప్రవక్త విశుద్ధసూక్త
విదితమతకర్త నా జగద్వినుతుఁడయ్యె. 393

కం. ఏడవరోజున జోలలు
పాడుచు నుత్సవముచేసి పదుగురు విందుల్
గూడి కుడిచి రానందము
తోడ అబూమతలబు శిశుఁ దోడ్కొనివచ్చెన్. 394

వ. అంత వారిచుట్టములు హితబంధుసంఘాత మాబాలుని ముద్దాడి, పేరేమి పెట్టిరనిన 'మహమ్మద్' అనిచెప్పిన నతఁడు త్రిలోకకళ్యాణప్రదుం డగునని దివ్యమూర్తి యంశముల నుత్ప్రేక్షించి మన్నించిరి. 395

గీ. పాలుత్రావించెఁ దల్లి ఆమ్నిలలామ
సూబ్యదాస్యమబూలహబ్ చూచివిడిచె
బంధముక్తసూబ్యరసూలు పాలుగుడిపె
నిత్యకళ్యాణ మింటింట నెగడె నాఁడు. 396

వ. ఈ శుభవార్త నలుగడల వ్యాపించె. మఱియు 397

ఉ. ఎన్నొ విలాసవాసరము లెన్నొ వినూత్నవసంతగీత సం
ఛన్నసముత్సవంబులగు చక్కనివేళలు హాయిగూర్చు ; రా
గోన్నతమై రసాస్పద సముజ్జ్వలమై మధుమాసశోభితా
భిన్న పరంపరాకలిత విశ్రుతి కొండొకటుండు నందులోన్. 398

సీ. ఈప్రభాతంబులు నీమధుమాసాలు
నీ శుకపికశారికాళకుఁతి
కార్పాటములువధూ వ్యామోహలావణ్య
కల్యాణసమయ సంఘట్టనములు
ఏ రసవాహినీ వారదుర్వార సా
మ్రాజ్యంబు వంకకు వ్రాలుచుండు
నా మహామహిత ప్రభామంజుమంజుల
స్వర్గీయసమయ సంపాదనంబు

తే. గీ. లైన వేళలొకానొక యంతరమున
వచ్చును నయాచితంబుగా నచ్చెరువడ
మ్రాన్పడి నశింపనున్న తన్మానసముల
జీవితాశనుగల్పించుఁ జెన్నుగూర్చు. 399

గీ. అందులో నేఁడు నేడాదు లాదిగా యు
గాంతరంబులై పడి మహాకాలచక్ర
ములఁ బరిభ్రమణంబులై మోసులెత్తి
యున్న విన్నాణములకుఁ దా వుండఁబోదు 400

ఉ. రేలుపవళ్లు నీదినము రేపకడన్ జనుదెంచుఁగాత మం
చోలి నుషస్సుసంధ్యల సముజ్జ్వలతన్ దప మాచరించి, యీ
లీల పురాతనంబయి మలీమసమైన తమస్సువాసి తే
జోలసితంబులై వెలయు శోభలనందును నాఁడునాఁటికిన్. 401

మహమ్మదు

ఉ. భౌతికమౌ ప్రపంచకప్రభాతము నా రవిచంద్రతారక
వ్రాతము చేయథార్థమును బాడుచు నున్నవొ యేది, అబ్రహాం
నైతికగీతి నీశ్వరు ననంతుని రీతి నితాంతసుందర
ద్యోతకయూసుపు స్ఫురిత ధుర్యతఁ జెప్పక చెప్పుచున్నదో! 402

మ. జడవిభ్రాంత నిషాద మాంత్రిక మహాసంఘంబు దండాహతిన్
బడఁగొట్టంగల మూసపేసు నసువుల్ వాపోవ నర్పించి యే
కడ పాతంబును వల్లెవేసిరో మహాకళ్యాణ సంధానమై
పడయన్ దన్మహనీయహాయనము సంప్రాప్తించె నేఁడెంతయున్.403

కం. అవి నేఁడు శ్రీరసూలుని
యవిరళమహితావతారమం దుపయోగిం
పవలసినవిగా ఋజువై
నవి యింకేమున్నవి యనునయమునఁ బలుకన్ 404

వ. ఆనాఁటిరేయి 405

కం. ఆనౌషేర్వానుని సౌ
ధానఁ జతుర్దశక శిఖరతతిగూలెను ద
ద్ధ్వానములో శిఖిగుండము
లో నిప్పుల నీళ్లుగారె లుత్తతఁజెందన్. 406

వ. అంతేగాక 407

చం. అజమును రోము చైనిక నితాంతకృతాంత నిశా కవాట దు
ర్ధ్వజములు బ్రద్దలై గుడులువ్రాలఁగ గోపురకోటి వంగి త
త్ప్రజలకు గోచరంబుగ దవాగ్నులపొంతలు నాఱిపోయె నా
ఋజువున విగ్రహావళి దహించెను దుమ్మయిపోవఁ బూజలున్. 408

శా. దుర్వాదుల్ భవదోషదూషిత మహాదుర్వార పాపావిలుల్
అర్వాచీనపు దేవతావళులనే యర్చించు పూజారు లా
ఖర్వాఖర్వ నిషిద్ధ క్రైస్తవ జడాజ్ఞానోల్బణోగ్రుల్ మహా
గర్వాంధుల్ పడిపోయినారు తమదృఙ్మార్గంబు వక్రింపఁగన్. 409

శా. అల్లాయొక్కఁడు రెండుకా దనెడు విద్యాభానుబింబంబు రా
జిల్లెన్ సజ్జనకోటి వేవెలుఁగుభ్రాజిష్ణుత్వమన్ వేగు సం
ధిల్లెన్ దెల్వి ఘటిల్లెఁ దత్కళల సుద్దీపించు రాగాల సం
ఫుల్లంబయ్యె సరోజకాండము జగచ్ఛోభాయమానంబుగన్. 410

మ. పురుషోత్తంసుఁడు, ఆమినాసతికి నబ్దుల్లాకు జన్మించె బం
ధురతేజోజిత లోకబాంధవుఁడు విద్యుద్దీప్త నానాముఖ
స్ఫురదుత్పావన దివ్యభవ్యగుణ విశ్వోపాస్యుఁ డాదర్శ సం
భర సంక్రందన వీతిహోత్రుఁడు మహమ్మద్ముస్తఫాయయ్యెడన్. 411

గీ. పల్లెటూళ్లనుండి ప్రతియేడు పట్నాల
కేఁగుదెంత్రు దాదు లెవ్వరేని
బిడ్డనిచ్చి పెంచఁ బిలుతురే యని రోసి
యటుహలీమ శ్రీమహమ్మదుఁ గనె. 412

వ. హలీమాకా నాఁడెవరును బిలిచి బిడ్డనియ్యలేదు మహమ్మ దొక
యనాథబాలుఁడు. ఆమినా యిచ్చుటకుఁ జాల వగచెను. 414

చ. మహమ దనాథుఁ డీసుతుని మంజులగాత్రుని నీ హలీమకున్
సహజముగా నొసంగుటకుఁ జాలిన డబ్బు ఘటిల్లదింట రు
క్సహితుల నెవ్వ రాదరముగాఁ గననేర్తురటంచు నార్తయై
బహుళవిపత్తి నిచ్చెఁ దన ప్రాణపదంబని చెప్పి పొక్కుచున్. 414

గీ. ఆమినాయొద్దనుండి హలీమప్రేమఁ
బాలు గుడిపె దేశాచార పక్కి నంత
జానపదమున బుద్ధాల జాతితోడఁ
బెరుఁగఁ బనిచెను మహమదు విపినవీథి. 415

శా. బుద్ధూజాతి నితాంత వీరవిభవాభ్యుచ్ఛృతశాస్త్రార్థ సం
బద్ధంబైన విశాలభావముల నేర్పంజాలునం చెంచి త
ద్బుద్ధంబైన పథంబు నాగరకు లెంతో మంచిగా నెంతు రా
బుద్ధిన్ శ్రీమహమద్ రసూలు నటకున్ బుత్తెంచి రాసక్తిమై. 416

ఉ. జానపదంబునం దరబు జాతికిఁ దావలమైన యట్టి వి
జ్ఞానవిధంబు నేర్పఁబడుగావున నాఁటి బనీవుమీయులున్
బూని, దమమక్కాలోఁ బ్రభుతఁ బూనిన మానఁగలేదు వారి వి
న్నాణము కైసరాదులకెనాఁ దమపుత్త్రులఁ బంప నయ్యెడన్. 417

వ. ఇట్లు గ్రహించి హలీమా జగద్ధిత తేజోజితమార్తాండమండలుం డైన
శ్రీ మహమ్మదుఁ బ్రత్యగభిన్న మహా మహనీయ దివ్యావతారు
బుజ్జగించి ముద్దాడి యక్కానఁజేర్చి సమీపజనపదమునకుఁ గొంపోయి
గారవమేపారఁ బాలును నీరునుబోసి పెంచి పోషించి కంటికి ఱెప్ప
వోలె సంరక్షించుచు రెండేండ్లు గడచినవెనుకఁ దిరిగి యామినావద్దకు
మక్కావమై వచ్చి యొప్పగింప నుద్వేగించెను. కాని, 418

కం. శుచి తొలఁగి మశూచీ జ్వర
నిచయంబుల నిండి పురము నిర్భర బాధా
ప్రచలిత మగుచుండఁగ స
ద్వచనముల హలీమ వెంటఁ బంపె రసూలున్. 419

కం. దాది హలీమా గృహమునఁ
బాదంబు రసూలుమోపు పట్టునఁ బంటల్
కాదనక వృద్ధిఁజెందెఁ బ్ర
మోదంబు శుభంబు ధంబు మోసెత్తెఁ గడున్. 420

కం. అది మొదలు దివ్యులా జన
పదమున కేతెంచి పరమపావనుఁడు మహ
మ్మదు దటఁ బెరుఁగుచుండుట గని
ముదమును జెందుచును బాడి పోదురు సతమున్. 421

వ. దినదినప్రవర్ధమానుండైన మహమ్మదు. 422

సీ. అడుగు పెట్టినచోట నాణిముత్తెంబులు
గురిసినయట్లు సుందరతఁ గూర్చు
మాటలాడినచోట మణులు మాణిక్యాలు
నొలుకఁబోసినయట్టు లొలుకుచుండు
నవ్వునవ్వినచోటఁ బువ్వులు నెదఁజల్లి
వెన్నెలల్ విరిసిన విధముదోఁచు
నాటలాడినచోట నాదర్శభావాలు
లోలోఁ తుతీసిన లీలఁబొల్చు

గీ. ప్రకృతి నిత్యకళ్యాణంబు పచ్చతోర
ణములు నెగడినయట్టులే నాఁడుగూడ
భాగ్యము శుభంబు ప్రజల నేపారునట్లు
దనరె నాపల్లె శ్రీరసూలుని కతాన. 423

కం. ప్రతివారు శ్రీరసూలుని
ప్రతిమను బూజింప మ్రొక్కవచ్చిన నది సం
గతిగాదని తన ప్రకృతిని
గుతుకంబునఁ జెప్పఁ జెప్పకుండినరీతిన్. 424

ఆ. వె. ఆ సువర్ణ విగ్రహంబును ముద్దాడఁ
జూచిచూచి పల్లెసుదతులెల్ల
నిట్టిసుతునిఁగన్న యిల్లాలిపుణ్య మే
మనఁగవచ్చునంచు నభినుతింత్రు. 425

ఉ. చేలు వనాలు ఖర్జురపుఁజెట్లు లతావిసరంబు లందమౌ
పూలుశకుంత తండములు బోయపడంతు లౌనర్చుగాన వా
హ్యాళులు కేళికానిచయ మాసహజాద్భుతగీతలాస్య మై
తాళికకోటిఁజూచుచును దద్దయుమెచ్చు మహమ్మదాయెడన్. 426

ఉ. ఆడుచుఁబాడుచున్ సహజమైన విలాసములందు వేడ్కఁ బో
నాడక తోడివారి విడనాడక సొంపులునింపుమైత్రి వె
న్నాడుచుఁ జుట్టుపట్టులవనంబుల మెట్టుచువచ్చి దాదితో
నాడుచు నవ్వుచున్ నుడువు నాఁటికినాఁటికి సంతసింపుచున్. 427

కం. ఆరీతి దినములట సొం
పారఁగ నాపల్లెటూరివారలు ముదమున్
గారవ మేపారఁగ వం
దారులగుచు నుండిరతఁడు తమప్రభువనుచున్. 428

వ. ఇట్లుండ మహమ్మదువారికి నాఱవయేడు ముగియవచ్చునరికి హలీమాతిరిగి మక్కాకొనివచ్చి తల్లి యమీనా కాతని నొప్పగించిచనియె నంతఁ గొన్నాళ్లకు. 429

కం. మక్కానుండి మదీనా
కక్కఱమెయిఁ బయనమయ్యె నబ్దుల్లా యా
చక్కని సమాధియగుటను
గ్రక్కుననది చూచివచ్చు కడఁక నమీనా. 430

కం. అట నెలగడచిన వెనుకను
గటకటపడి లేచివచ్చెఁ గానల నబువా
కటకాన నమీనా క
క్కట మృత్యువురాఁగ నచట ఖననంబయ్యెన్. 431

ఉ. తల్లి యకాలమృత్యువునఁ దల్లడమొంది కడిందివేదనన్
భళ్ళున బ్రద్దలై యెడఁదభాండము నీరమునొల్కె నోయనం
గళ్ళ స్రవింప నీళులు నగంబులఁ జాఱెడు నేళ్ళలీల నా
చెల్లనిచోటనుండుటకుఁ జెల్లకవచ్చె మహమ్మదాయెడన్. 432

వ. ఆవిషమసమయంబున మాతయైె అం అమీన్ అనునామె మహమ్మదు
వారిని మక్కాచేర్చినంత 433

కం. అట అబ్దుల్ మతలబు నం
కటపడి మహమదును బౌత్రుగారవమున మి
క్కుటముగ నక్కునఁజేర్చి వి
కటములురాకుండఁ బెంచఁగలిగెను వేడ్కన్. 434

వ. అతఁడు. 435

చం. ఎనుబదిరెండువత్సరము లేఁగినమీఁదట స్వర్గభూమికిన్
జనియె మహమ్మదాతని నిజప్రతిపాదితగౌరవంబు పే
ర్మిని మఱవంగ నేరక నిమీలితనేత్రుఁడు నౌచు నేడ్చి తత్
ఖనన సమాధిచేయ నబుతాలబు తోడ్కొని పోయె నింటికిన్. 436

వ. అప్పుడు మహమ్మదువారి కెనిమిదేండ్లుండెను. 437

కం. ఆయబుతాల్లబు అబ్దు
ల్లాయను తనతండ్రి తమ్ముఁ డాతఁడు విజయా
ధ్యాయుఁడు సద్గుణగణవి
ద్యాయుతుఁడు ననంత విభవుఁ డరిభంజనుఁడున్. 438

వ. కాని అబ్దుల్ మతలబు నిర్యాణానంతరము బనీహాష వంశము ఉమీయులచే మిగుల బనీ బాధింపఁబడి వారికి లొంగిపోయెను. వారి యధికారపీఠము గూడ నన్యాక్రాంతమైనది. 439

కం. ఆ యబ్దుల్ మతలబునకు
శ్రీయుతులు ప్రసిద్ధగుణులు స్థిరులు జగజ్జే
గీయులు పదుగురు తనయులు;
ఆయబుతాలబు మహమదు నాదృతినోమెన్. 440

చం. ముదమున గారవించి తన పుత్త్రుల కన్నను మేటిగాఁగ నె
మ్మదిఁ దలపోసి పెంచె వగ మాన్చెను గంటికి ఱెప్పవోలె నా
సదమల సత్కళావిదుఁడు; చయ్యనఁ గద్వఁగ ద్వాదశాబ్దముల్
మొదలిడెఁ దాను గాపరిగఁ బోవఁగ మేఁకలవెంట వేడ్కతోన్. 441

ఉ. మేఁకల గుంపులున్ బొలము మేయుచుఁ గూయుచు సందడించు నా
లోకనమందు నాపశువులున్ దమనైజ సుఖాభిలాష చీ
కాకును జెందకుండఁగ వికాస విలాసము పెచ్చుపెట్టు నా
ప్రాకట జీవవృత్తియు స్వభావ మనోహరమంచు నెంచెడున్. 442

కం. రొప్పెట్టెల వితిచియు నోటన్
బెట్టు వికావికలుగాఁగ పెడలెడు వానిన్
గొట్టును నేకత్వములో
గుట్టును గనుఁగొన్న పెద్దకోవిదు కరణిన్. 443

ఉ. ఎండినబీళ్ల నాయరబు బెండల మేఁకలఁ గాయుచుండ, మా
ర్తాండుని చుట్టు మేఘవిసరంబు రయంబుగ గూళ్లుకట్టి భూ
మండల మండలాధిపుఁడు మాన్యుఁడు మానవలోకరక్షకుం
డొండె రసూల్ మహమ్మ దనుచుండెననన్ వినిపించె గర్జనల్. 444

ఉ. ఎట్లు గ్రహించినాఁడ వితఁడే కడసారి ప్రవక్త యీ రసూ
లెట్లు త్వదీయ పూజిత మదీప్సిత సిద్ధికిఁ దావలంబుగాఁ
బెట్టుకొనంగ నేర్చితివి పే రురమందుఁ గరాలుచేర్చి నీ
విట్టులు మంచు కైవడిని నేటికి నీరయిపోతివో యనన్. 445

వ. అది విని పులకిత గాత్రుఁడైన బహీరా హర్షించి. 446

చం. ఇతఁడు రసూ ల్మహమ్మద యహీనగుణాఢ్యుఁడు విశ్వమూర్తి సం
గతి మతిఁగన్న మానవులకన్న నతీతుఁడు సత్ప్రవక్త యు
ద్ధతుల నడంచి యీశ్వరుని దారికవాటము విప్పుతేఁడు ప
ర్వతములు చెట్లు నేలఁ దలవంచెను జూడఁగలేదె నావుడున్. 447

కం. వినివిని ప్రజలట హర్షం
బున వందారులయి లేచిపోయిరి కాలం
బును నీశ్వరుని మహమ్మదుఁ
గొనియాడుచుఁ బుణ్యమనుచుఁ గోర్కెఁ ఫలింపన్. 448

వ. శ్రీ మహమ్మద్ వారికి ద్వాదశవర్షములు వెడలిన వెనుకఁ బెదతండ్రి యగు అబూముతాల్లిబు వర్తకమునకై యితర వణిగ్వరులతో సిరియా దేశమునకుఁ గొనిపోయెను. రసూలు దారిలోఁ బెక్కు వింతలు గాంచెను. 449

100, 101 పేజీలలోగల 445 నుండి 448 వఱకు గల పద్యములు 106 వ పుట చివరనున్న 480 సంఖ్య గల పద్యముల తరువాత చదువ వలయును.

### మోసే చరిత్రము

ఉ. గుట్టలు మెట్టలున్ గలుగు కొండలమధ్య సినాయిహోరెబన్
మిట్టలు రెండు గానఁబడె మేరువులన్ శిఖరంబులెత్తి, యా
చుట్టును మంచెనెక్కి కనుచుండు కృషీవలులట్లు ; వానికిన్
బెట్టిరి వందనంబు లతివిహ్వలభక్తి వణిక్సమాజముల్. 451

ఉ. ఏమి కతాన నావణిజు లీగతి సాగిలి మ్రొక్కుచున్న వా
రీ మహనీయసుందర మహీధర పంక్తికిఁ జిత్రమయ్యె నం
చా మహమద్ రసూ లడుగునంత నొకానొక వృద్ధుఁ డిట్లనున్
వామపథంబునన్ గలుగు పర్వత పంక్తులఁ జూడుమయ్యెడన్. 452

తే. గీ. ఉన్నతంబగు శిఖరంబు నూర్ధ్వముఖము
పైకిఁబెట్టి తపోదృష్టిఁ బరగునట్టి
తపసి చందాన నలరారు ధరణి ధరమె
సుమ్ము సీనాయి యనుపేర శోభగాంచు. 453

శా. మోసే యన్న మహానుభావుఁడు జగత్పూజ్యుండు, విజ్ఞాన వి
ద్యా సౌలభ్య తపస్సమాధిని నిధిధ్యాసంబు గావించి యెం
తే సర్వేశ్వరు నగ్నిరూపమున వీక్షించెన్ సినాయీగిరిన్
ధీసంధిల్లఁగ రత్నదీప కళికాదృశ్యంబు వాటింపఁగన్. 454

ఉ. ఆగిరి దివ్యనవ్య విశిఖాకృతి ధూమ్రవినీల నీరదా
భ్యాగమ చంచలాద్భుత సమావృతమై చలియించె దిక్కులున్
దోఁగె ఖగోళమంతయును ద్రోవలు దప్పెను మింటమబ్బులన్
దాఁగి వచించె నీశ్వరుఁడు ధర్మపదంబును మోసె కేర్పడన్. 455

చ. పిడుగులు రాలినట్లు రణభేరులుమ్రోయు విధాన నిప్పులన్
వడి.వడి బ్రద్దలైన నగపంక్తులకై వడి నీశ్వరుండు దా
నుడివె శరణ్యమే నొకఁ డనూనమహామహిమ స్వరూపినై
పుడమిఁ జరాచరంబులను బ్రోచెద నేనె యుపాస్య మయ్యెదన్. 456

కం. అది విని, యెదను మహమ్మదు
పదపడి యోజించి పరమపావనమగు తె
న్నిది యని ప్రతిమార్చన, బలి
మొదలగు పాపములు దోషములుగ నెంచెంగెన్. 457

సమూద్ జాతి

మ. ఒకనాఁడా వణిజప్రకాండము మహోద్యోగంబునన్ జేసి యు
ష్ట్రకదంబంబుల "అల్ హజా" రనెడు తత్ప్రాంతంబు దాటింపఁగా
వికలత్వంబు భయంబు నందుచును బల్వేగంబ పోనిచ్చె నా
పక; తత్కారణమున్ మహమ్మదును దద్వర్గంబుఁ బ్రశ్నింపఁగన్ 458

వ. అందొకఁడు 459

చ. ఇది సమయంబుగాదు వచియింపఁగ రాదు త్వదీయప్రశ్న కి
య్యది భయదంబు సంక్షుభితమైన యుదంతము దానిఁ జూడు మ
య్యది గుహ; తద్గుహాముఖమునందుఁ గవాటముమూసియున్న ద
య్యది గనుమా కథార్థము యథార్థముగా వివరింతు నావలన్. 460

కం. అని యా నిమ్నతలంబును
గనుసన్నల దాఁటిపోయెఁ గడురయమున నా
వణిజచయం బశ నార్థం
బునకై బసచేసి యొక్క మూఁకగఁ గూడెన్. 461

తే. గీ. అంత సూర్యుండు నపరాద్రి కరిగెఁ గటికి
చీకటినెలంత నల్లని చీరఁగట్టి
వచ్చె నొయ్యారమొప్ప, దిగ్భ్రాంతి గొలుపఁ
జికురములఁ బువ్వులట్లు తారకలు దనరె. 462

తే. గీ. అప్పు డగ్నిని రగిలించి, యా ప్రశాంత
సమయమున హాయిగావీచు శ్వసనమున నె
డారిమధ్యఁ గూర్చున్న బిడారునాయ
కుఁడు మహమ్మదునకుఁ జెప్పె గుహను గూర్చి. 463

ఉ. ఓ మహనీయమూర్తి! వినుమో సుగుణాన్విత లోకవర్తి! వి
ద్యా మహితప్రకీర్తి! సముదంచిత పాపవివర్తి! యార్త ర
క్షా! మహమద్ రసూల్ గుహను గాంచితిగాదె పురాణ కాలమం
దా మహిసాముదన్న యొక యద్భుతజాతి వసించు నెంతయున్. 464

ఉ. వారు మదాంధులై పరమపావన ధర్మపథంబుఁ బాసి దు
ర్వార వికార బాహుబల పాటవమున్ బచరించి యన్యులన్
నీరసులన్ దృణాకృతి గణించి నిరీశ్వరులై వృథా తిర
స్కారము, జీవహింస వ్యభిచారములుం బొనరింతు రుగ్రతన్. 465

వ. అంత. 466

తే. గీ. స్వాలె యను యోగివచ్చి విచారమంది
తగదు మీకిట్టి క్రౌర్యంబు తగదు తగ ద
టంచు వచియించె నీశ్వరుఁ డన్నియెడలఁ
గలఁడు శిక్షించు పాపముల్ తలఁపవలదు. 467

తే. గీ. అనిన సామూదుజాతి పక్కున నవ్వి
యీశ్వరుండేమి శిక్షించు నేమి పాప
ములను నవిగలవె ప్రపంచమున నరుండు
స్వేచ్ఛగా జీవనంబెల్లొ నేయవలయు. 468

తే. గీ. అని నిరీశ్వరవాదంబు నందుఁ గలుగు
యుక్తు లెన్నిటినో చెప్పి యూరకొనక
స్వాలె! నీ యీశ్వరుండు నిజంబె యైనఁ
జూపు మొక్క మహత్త్వమీ మాపుతేపు. 469

వ. అది. 470

తే. గీ. నిందు చూలుండు నుష్ట్రమీ కొండనుండి
వచ్చునెడ మేము నీదు నీశ్వరుని నిన్ను
నమ్మెదమటంచు బాసాడ నగమునుండి
యొంటె రప్పించె స్వాలె వెన్వెంటనపుడు. 471

తే. గీ. కాని యాజాతి క్రౌర్యంబు మానలేదు
సంయమిమహత్త్వగరిమ నీశ్వరుని మహిమ
నమ్మలేదు వారల ప్రమాణమ్ము పైని
నడువలేదు లొట్టెనుజంపి వెడలినారు. 472

చ. విలవిలఁ దన్నుకొంచుఁ గడువేదనపాలయి చచ్చె నుష్ట్రమా
ఖిలు లదిగాంచి నవ్వుచును గర్వమణంగెను నీకుస్వాలెకున్
గెలువఁగలారె మమ్ము ధరణింగల మాంత్రికు లెవ్వరైన నం
చలరుచుఁ గేలిచేసిరి దురంత విమోహము తమ్ముఁ గ్రమ్మఁగన్. 473

వ. అంత. 474

ఉ. ఆకస మగ్నినిన్ గురిసె, నంబుధు లింకె లయాంతవేళ పె
న్జీకటిఁ గ్రమ్మినట్టులు నిశీథము దిక్కుల నావరించె స్వ
ర్లోకమునుండి భీషణ నిరుద్ధ మహారవ మేగుదెంచి చీ
కా కొనరించె సాముదుల గర్వ మణంచె గతాసులై చనన్. 475

కం. ఆది మొద లేజీవియు నిం
దుదయింపఁగ నేరదచట నుండిన మరణం
బొదవును బాంధులు భీతిలి
యెదఁ గుందుచు దాఁటిపోదురీ మార్గంబున్. 476

కం. అని యిటులు చరిత్రాత్మక
మును పౌరాణికములైన మునుపటిగాధల్
వినుచు వణిక్సంఘము త్రో
వను జనియె మహమ్మదపుడు బసరాపురికిన్. 477

చ. అచట "బహీర" క్రైస్తవ మతానుసరుండొక యోగి చూచి మున్
బ్రచుర మొనర్చియున్న తన బైబిలు దీసి ప్రవక్త యీ మహా
శుచి శుభగాత్రుఁడే యనుచు శోధనఁజేసి రసూలు మ్రొక్కి, త
ద్రచనలఁ బోల్చి పిల్చి ప్రమదంబున నర్ఘ్యము పాద్యమిచ్చుచున్. 478

ఆ. వె. ఓ మహానుభావ! యో మహమ్మద్రసూల్!
ఓ ప్రవక్త! నీవ యుర్వినెల్ల
నుద్ధరింప వచ్చియున్నావు నీతోఁ బ్ర
వక్తృ పదము ముగియవలసి యుండె. 479

ఆ. వె. అనుచు సంవిధానమును జేసి కీర్తించి
యీశ్వరుని గుఱించి సృష్టిఁ గూర్చి
తెలిసికొనియెఁ బెక్కుతెలియని సంగతుల్
వనధిఁ బొగడి మణులు వడసినట్లు. 480

ఉ. ఆ మహమద్ రసూలును బ్రయాణములోఁ గనుఁగొన్న వింతలున్
భూమిని బుట్టు మానవుల బుద్ధులు వారి నిరీశ్వరత్వ వి
ద్యా మదగర్వ సంఘటిత దర్ప విధానము లంత మందు నా
పామరులొందు బాధలు బ్రపాతములున్ వచియించె నెంతయున్. 481

ఉ. ఎట్లు గ్రహించినాఁడ విఁతఁడే కడసారి ప్రవక్త యీ రసూ
లెట్లు త్విదీయ పూజిత మదీప్సిత సిద్ధికిఁ దావలంబుగాఁ
బెట్టుకొనంగ నేర్చితివి పే రురమందుఁ గరాలుచేర్చి నీ
విట్టులు మంచు కైవడిని నేటికి నీరయిపోతివో యనన్. 480 a

వ. అది విని పులకిత గాత్రుఁడైన బహీరా హర్షించి. 480 b

చ. ఇతఁడు రసూ ల్మహమ్మద యహీనగుణాఢ్యుఁడు విశ్వమూర్తి సం
గతి మతిఁగన్న మానవులకన్న నతీతుఁడు సత్ప్రివక్త యు
ద్ధతుల నడంచి యీశ్వరుని దారికవాటము విప్పువాఁడు ప
ర్వతములు చెట్లు నేలఁ దలవంచెను జూడఁగలేదె నావుకున్. 480 c

కం. వినివిని ప్రజలట హర్షం
బున వందారులయి లేచిపోయిరి కాలం
బును నీశ్వరుని మహమ్మదుఁ
గొనియాడుచుఁ బుణ్యమనుచుఁ గోర్కెఫలింపన్. 480 d

యధ్యాత్మ విద్యల కాకరంబగు మహా
జ్ఞానశక్తిని దపశ్శక్తిఁ బడసి

గీ. ఆ బనీహాషమను నన్వయాం బునిధికి
నమృత కరులయి బోధకాధ్యాపకులుగ
నుండి మక్కాపురంబున నోలగములఁ
బ్రభువులై యుండి రారసూల్ వంశభవులు. 484

శా. మక్కాపట్న మరబ్బు దేశరమకున్ మాంగల్య మాణిక్య స
త్పుక్కిన్ బొల్చుచు వీరులన్ గలిగి విభ్రాజత్కళానైపుణిన్
ధిక్కారించు జగత్త్రయంబును బలాధిక్యంబునంజేసి యే
లెక్కన్ జేయదు సాటిదేశ నృపులన్ లీలన్ విజృంభించుచున్. 485

కం. అందు " ఖురేషు " ను " బేణిల "
నందగు నిరుతెగలు గలిగి నానావిధ సం
క్రందనముల నొనరించుచు
మందుచు నెద శాంతిమాని మనుచుం డ్రెపుడున్. 486

తే. గీ. ఆవివాదంబులందు మహమ్మదేదొ
తెగకుఁ జెంది రణావనిఁ దెంపరివలె
బాణ తూణీరములతోడ బయలుదేఱి
పోరిలోఁ బాల్గొనును మహావీరుఁడగుచు. 487

ఉ. ఘోరుభయంకర ప్రళయభూరి విషానల మృత్యురూప సం
స్కారము మారణోన్ముఖ వికంపిత శూలగదాస్త్ర శస్త్ర సం
చారము రక్తసిక్త రిపుసంకుల కంఠ విలుంఠనోగ్ర దు
ర్వారము దీర్ఘదుఃఖ పరివారము ఘోరమహాంధకారమున్. 488

తే. గీ. తెగిన మొండెంబు లొకమూల నెగసియాడ
నార్తనాదంబు లొకవంక నతిశయింప
నెత్తుటేఱులు నొకప్రక్క నింగిముట్ట.
రణము కోలాహలంబుగాఁ బ్రబలుచుండె. 489

తే. గీ. ఆవధా విధానంబు మహాహవంబు
ఘోర హింసామయంబు సంహార కార
ణంబునగు దీనితత్త్వ మనంత దుఃఖ
మిళితమని యెంచి పర్జించి తెలివిగాంచి 490

ఉ. ఆహవమందు బంధువుల నాప్తులఁ బౌరులఁజంపి రక్త సి
క్తా వృతమైన కూడు దినుకంటె నిజంబుగఁ గాననంబులన్
గోవుల మేఁకలన్గొని యకుంఠిత తత్త్వపరిశ్రమంబునన్
జీవముఁ బుచ్చుటే కరము శ్రేయమటంచు మహమ్మదావలన్. 491

తే. గీ. మేఁకలనుగొని కానలమేపు కొఱకు
వెంటఁగొనిపోయె ; సూర్యునివేడిమిఁ గడుఁ
గాలినట్టి యెడారి సైకతము వలన
నగ్నిగుండమై తోఁచె నజాండమెల్ల. 492

కం. అటు నిప్పుగురియు చోటులఁ
గటకట ! జలకణములైనఁ గలుగని యెడలన్
అటునిటు తిరుగాడుచు మి
క్కుటమగు శ్రమమొంది మేషకులమును మేపున్. 493

చ. కపటులు దుష్ట మానవులకంటె మృగార్భక పంక్తి యెంతో ని
ష్కపట విశుద్ధమైత్రిని నెసంగును గావునఁ బట్టణంబులన్
జపల విలోచనల్ పొలుచు సౌధములన్ విడనాడి హాయిగాఁ
దపసులు సాధకుల్ వనవితానములన్ వసియింప మేలగున్. 494

కం. అని తన మనమున ననుకొని
జనములు లేనట్టి చోట్లఁజని యీ సృష్టిన్
గనుగొని రమణీయ మహా
ఘనపరిణామముల దెసనుగని ముద మొందున్. 495

ఆ. వె. ఇట్టులుండ హితులు నెఱిఁగినవారు మ
హమ్మదేదొ హృదయమందు గొప్ప
మార్పుఁజెంది మేటి మహనీయుఁడై నాఁడ
టంచు గౌరవింతు రన్నియెడల 496

వ. అపుడు వార అల్ అమీర్ అనుపేర సత్యావతారమని యాతనిఁ
బేర్కొనుచుండిరి. 497

చ. ఇరువది యైదువత్సరము లీగతి నేఁగఁగ నాఁడు నాఁటికిన్
బెరిఁగిన గౌరవంబునకుఁ బేరు ప్రతిష్ఠల కీడు జోడుగాఁ
బరగు "ఖతీజ" నాఁగ ధనవంత కులీన సుశీల యాతనిన్
గరిమ వివాహమాడఁ జెలికత్తెను బంపెను రాయబారిగా. 498

వ. ఇట్లు రాయబారిగా వెడలిన 'నఫీసా' మహమ్మదువారి నర్థించె. 499

సీ. నీల నీరదముల నెనయు కుంతలములు
ధవళాబ్జరేఖలై దనరు కనులు
పొడవైన బాహువుల్ నిడుపైన నాసిక
వెడఁదవక్షంబు శ్రీలిడెడు శ్రుతులు
విండ్లఁ బోలు బొమలు విపుల లలాటంబు
మల్లె మొగ్గలవంటి పళ్లవరుస
అంత పొడవుగాక యంత పొట్టియుఁగాని
రమణీయ దివ్యవిగ్రహము గలిగి

ఆ. వె. యంగసౌష్ఠవంబు నత్యంత సౌందర్య
పాటవంబుఁ గలిగి పరమపురుష
లక్ష్య లక్షణముల లావణ్యరాశియై
యలరుచుండె శ్రీ మహమ్మదపుడు. 500

వ. ఇట్లు లొక్కనాఁటి సంధ్యాసమయంబున నేకాంతవాసియై గృహ
ప్రాంతోద్యానవేదికాసీనుండై యున్న యాతం డామెగని. 501

ఉ. ఎవ్వతెవీవు, రాతిరిని నేటికి వచ్చితి వేకతంబునన్
మవ్వపుఁ గామినీమణుల మార్గము గాదిది సందుగొందులన్
నివ్వెఱపాటుమాని యిట నిల్చితివేటికి వెళ్లిపొమ్మ లే
జవ్వని మమ్ముబోటి జడజన్మలతోఁ బనియేమి చెప్పుమీ ! 502

తే. గీ. అనిన నాలేమనవ్వి నీవన్నమాట
దెలిసె స్త్రీలు రావలదని తెలుపు పటము
గట్టినాఁడవే మేమురానట్టి చోటు
గలదె మానవులెల్ల నొక్కటియెగాదె. 503

వ. అయినను. 504

కం. నీవడిగితి విటు కావున
నా వచ్చినపని వచింతు నతగుణమతి! నా
నావిధ వాదంబులతోఁ
బోవిడువకు శుభమునీకుఁ బొరయునుగంచే! 505

వ. అని వచించు వెలఁది వాక్యంబుల కచ్చెరువడి మహమ్మదువారు హర్షించి సరేయని యాకర్ణింప నంగీకరింప "నఫీసా" మిక్కిలి చమత్కార వచన రచనా కలాకలాపయై. 506

ఉ. ఓ సుకుమార! మారతులితోజ్జ్వల చారుశరీర! నేను నీ
దాసిని రాయబారిని ముదంబున నానుడు లాలకించు వి
శ్వాసము గల్గెనేని వరవర్ణినియోర్తు వచించు వాక్యముల్
దోసిలియొగ్గి చెప్పెదను దోసముగామది నెంచకుండినన్. 507

ఉ. ఆ రమణీలలామ సుగుణాన్విత యోగ్యతచేఁ బ్రహూత వి
ద్యారమచేత నెంతయు ముదావహయై విలసిల్లు నామె నీ
దారనుగా గ్రహించుట కుదారమతిన్ ననుఁబంపె జ్ఞాన వి
స్తారుఁడవైన నీయెదుట దాఁచక చెప్పితి నాయుదంతమున్. 508

ఉ. నీవు మహానుభావుఁడవు నీపదపద్మము లానుచోటులున్
బావనమౌను నీవు భవబంధముఁ బాపఁగఁ బుట్టినావు, నీ
సేవయె మోక్షదాయకము జీవులకెల్ల నటంచుమా ఖతీ
జావిదుషీలలామ మనసార వచించె మహమ్మదున్ నినున్. 509

కం. అనఁగ " ఖతీజా " నామం
బును విని నివ్వెఱఁగుఁజెంది బొమముడి వీడన్
వనితా ! యెచట ఖతీజా
మణి నేనెచట నిఱుపేద మానిసిఁగానే! 510

వ. అని రసూలు వచింపఁ బదంపడి " నఫీసా " నీవిందు కియ్యకొను
మని చెప్పి వెడలెనంత. 511

చ. అతి విభవంబుతోఁ బరిణయంబు ఖతీజ రసూలు లిర్వురన్
గుతుక మెలర్ప బంధువులు కోవిదులున్ బొనరించి రా మహో
న్నత సమయంబునన్ బరిజనంబులు పేదల కెన్నొ దానముల్
స్తుతమతి నిచ్చినారు దివిజుల్ వినుతింప జగంబు మెచ్చఁగన్. 512

మక్కా

మ. ఇబరాహీము ప్రవక్త ధీగుణ విశేషేద్ధుండు కట్టించె నా
రబు మక్కాపురి " కాబ " నాఁ బరగు విభ్రాజన్మహాగారమున్
నిబరీస ప్రతిమార్చ నాలయముగా నిర్ధారణన్ జేసి త
త్కబరీ చామరముల్ ఘటింతురు వధూ కళ్యాణ కార్యంబులన్. 513

చ. అది పునరుద్ధరింపఁగ మహామహులైన సమస్త పౌరులున్
మొదలిడి రా కొటారులను మోప శిలాప్రచయంబు శ్రీ మహ
మ్మదొక సహాయకారిగ, నమర్చిరి తద్గతిఁ బంచుకొన్న నా
సదనము స్వర్గధామమనఁ జాలిన కైవడిఁ బొల్చె నాయెడన్. 514

సీ. చేవలు చెడిపోయి శిథిలమై రాలెడు
గోడల పైకప్పు వీడిపోవ
ద్వారాల కమ్మల దట్టంబు జాటి గ
వాక్షంబులకుఁ బట్టు వదలిపోవ
రాసిన సున్నంబు రాణింపకుండ వి
కావికలై నల్లనై వెలార్చ
మిట్ట పల్లంబులు చుట్టును బీభత్స
ముగఁ దోఁచి సొగసు వాపోవుచుండఁ

గీ. బ్రణుతి గన్న మక్కాను "కాబా" మసీదు
వన్నె వాసియుఁ బాసి ప్రపత్తి రోసి
గాసి విగ్రహారాధకాగార మనఁగ
నొప్పుచుండె ముప్పులు గప్పు నప్పురాన. 515

గీ. అంద షూదనుఖాయి స్రక్చందనాది
కముల నలరారు నదియు స్వర్గంబునుండి
నేల కేతెంచె నంచుఁ బేరోలగములఁ
జెప్పికొనియెద రూరూరఁ జిత్రముగను. 516

చం. అది యెవరెత్తి గోడపయికంటను బెట్టుదురో తదీయ సం
పద గడియింతురో యనునెపంబునఁ బోరు ఘటిల్లె శ్రీ మహ
మ్మదు విని మంచిబట్ట నొక మాద్కిని ఖాతికిఁ జుట్టుచుట్టి యా
పదుగురు పట్టుకొండనుచుఁ బంచెను గోవిదులెల్ల మెచ్చఁగన్. 517

చం. వణిజులు సార్థవాహులును వారువపంక్తి ఖరోష్ట్రకోటిఁ దో
డ్కొని నగరాలవెంట సరుకుల్ తెగనమ్ముచుఁ బోయి స్వర్ణమున్
ధనము దినారటంకములఁ దద్దయుఁదేఁగ రసూలు వారితోఁ
జని నిజజీవన ప్రకృతిసాగఁ బ్రయత్నముచేసె నెంతయున్. 518

చం. అటఁ జనికాంచు తైర్థిక సుమాంజలులా ప్రతిమార్చనంబు లు
త్కట మతవాదముల్ బలులు తర్పణముల్ మధుపానముల్ వచ
స్స్ఫుట నటనావిలాసములు చొప్పడునైతిక బాహ్యవర్తనల్
కటకములందు నిండెనవి కాదను వారలులేక యెంతయున్. 519

వ. ఆ పరిస్థితులలో శ్రీ మహమ్మదువారికి. 520

ఉ. బాల్యమునందు విద్యయొక పాఠము నైనను నేర్వకుంట, సా
కల్యము గూర్చుయోగమెది గల్గఁగలేదు ; పితామహుండు వా
త్సల్యము మీఱఁబెంచి యబుతాల్లబు కిచ్చెనుగాని నీతి సౌ
శీల్యములే ప్రధానమని చెప్పఁగలే దొక యక్కరంబునున్. 521

అలీ

ఉ. కాటక మేఁగుదెంచెఁ గుతుకంబులుడిందె ; జనానుషంగ శృం
గాటకముల్ ప్రలాప పరికంపితమై యెసలారె ; నిండె నా
రాటము లా మహాప్రళయరావములందు దరిద్రతాబ్ద మా
ర్భాటము సేసె నాఁ బ్రజకుఁ గ్రమ్మెఁగ నుంగవ దుఃఖబాష్పముల్. 522

సీ. చేరెఁడు గింజలు చేకూఱు తెరువు ల
భించక జనులు కంపించినారు
చిటుకునఁ జినుకు లొక్కటియైన రాలని
వానకారులఁ దూలి బడలినారు
ఏఱులు చెఱువులు నెండిపోవఁ బిపాస
వేగుచు నిండుల దాఁగినారు
వేడిగాడ్పులు వీవ విహ్వాలమతి వీగి
నదులందుఁ దిన్నెల వెదకినారు.

గీ. కోసి జంతువర్గము తినివేసినారు
కినిసి చెట్ల చేమలఁ బెల్లగించినారు
నరులు నరులను దినివేయు కఱవువచ్చెఁ
బదియు రెండేండ్లపట్టు బీభత్సముగను. 523

కం. ప్రజలెల్లఁ దిండి దొరకక
గిజగిజ లాడుచుఁ గుటుంబ కృత్యంబులకున్
గజిబిజి నొందుచుఁ గుమిలిరి
స్వజనంబుల గోడుఁజూచి వగచుచు మిగులన్ 524

కం. పదుగురు పిల్లలు జవసం
పదగలవారలు ప్రతాపవంతులు సుగుణా
స్పదు లబుతాలబునకు ; నా
పద దారిద్ర్యంబు కఱవు వచ్చుటఁ గలిగెన్. 525

కం. అదివిని చింతిలుచు మహ
మ్మదతనిఁ దనకడకుఁ బిలిచి మన్ననతో సం
పదఁగూర్చి "అలీ" తనతో
సదనములో నుండఁ బనిచె సహవాసియుగన్. 526

కం. అదిగాక పేదప్రజలకు
సదనంబుననున్న ధనము సతిని ఖతీజా
సుదతిని నొప్పించి గుణా
స్పదులకు దానంబుఁజేసె సంతస మలరన్. 527

ఉ. ఆ సమయంబునన్ జయదు నానొక బానిస యా ఖతీజకున్
దాసుఁడుగా వసింప నిది తండ్రి యెటింగి రసూలు మ్రొక్కి, యో
భాసురతేజ ! యీ జయదుబాలుఁడు నాసుతుఁడయ్య యీయెడన్
మోసిన భక్తివర్తిలెఁ బ్రమోదముతో నుడిగంబు సేయుచున్. 528

వ. నేఁడు వీనిని ' 529

ఉ. నీకడఁ జూచినాఁడఁగడు నిర్భర తేజుఁడవీవు ; నీవు నీ
లోకులఁ దప్పఁబుట్టితివి లోకము నిన్ను గ్రహింపలేదు నా
నాకలుషాపహంబునున నంత మహామహిమంబు దివ్యమ
స్తోకము నీ పదంబు గుణశోభిత ! విశ్రుత ! లోకవందితా ! 530

కం. అనుచును నెన్నో వరహా
లను దెచ్చియుఁ గ్రుమ్మరించి, లాలన జయదున్
గొనిపోవఁ జూచె నాతని
జనకుఁడు తన కన్నకడుపు సలసల పొంగన్. 531

కం. అదిగని రసూలు కృపయును
ముదమును రేకెత్త విత్తమును ముట్టక జ
య్యదును విముక్తునిఁ జేసియుఁ
బదయని నెలవిచ్చెఁ దండ్రి పంపునఁ జనఁగన్. 532

చ. జయదు మహాప్రవీణుఁడు ప్రశస్త గుణుండు నిజానురాగ సం
చయుఁడు రసూలు మ్రొక్కితని చక్కని నిల్చుచుఁ బల్కెనిట్లు మీ
ప్రియమును బాసి యీ జనకు వెంటను బోవఁగ నేర్తునే సదా
భయమును భక్తియున్ గలిగి వారక మీకడఁ గొల్వఁగోరెదన్. 533

కం. జనకుఁడవైనను బ్రభువై
నను నీవే నిన్నుమించినది గలదే నా
దినములు మీతోఁ బుచ్చుటె
ఘనమని భావింతు జననిఁ గాంచుట కంటెన్. 534

కందార్థము :

అని నిలిచె మహమ్మదు వ
ద్దను జయదు సుతుండు నాఁగఁ దద్దయుఁ బ్రేమన్
గనుచు రసూల్ తన మేన
త్తను బిలుచుచు నామె సుతను దయతో నిడి జై
దునకు వివాహము సేయఁగ
వినిపించెను నామె యట్లు వెసఁగావించెన్. 535

ఉ. బానిస నీగ్రో జాతిఁగడ వంగడమందు జనించినట్టి వి
ద్యానయ హీనుఁడౌ జయదు నారసి సోదరిఁబెండ్లి చేసి నా
నానవ సంప్రదాయకరణంబు లొనర్చి మనుష్య లొక్కచే
గాని విభేదముల్ తెగలు గల్గవటంచు రసూలు చాటెఁదాన్. 536

వ. శ్రీ మహమద్ రసూలు వారికి. 537

కం. నలువురు సుత లిరు కొమరుల్
గలిగిరి సుతులపుడె మృతిని గాంచిరి దుహితల్
నలువురిలోఁ గడ కూఁతురు
వెలసెను "ఫతిమా" వధూటి" విశ్వము పొగడన్. 538

కం. ఆమె అలీయిల్లాలు మ
హామహనీయ ప్రభావయై శౌచములన్
భామల తలమానికమై
వేమఱు పూజింపఁ బడియె విబుధులు మెచ్చన్. 539

గీ. ఆ ఫతీమాకుఁ బుత్త్రులు హసను హుసను
లిరువురు రసూలు దామనోహరులు గాఁగఁ
బెంచె వారిని భుజముల నుంచికొనుచు
వారిదౌ భాగ్యమెన్న నెవ్వారితరము ? 540

హిరా

చం. ప్రజలు ప్రపంచవాంఛలనుబట్టి వికావికలై చరించుచున్
గజిబిజినొంది వ్యర్థములఁ గాసిలిపోదురెగాని ముక్తికిన్
ఋజుపదమేదొ శాశ్వత మదేగతివచ్చునొ నేరరైరి యా
నిజము తెలుంగఁ జెప్పఁగల నేత మహమ్మదు వచ్చునంచొగిన్. 541

చం. తెరువులఁ జూచువారు కడతేరెడు దారులఁ జెప్పువారు ని
ర్భర సముపాస్యముల్ నెమకి భావపరంపరలందు నేవియో
తెఱఁగులఁ జూపువారు సుదీర్ఘులు పెక్కురు బల్ప్రవక్తగా
నరుగును నొక్కఁడంచుఁ బరమార్థముకై తలపోయుచుండఁగన్. 542

ఉ. బైబిలులోఁ బురాణములఁ బాటలగీతలయందు నొక్క తే
జో బిరుదాంకుఁడైన " నబి " శోభిలునంచును జెప్ప నామహా
శ్రీబుధుఁ డీమహమ్మదని చెప్పెడువారల జోస్యమందు నే
వో బహుళావకాశములు పొల్చెడునన్న వదంతి యేర్పడెన్. 543

చం. నలువదియేండ్లు వచ్చినవి నాఁటికి నేఁడును దృశ్యమందు నే
నలుసును గూడ జాడలఁ గనంబడ దీశ్వరుఁడున్న నిక్కమే
వలన నెఱుంగ నౌ ననెడు భావన మేఘమువోలె దట్టమై
కలవరపెట్టె నశ్రువులు కాల్వలుకట్టె రసూలు కత్తఱిన్. 544

ఉ. ఆకసమున్ జరాచర మజాండము సంధ్యల నొక్క పెట్టునన్
జీకటి క్రమ్ముచున్నది విచిత్రము దేనిని నాశ్రయించి యీ
భీకరనీల హస్తములఁ బృథ్వి నిశాంగన కౌఁగిలించి చీ
కాకొనరించు చున్నదొ యొకానొకరైన వచింపరీగతిన్. 545

ఉ. దేవత లన్నవారు, దివితేజము శాశ్వత స్వర్గధామ మీ
కేవల శూన్యవిశ్వమునఁ గేంద్రమునై ప్రతిబింబ రూప కో
ద్భావముగాక యేమయిన వాస్తవమున్నదె దీనిఁ గాంచ నే
త్రోవయుఁ జెప్ప రెవ్వరును దోఁచదు బుద్ధికి నెన్నినాళ్లకున్. 546

వ. అని చింతించి దుఃఖాక్రాంతమానసుండై. 547

ఉ. ఈ సదసత్పదార్థముల నెంతయు నారయలేక యాత్మ జి
జ్ఞాసఁ దపస్సమాధుల నఖండముగాఁ బొనరించి మూర్ఛలన్
గాసిలి గ్రుగ్గుచుండెను నకారణ దుఃఖములోన మున్గుటన్
జేసి యనంతు నీశ్వరునిఁ జేరు విధానము దోఁపకుండుటన్. 548

సీ. ఒకనాఁడు పరమేశు సకలాంతరంగునిఁ
గా నెంచి హర్షించి కలయఁజూచు
నొకసారి అల్లాను నూర్ధ్వలోకంబులఁ
గలఁడని యుల్లాసగరిమ గాంచు.
నొకమాఱు భగవంతుఁ డుర్విఁ జరాచర
భూతాల నున్నట్లు ప్రీతిజెందు
నొకపరి సచ్ఛక్తి ప్రకృతికి మూలమై
సృజియించునట్లు వీక్షించుచుండు.

తే. గీ. నిట్లు నానావిధంబుల నీశ్వర ప్ర
సక్తి నర్థించి తాను విశ్వమున లీన
మై మహావిశ్వమును దనయందు లీన
మగుటఁ జూచి యా మహనీయుఁ డదరిపడుచు. 549

ఉ. ఈగతి మాఱి మాఱి తుద కీశ్వరరూపము సృష్టిరూప వి
ద్యాగరిమన్ గ్రహించి యది యౌనని కాదని పెక్కుమార్లు దాఁ
బ్రాగభిధాన తాత్త్విక వివాదములన్ గలఁగన్న వాఁడుగా
మూఁగవిధానఁ గాతరుని పోల్కి నటించెను బెద్దకాలమున్. 550

చ. పురమునఁ జుట్టముల్ ప్రజలు మోహితులై పొరపాటునొంది యీ
పరమపవిత్రుఁ డీశ్వరుని భావపరంపరలందుఁ జిక్కి యీ
తెఱఁగున సంచరించునను దివ్యవిచారము మాని వట్టి కా
తరుఁడని నిందలన్ బహువిధంబుల బాధలు పెట్టి రయ్యెడన్. 551

వ. అయినను సహించి రసూలు దా నిట్లు వితర్కించె. 552

తే. గీ. మూఁడువందల యఱువది మూర్తులుంచి
కొలుతు రరబులు "కాబా" ను దెలివిమాలి
ఈశ్వరునితత్త్వ మావంత యెఱుఁగలేరు
బొమ్మలే దేవుఁడనుట మౌఢ్యమ్ముగాదె. 553

తే. గీ. నిజము చెప్పిన వినక యీప్రజలు కఠిన
కాల పాషాణతుల్యులై కలహములకు
దిగి వధావిధానంబులఁ దగిలి రక్త
పాతముల కగ్గమౌదు రీశ్వరుని మఱచి. 554

చం. అరబులు నీతిబాహ్యులు దయార్ద్రిత యేమియెఱుంగనట్టి ము
ష్కరులు మహావకాశములు గల్గెడు నైతికవిప్లవంబు, దు
ర్భర పరివర్తనంబుగల భావదవాగ్నిని రేపకున్న నీ
జ్వర మణఁగార దీ మలినజాలము మాయదటంచు నెంచుచున్. 555

ఉ. జాతిని దేశమున్ గలుషజాలమునుండి మరల్చి పుణ్య వి
ఖ్యాతిగడించునట్లు చిరకాలము గూరుకయున్న మచ్చలన్
బాతకకజ్జలంబు తుడువన్ సమకట్ట మనోబలంబు వి
ద్యా తతశక్తి యీశ్వరుని ధ్యాన మవశ్యమటంచు నెంచుచున్. 556

చం. ప్రకృతి విచిత్రముల్‌గని ప్రభాతములందు నభంబులందు నీ
సకలచరాచరంబగు నజాండము ప్రేమమయంబు గానిచో
వికచహృదంతరాళముల వేరులు నాటునె యంచు వానిలోఁ
బ్రకటితమైన పాఠములు పాడుచుఁ గాలము వెళ్లఁబుచ్చుచున్. 557

ఉ. ఎవ్వఁడొ యీశ్వరుండు దివియెట్టిదొ దేవతలన్న నెవ్వరో
యెవ్వరొ యీత్రికాలముల నీగతిఁ ద్రిప్పుచుఁ దామెయైన వా
రెవ్వరొ యీప్రపంచ మెటులేర్పడెనో యెటులీ రహస్య మిం
దెవ్వరు తెల్పనేర్తురని యెంతయు దుఃఖమునొందు నెమ్మదిన్. 558

శా. నిద్రాహారములన్ ద్యజించి యెదలో నిర్వ్యాజ తేజంబుతో
నిద్రాణంబులునైన శక్తులు పునర్నిర్మాణమున్ జేయఁగా
క్షుద్రంబైన జగంబునున్ మఱచి చక్షుల్ దీక్షనర్పించి ని
ర్నిద్రప్రక్రియ నీశ్వరున్ దెలియ యత్నించున్ రసూలార్యుఁడై. 559

ఉ. అంతములేని యీదివి గవాక్షమునుండి స్వర్గపుం
గాంతి వెలార్చుచున్నటులు గానఁగవచ్చెను జుక్కలీ మహా
శాంతినికేతనం బెవని శాసనమందుఁ బ్రదీప్తిఁగాంచు నా
వింత నెఱుంగు చింత విలపించు మహమ్మదు ముక్తకంఠుఁడై. 560

శా. హైరాపర్వత తుంగశృంగ కలనాయఃప్రాయ పాషాణ దు
ర్వారోదగ్ర గభీరభీకర దరీద్వారంబులన్ దాఁటి యె
వ్వారుం జేరఁగరాని నిమ్నతల సోపానంబులన్ మెట్టుచున్
ధీరుండౌచుఁ దపంబుజేసెను రసూల్ నిర్వాణ మీక్షింపఁగన్. 561

తే. గీ. ఎంతచేసిన నీశ్వరుఁ డెఱుక పడఁడు
ఈశ్వరునిఁ గానకున్న జీవించుటన్న
దది మహాభారమిచట దేహంబు విడిచి
చూతునని నేలకుఱికె రసూలు వెసను. 562

ఆ. గీ. అచటఁ గాచియున్న యా ఖతీజాదేవి
ప్రేమహస్తములను విప్పిపట్టెఁ
జావునుండి తప్పి సర్వేశ్వరునిఁజూచు
కోఱకు నెత్తి నేలఁ గొట్టుకొనియె. 563

ఆ. గీ. ఇట్టులుండ నొక్క యేకాంత సమయాన
నీశ్వరుండు జిబ్రయేలు నంపి
సృష్టిలో రహస్య మేర్పడ నెఱిఁగించి
తనప్రవక్త మహమ దనఁగఁ దెలిపె. 564

వ. అది యెట్టులనిన. 565

సీ. గగన భాగంబు ముక్కలుగాక తేజంబు
దిక్కుంభికుంభాల దీప్తినొంద
నమృతంబు గురిసి దివ్యాంగనల్ స్వాగతం
బులు పాడి నాట్యముల్ సలిపినటులు
సృష్టి సౌందర్యంబుఁ జెలువంబు లొక్కటఁ
జేరివచ్చినను వీక్షించినట్లు
విశ్వమానవలోక విజ్ఞానగరిమంబు
వెన్నెలవలెఁ దాండవించినట్లు.

గీ. ఏదొ వేవెల్గుముందట నేఁగు దేర
నందులోనను జిబ్రయే లవతరించి
వచ్చి నిలిచి మహమ్మద్ ప్రవక్తృపదముఁ
దెచ్చితిని నీ కిదేయని తేటపఱచె. 566

వ. అంత. 567

తే. గీ. విస్మయంబును భయము నావిర్భవింప
మూర్ఛనొందుచు లేచి యమూల్యమయిన
యీశ్వర దయాప్రవృష్టి నీక్షించి సృష్టి
గల రహస్యంబు లన్నియుఁ దెలిసికొనియె. 568

ఆ. గీ. అపుడు ధర్మపత్నియగు ఖతీజా శిష్య
రాలు గాఁగ నెల్ల ప్రజలయందు
నంతరాయములును నల్లకల్లోలముల్
బయలుదేఱెఁబోరు ప్రబలసాగె. 569

వ. అంత. 570

తే. గీ. వేలు లక్షలు శిష్యులు పాలుగూడి
ప్రజల యజ్ఞాన తిమిరంబుఁ బాఱఁద్రోలి
భద్రమార్గ మేకేశ్వరోపాసనంబె
యనుచుఁ జాటిరి హృదయ ధక్కానుభూతి. 571

గీ. అమరవిభుఁడు తిరోహితుం డయ్యెనంత
నప్పుడు మహమ్మ దెది నేరఁడయ్యె నిల్లు
వెడలివడి ఖతీజాకు వెల్లడిగఁ జెప్పె
నంత నామె "వర్ఖా"యొద్ద కరుగుదెంచి. 572

కం. ఈ కథనమంత చెప్పఁగ
నాకర్ణించుచును "వర్ఖ"యాడెను నితఁడే
యీ కల్పంబునకుఁ బ్రవ
క్తాకృతి జన్మించినట్టి యవతారి సుమీ. 573

ఉ. ఈ మహమద్ రసూలు జగదేక మహామహనీయమూర్తి వి
ద్యామహితాకృతిన్ దశదిశాంతములన్ నెలకొల్పు నిల్పునే
దోమతధర్మ మీశ్వరునిత్రోవ యథార్థపు రూపుతోఁప మో
సే మొదలైన వారలకుఁ జేకుఱు దృశ్యము లిట్టివే యనెన్. 574

వ. కాని. 575

ఉ. ఈతఁడు కర్మబాహ్యుఁడని హీనుఁడటంచు సాంఘికుల్ మహా
ఘాతలుపన్ని యోర్వక యగారముఁ బాయఁగ బాధపెట్టి యె
న్నో తెఱఁగుల్ దురంతముల నోర్తురు వారల నోర్వఁగష్టమై
కాతరుఁడై నటించఁగల కాలము వచ్చును గొన్నినాళ్లకున్. 576

కం. ఆవెనుక నిజము వెలువడ
నీ విశ్వముమెచ్చి యితనియీశ్వరధర్మ
శ్రీ విలసన మాలించెద
రావివరము పిదప నెఱుఁగ నయ్యెడుఁగంటే. 577

వ. అని చెప్ప మహమ్మద్ రసూలు భయమునఁ గంపించి. 578

చం. ఇది నిజమౌనె నాప్రజలదేటికి నన్నుఁ దిరస్కరింతు రిం
దెదియును సత్యమున్నదె యిసీ! పరవంచన పాపఫక్కి నా
యెదను ఘటింప దింత మఱియేటికి నాకగచాట్లు సేఁగి యెం
డొదవునొ చెప్పుమంచతనినొయ్యనవేఁడె మహమ్మదతటన్. 579

*

వ. అది విని వర్ఖా, బిడ్డా ! అది నీ వెఱుంగవు. 580

చ. ఎవరు నిజంబు నీశ్వరుని యిద్ధయథార్థము చెప్పవత్తురో
యెవరిని గౌరవానఁ బ్రజలెంతురొ వారిని నుక్కడంచ నీ
యవని దురాత్ములెంచె దరహంబు నిహంబునె నిత్యమంచుఁ ద
జ్జవము వినశ్వరంబగుచు జాఱినఁ బోదురు పుర్వులట్టులన్. 581

ఉ. ఏసును జంపిరా సిలువ నేర్పడఁజేసి నిషిద్ధమాంత్రికుల్
మోసెను జిక్కుపెట్టిరి ప్రపుణ్యపథంబునుబాసి యా మహా
వ్యాసునిఁ గాసిపెట్టిరి ప్రయాసములొందగ జిక్కులొద్ది రా
కాసులు నిన్నుఁగూడఁ గడుఁ గష్టములన్ బడలింతు రుగ్రులై. 582

కం. అని యెన్నో యుపమానము
లను జెప్పె రసూలుకైన లవమైనను బో
దని యాతని మత మిస్లా
మను బోల్చి వచించె నెన్నొ ముఖ్యార్థంబుల్. 583

ఉ. మానము లాఱునిండినవి మానసమందు భయాది విహ్వలో
ద్వాసములైన నాద సముపాసనముల్ వెలిఁజిమ్మి సంతతా
భ్యాస పరంపరాకలిత వాసనలన్ విలసిల్లు నాత్మ జి
జ్ఞాస ఘటిల్లెనంత నొక చక్కనివ్యక్తి ప్రసన్నమయ్యెఁ దాన్. 584

చ. అమరవిభుండు జిబ్రెలు మహామహనీయుఁడు వచ్చి యీశ్వర
ప్రముదిత దివ్యసంగ్రహ విభాసితమైన పథంబులన్ని న
క్రమముగ బోధచేసి పురఖానుగ వ్రాయుమటంచుఁజెప్పె నా
విమల రసార్ణవం బొకటె ప్రేమకుఁ దావలమంచు నెన్నుచున్. 585

చ. జగమది యెప్పుడేర్పడె నిజంబుగ నేరును జెప్పలేరు త
జ్జగము తరించు దారి మఱిచాలవు చెప్పఁగ నీమతాలు, త
ద్గగనసుమంబుమాడ్కి నొకదానినినైనను ముట్టనేర వీ
వగల హరింప లోకము లుపాయ మెఱుంగవు తప్పకొంటకున్. 586

కం. కావున నీ ఖుర ఆనను
భూవలయమునందుఁ బెట్టి బోధింపఁగదే
కేవల మల్లా జ్ఞానము
తో వసుధ తరించు మేలిత్రోవలఁ గనుచున్. 587

సీ. వామమార్గంబుల వర్ణించి వర్ణించి
తప్పుటూహలఁ బెట్టు దాసుఁ డొకఁడు
విగ్రహావళుల యనుగ్రహమునకు దో
సిళ్లొగ్గి మ్రగ్గు గుగ్గిళ్లనొకఁడు
విఘ్నభైరవమారికాఘ్న వైశ్వానర
నరవానరులఁగొల్చు పురుషుఁ డొకఁడు
వృక్షశిలాదుల కక్షీణ నదనదీ
గిరి సరీసృపముల కొరగు నొకఁడు

తే. గీ. ఇట్లు క్షుద్రదేవతలకై పాట్లుపడుచు
నాత్మజిజ్ఞాస వదలి పాపాత్ములైన
వారి మార్గాల దాటి దుర్వారవైరి
వీర నిధులింక నిస్లాము నేర్పుమయ్య. 588

కం. అనుచు ఘనాఘన గర్జా
ధ్వను లుట్టిపడంగఁ బలికి బహువిధ భాషా
స్వనములు తొల్కాడు నర
భ్వని సూక్తము లెన్నొచెప్పి వెడలె నతండున్. 589

కం. అవి భక్తకోటితోడను
వివరింపఁగ సంతసంబు విహ్వలమును సం
భవమైన నిజము నల్లా
స్తవముల గ్రహియించి భక్తసంతతి పొగడన్. 590

ఉ. ఒక్కఁడె యీశ్వరుండు మఱియొండు దలంచుట పాటియౌనె, యీ
నిక్క మెఱుంగలేక కడు నిందిత వృత్తిఁ బిశాచపంక్తి సొం
పెక్క నమస్కరించు గుణహీనత మూర్ఖత వ్యాప్తిచెందె నీ
ఫక్కి మరల్చి తాత్త్వికము పాదుకొనన్ దలపెట్టఁగావలెన్. 591

ఉ. లోకమునందుఁ బెక్కు మతలోభులువచ్చి నిజంబు చెప్పఁ జీ
కాకు లొనర్చి పోయిరది కాదనలేము తదీయ ధర్మముల్
వ్యాకులమొంద నీశ్వరుని పద్ధతి నొక్కనిగా నెఱుంగఁగా
లేక వివర్ణులై రదె మలీమసమైన తెఱంగు పట్టుచున్. 592

సీ. మానవజాతిలో మతములు వేఱైన
నీశ్వరు నేకత్వ మెసఁగవలయు
నీశ్వరునకు రూపులెన్నియో కల్పించి
పూజించుటది మహా మోసబుద్ధి

ఏదిపోయిన నీశ్వరేప్సిత జ్ఞానంబు
ఖిలముగాఁ గూడ దేవలనసైన
సామెతలను బన్ని సర్వేశ్వరునిఁ బెక్కు
రూపాలు గలవని మ్రొక్కవలదు

గీ. అది మహాపాప మిద్ది క్షమార్హమనఁగ
వలదు మూలవిచ్ఛేదంబు గలుగఁజేయుఁ
గాన యేకష్టములనైనఁ గడచి యొక్కఁ
డీశ్వరుండని మతము స్థాపించవలయు. 593

శా. ఎన్నో యేండ్లును బూండ్లుదాఁటి చనెఁ గానీ యొక్కఁడైనన్ జగం
బన్నన్ శ్రీ పరమేశుఁడన్న వస్తువుల సత్యం బింతయుం జెప్పఁడీ
ఖిన్నత్వంబు తొలంగదేని బహు సంక్లిష్టంబు విజ్ఞాన సం
పన్నంబైన మనుష్యలోకము పదభ్రష్టత్వముం జెందదే. 594

ఉ. దేవునిబిడ్డనం చొకఁడు తేకువ నొక్కఁడు తానె దేవుడం
చేవా ప్రతాపముల్ పలికి యిట్లు మలీమసమార్గ కర్మ వాం
ఛా విషమైకలోల వివశంబులు మూర్ఖమతావలంబ సం
భావిత గాథలన్ దవిలి పాడయిపోవుచునుండి రెల్లెడన్. 595

ఉ. కావున వీనినన్నిటిని గారియ వెట్టెడు తత్త్వబోధయే
కావలె నిట్టు లీశపరికల్పిత భౌతికకార్య కారణా
భావపరంపరా కలిత వస్తువు లన్నిటియందు నిర్గుణ
స్థావర జంగమాత్మకపు శక్తిని ' అల్లహ ' గా నెఱుంగఁగన్. 596

మ. ఇది అల్లా జిబిరేలుచేఁ గబురుపంపించెన్ బ్రవక్తృత్వపుం
బదమున్నాకిడి దీని నిర్వహణ సామర్థ్యంబు నాయందుఁ దా
నొదవన్ జాలునొ లేదొ నేనెఱుఁగనం చూహించి యాభార మె
య్యేదియో దేవునిపై నెపైచి మఱిసాగింతున్ బ్రయత్నంబిఁకన్. 597

కం. అనుచు రహస్యముగాఁ దన
జనముల బోధింపఁదొడగె జగడము రాకుం
డను నరబుల దుర్ధర్షత
గని శాంతముగను రసూలు గడపెను దినముల్. 598

గీ. తఱచు జిబ్రేలు వచ్చి తత్త్వప్రసక్త
సంగతులు చెప్పి అల్లా ప్రశంసచేసి
పోవుచుండె రసూలు వాపోవు నచట
నప్పటి దినంబు లమృతాభమై తనర్చు. 599

కం. తొలుత ఖతీజా సతి యా
వల సిద్దఖలీ, జయదును బ్రవక్త రసూల్ శి
ష్యులయిరి దా "మిస్లాము" నఁ
గల యా యేకేశ్వరత్వ కలనము నమ్మన్. 600

చం. అరబులు, విగ్రహార్చకు లనారతమున్ దమితోడఁ గర్మ సం
గరములు పన్ని హింస వెనుకాడని యాసవపాన మత్తులై
యొరులను నోర్వలేక కలుషోక్తులు పల్కెడు వారువారిలోఁ
బరమ పదావలంబనము పాదుకొనంగను జేయశక్యమే. 601

కం. అని వగచి చాటుమాటున
ఘనసచ్చిద్రూప తత్త్వకలనము గిరులన్
వనులందుఁ జెప్పి కొనుచును
జనపదములఁ దిరుగుచుండ్రు సద్గతి కొఱకై. 602

గీ. అపుడు మీ మతమేమి మీ యధిపుఁ డెవరు
ఎవరి కొఱకుఁ బూజలను గావింత్రు మీర
లనుచుఁ బ్రశ్న చేసి రబూతలాదులగు ఖు
రేషు లామహమ్మదునకు రోషమెసఁగ. 603

వ. అది విని మహమ్మదు రసూల్‌వారు. 604

గీ. మాది అల్లా మతమిదియ నాది మా పి
తామహంబైన దబ్రాము తాతనాఁడు
స్థాపితంబైన దొక్కఁ డీశ్వరుఁడ యనుచు
నమ్ముఁ "దిస్లాము" వేఱే మతమ్ముగాదు. 605

వ. అబూబకర్ సిద్దీఖ్ అను మహనీయుఁడు ధనికుఁడు, సకలజన సౌహృదుండు నై యుండెను. అతఁడు మహమ్మదు వారిని వెంటఁ గొని, ప్రసిద్ధ సజ్జనకోటిని దర్శించి, ఇస్లామును గూర్చిన యుదంతము నుద్బోధింప సమకట్టెను. అంత అబూతలబాదులు భక్తులైరి. 606

మ. ఇసలామప్డు మహాజన ప్రథిత భావ్యైచ్ఛ్యప్రచార ప్రభా
వసథంబైనదిగాఁ దనర్చె సతులున్ వర్ధిష్ణులై వచ్చి చే
రి సమారాధన చేయగాఁ దొడఁగి రార్తింబాసి ఖూవార్తనల్
దేసలన్ బర్వె విషణ్ణమై విమతహృద్వీథుల్ ప్రకంపింపఁగన్. 607

మ. ఒకఁడే అల్లా మఱొండు లేదనుచు నుద్యోగించు విశ్వాస మూ
రక వాచ్యార్థముగానిపద్ధతిని నిర్వర్తించి యామీఁద సా
ర్థక పూజా జపతాపసం బయిన తత్త్వంబందు దర్శించి, యం
దకలంకంబగు స్వస్వరూపమును సంధానింప బోధించెడున్. 608

చ. అది నిజమైన యోగము మహమ్మదువారు తపస్సుచేసి యిం
పొదవఁగ జిబ్రయేలు తన యొద్దకువచ్చి నమస్కరించి పే
రెద నురమున్ ఘటించి యెఱిఁగించిన విద్య నితాంత సత్య సం
పదల ఘటించు దానికి "నమాజ" ను పేరిడినారు పిమ్మటన్. 609

ఉ. స్నానము శౌచశీలపు ప్రసక్తి 'వజూ' యను పేరుఁ బెట్టి వి
జ్ఞానము ప్రార్థనాదికము సంగ్రహమైన తపస్సు యోగమున్
మానవ జీవితంబునకు మార్గములైన తెఱంగు రబ్ అనే
స్థానము లా నమాజు నుపధానముగా వివరించె నెంతయున్. 610

వ. ఇట్లు మూఁడేండ్లు గడచినవి. నలువదిమంది ఇస్లా మవలం
బించిరి. 611

గీ. జలదముల వెన్క డాఁగిన చంద్రరేఖ
ధూళి గ్రుంగిన మేలి రత్నాలసరము
వలెను ఇస్లాము చాటుమాటులను డాఁగి
వెలయుచున్న రసూలు దా వెలికిఁదెచ్చె. 612

శా. ఇస్రాయేలు ఖురేషులన్ బిలిచి యీ యేకేశ్వరోపాసనా
విశ్రావంబగు దీని నెల్లరును సేవింపంగ బోధించి శో
భాశ్రీ మోదమెలర్పఁ జాటుమట బీభత్సంబు సంధిల్లుచో
నశ్రేయంబని జంకఁబోకుఁడు ఖుదాయా దాని సాగించెడున్. 613

శా. అల్లా నన్నుఁ బ్రవక్తగాఁ బనిచి పాపౌఘంబులన్ బాపి మీ
యుల్లంబుల్ వికసింప ముస్లిము మహోద్యోగంబు చేపట్టి మీ
కెల్లన్ జెప్ప ననుజ్ఞ యిచ్చెనిదె మీదృక్కుల్ ప్రకాశించి రా
జిల్లన్ శ్రీపురఖానుచూడుఁడు వచశ్శ్రీరబ్బు రూపించెడున్. 614

వ. అని యాఖురానులోని కొన్ని సూక్తములు చదివి, అల్లా సెలవిచ్చినట్లు
మహమ్మదు వినిపించె నపుడు పినతండ్రియగు 615

కం. అబులహబు కినిసి తానీ
కబురున కామమ్మఁ బిలిచెఁ గట్టా! యనుచున్
గబగబ తిట్టుచు నేఁగెను
గబరిన్ ముడివీడ ముక్త కంఠముతోడన్ 616

వ. అదిగని 617

కం. ఇదియేమి యీగడంబిటు
ముదిమది చెడినట్లు చనె నబూలహబిది నా
మదికింపుగాదని మహ
మ్మదువారు విచారపడుచు మమత యెలర్పన్ 618

వ. ఆ మఖునాఁడు మక్కావారి నుద్దేశించి 619

గీ. జాలనుంబెట్టి యీశుని ప్రతిగమదిని
నెంచు మూర్ఖునికంటె నిరీశవాది
ఘనుఁడు వేర్వేఱు వాద దృక్పథములున్నఁ
గలుగు నీయిద్దఱకు నధోగతియె యెప్డు 620

శా. ఓమక్కా ప్రజలార ! మీకొఱకుఁ బ్రత్యూషంబు విజ్ఞానవి
ద్యామార్తాండము దిక్కులన్ బఱపె హృద్యంబైన సందేశమ
ల్లామార్గంబు మహాపదార్థమిదె మీకై తెచ్చితిన్ బూర్వమే
భూమిన్ దీనినిగూర్ప రెవ్వరిది మీపుణ్యంబు గైకొండిఁకన్ 621

కం. నావెంటనుండి యీపథ
మే విశ్వముగాఁగనెంచి యీశ్వరభక్తి
శ్రీవిలసిల్లఁగ ముస్లిము
లై వాయుఁడు పాపచయము లన్నియుఁ బెలుచన్ 622

వ. అనినఁ బ్రేక్షకులెల్లరు నిర్విణ్ణులై పోయిరి. అంత ' అలీ ' లేచి 623

తే. గీ. ఓ రసూల్ ! నీవు నిజము నవ్యోజ్జ్వలమత
దేశికుండ వల్లా యుపదేశములను
దెలుప వచ్చిన దూతవు ఖలులునిన్నుఁ
దెలియఁగాలేరు కర్మంపుఁ దెరలనుండి 624

గీ. ఏను బాలుఁడయేంత్లు నాకెనిమిదున్న
నిన్ను నమ్మితి అల్లా ప్రసన్నమగుత
మెన్ని యగచాట్లు వచ్చిన నిన్నువీడ
నన్నశపథంబు సేతు మీయంద తెదుట 625

వ. అదివిని సభ్యులు భయకంపితులై పోయిరి. రసూల్ వా రానంద భరితులై యాతనిం బెక్కు దీవెనల నలరించిరంత 626

కం. అబులహాబునవ్వి యిట్టు ల
రబులో నీతంఁడ్రి తాతప్రజ మోసపడన్
గబురులు చెప్పెడు మాయా
నిబిరీకృతమిద్ది సాగనేర దటంచున్ 627

వ. లేచిపోవ నాతని వెన్నాడి కొందఱు తుంటరులు వెళ్లిపోయిరంత మహమద్‌వారి మనస్సు చాలవికలత నొందెను. అప్పుడల్లా యిట్లనియె. 628

ఉ. ఓయి రసూల్ ! ప్రసన్నతనునొందుము సుంతభయంబులేక, యీ
మాయకులెల్లవీఁగి పరమాణువులట్లు నశించిపోదు రీ
ప్రాయము కండకావర మవశ్యముతూలెడి వెందునీ మతా
ధ్యాయము లోకమంతకు నిదానముగాఁ గలదింకఁ జూడుమా ! 629

వ. అని వినిపించెనంత 630

కం. అచట "సఫా" యను కొండ స
ముచిత మహాలోకవిషయముల నెఱిఁగింపన్
బ్రచురముగఁ బేరుగన్నది
యచటకుఁ జనియెన్ మహమ్మ దభినందితుఁడై 631

గీ. పెద్దయేలుఁగెత్తి మక్కాప్రవిష్టులైన
వంశ్యులదెస సంబోధించి పలికె నిట్టు
లోఖురేషులోగాల బులోఫహారు
లరుగుదెండన వచ్చి రయ్యవసరమున 632

వ. మహామద్‌వారు 633

ఉ. ఏనువచించు నర్థములవెట్టివొ మీరలు నమ్మకుండ్రె ; యీ
కోన విరోధు లింగితముఁ గోల్పడి నమ్మకయున్న లోపమే ?
కాన వచింతు నీశ్వరు డొకండు తదీయప్రవక్తనేను నా
పై నిజమైన భక్తిగలవారె ముముక్షులు; పాపు లన్యులున్. 634

వ. ఇది విని. 635

ఉ. కొందఱు నమ్మినారు మఱికొందఱు కోపము చెందినారు. వా
రందఱిలోనఁ గన్బొమలయందు ముడుల్‌వడ సంశయంబులన్
బొందుచు సొకులాడుచు నబూలహ బుగ్రుఁడునై రసూల్! నినున్
ద్రుందఁగఁ గొట్టువారమిఁకమాటల మానుమటంచు మార్కొనెన్. 636

వ. అది రసూల్ విని యీఅబులహబు నాకుఁ బినతండ్రియే యయినను మిగుల దురాత్ముఁడు, నాచెడుగును, సత్యమునకు హానియుఁ గోరుచున్నాఁడు. అని వగచి పెక్కువిధాల ధర్మప్రబోధముఁజేసి నచ్చఁజెప్పినను నాతఁడు వినకున్నంత. 637

ఉ. ఓరి యబూలహబ్ ! నిలువు ! మోపికపట్టుము తిట్టఁబోకు నీ
కూరిమిపోయి నీధనము కోల్పడి వృత్తి నశించి చేతులన్
బోరలువడ్డ చందమునఁ బోదువు. నీసతి నిన్నుదాసి నీ
పేరిమిఁబాసి పొక్కెడును విహ్వలమై స్వపదంబు చేడ్పడన్. 638

వ. అని అల్లా చేఁగలుగు శాపదండహ్యతాహతనిపాతభీతి నివేదించెను. కాని యబులహాబూ, ఆతతాయుల కుపాధ్యాయుండై వారి దురంత కథా విధానంబుల రసూల్‌వారిని వేధింప మానఁడయ్యెను. 639

మహమ్మదువారి బోధ

చం. అరబుల క్రూరమార్గము లహర్నిశ లబ్ధవధావిధాన సం
గరములు మున్నెటింగినవె కన్నులనయ్యవిచూచియుండు రీ
కఱకులమ్రోల నీశ్వరుఁ డొకండను తత్త్వముఁ జెప్పఁజూచెఁ ద
ద్దురిత తమోభరంబు పరిధూత మలీమసమైన తీరునన్. 640

ఉ. ఈశ్వరుఁడన్న నెంతయు నతీంద్రియమైన మహాపదార్థ మీ
విశ్వము మానవత్వమున విహ్వలమైనది భౌతికంబులన్
నశ్వరమైన దేహమలినంబులు దేవునియందుఁబెట్టు నీ
పశ్వపమార్గమున్ సుతుల వావుల మ్రొక్కుట మౌఢ్యమారయన్. 641

గీ. దేవుఁడేమిటి యాతని దేహమేమి
పుత్త్రుఁడేమిటి యిటువంటి మూర్ఖమతము
కలదె యీశ్వరుఁడన్న లోకముల నెలవు
అతఁడు భౌతికమైన నధ్యాత్మకంబు. 642

ఆ. వె. క్రీస్తు పార్థలీదు క్రీస్తునితల్లి మే
రీ వధూటి ముప్వు రీశ్వరులుగఁ
గ్రైస్తవు లిటు పూజ గావింతు రింక నే
కేశ్వరత్వమునకు నేదిచోటు ? 643

ఉ. దేవుఁడు తాను నొక్కఁడను తెల్వి మహమ్మదువారు తప్ప నీ
భూవలయాన నేర్పఁడఁగ భూతభవిష్యములందు నెప్పు దే
కోవిదుఁడున్ బ్రవక్తయును గోరివచింపఁగ నేర్చిరే రసూ
లే వచియించె నావెనుక నెల్లమతీయులు దిద్దిరాగతిన్. 644

మ. గుణమో, నిర్గుణమో తదీయమగు సంక్షోభంబు ద్రవ్యాలకుం
డును, ద్వైవంబు ప్రపంచవస్తువుల నేఁడున్ రేపుబున్ బోలఁగా
ఘనసచ్ఛిత్ప్రతిపాదితంబయిన విజ్ఞానంబుఁ దాదాత్మ్యమం
దనురాగాన భజింపఁగావలయుఁ దా నల్లా యొకండౌటచే. 645

వ. ఈశ్వరుఁడగు అల్లా యొక్క యేకత్వము స్థిరమైనగాని, జ్ఞానమునకు
ముముక్షత్వమునకు సాధనమే లేదని యెఱుంగవలయును. 646

మ. ఒకఁడే యీశ్వరుఁడన్న నిజగ మదేదో మట్టిగానేర దీ
సకలం బీశ్వరరూపమం దిమిడు సంఛన్నంబ ; రూపాలతోఁ
బ్రకటంబై కనవచ్చు కారణములన్ వాదంబు రేకెత్తఁగాఁ
బ్రకటింపంబడ వా రహస్యములు సంభావ్యంబ "అల్లా" యెడన్. 647

చం. జగమిది వస్తురూపము ప్రసన్న పదార్థ యథార్థ తత్వమం
దగపడలేదు తన్నిజమునందు వెలుంగు విశాలశక్తి యీ
పగిదిఁదనర్చె విశ్వపరివర్తిత దివ్యకళాకలాప మీ
నిగమములేమి చెప్పునవి నేర్చిన అల్ల దయాళుఁ డన్నిటన్. 648

శా. అల్లాకెప్డు మనుష్యులన్ బలెను శిష్యవ్రాతముల్ బాంధవుల్
పిల్లల్ పెండ్లము లిండ్లువాకిళులు నీవిశ్వంభరాపేక్ష సం
ధిల్లన్ నేర వతీంద్రియంబయిన యీ దివ్యత్వ మధ్యాత్మకం
బుల్లంబందుఁ బవిత్రభావములతో నూహింపఁ గర్జంబగున్. 649

శా. అల్లానొక్కనిఁగాఁ దలంపక యనేకాభాస రూపంబులున్
జెల్లన్ గొల్చెడివారి నారకములో శిక్షించునంచున్ రసూ
లల్లా చెప్పును నెల్లురాలుపడ నీ యాదేశముల్ త్రోయు వా
రెల్లన్ బాపులు వారికే క్షమయు లేనేలేద దేనాఁటికిన్. 650

ఉ. పాపము లంటరాదు పొరపాటునఁ బాపము వచ్చెనేని తా
నా పరమాత్మ వేఁడిన క్షమార్పణ మున్నది ; విగ్రహార్చనా
పాపము పాయదందుకు నుపాయములే దస లీశ్వరుం డొకం
డే ; పలురూపులన్ దలఁచి యెంచుటయే యపరాధ మన్నిటన్. 651

చం. శిలలును దారుమృత్తికలు ఛిన్నములైనను దేవుఁడం చెదన్
దలఁచెడు మూర్ఖుఁడింకఁ దనతత్త్వము బ్రహ్మపదార్థ మీ జగ
త్కలన ముషస్సు సంధ్యలు వికాసముఁ జెందెడిసృష్టి యెట్లుగాఁ
దెలిసికొనంగ నేర్చునది తీఱనిపాపముగాదె జన్మకున్. 652

చం. తెలియని పాపముల్ సలిపితేని క్షమార్పణముండు ; నందులోఁ
దెలిసియునెంచి బొమ్మలను దేవునిగా భ్రమపెట్టువారుఁ ద
త్కలన మెఱింగి భ్రాంతిని వికావిక నమ్మెడువారు రౌరవం
బొలయ నశించు టబ్రమె మృషోక్తుల వీశ్వరునందుఁ జెల్లునే. 653

కం. ఇది ఱాయి, యిది సరీసృప
మిది పేడయు బెల్లమనుచు నెఱిఁగియు దేవుం
డిది యనుచు నెఱులు చెప్పఁగ
నదె యాశ్చర్యంబు మృష మహాఘముంచే ! 654

ఆ. గీ. వేయుఁ జెప్పనేల విజ్ఞాన ధన్యమౌ
మానవత్వ మెచట మంటఁ గలిసె
తా నెవండొ దైవతత్త్వం బదెట్టిదో
తెలిసి పూజ సేయవలదె నరుఁడు. 655

గీ. మనసు లగ్నంబుచేసెడు పనికిఁగాను
విగ్రహము నిల్పినారను వెఱ్ఱియొకటి
కలదు మనసు లగ్నము సేయవలయు ననుచు
నెందు నున్నది జన్మతరించు కొఱకు. 656

ఉ. దేవుఁడొకండె యంచుఁ గడుదీక్షను నమ్మి మనస్సునిల్పి నా
నా విభవాస్పదంబయి కనంబడు లోకము ధర్మసూత్ర మిం
దే విలసిల్లుచున్నదని యెంచి తమస్సునుబాసి భక్తిమెఁ
గేవల నిర్గుణాత్మకము కేంద్రముచేసి ఖుదా నెఱుంగుఁడీ ! 657

ఉ. దేఁవుడు లోకమాన్యుఁడు సుదీర్ఘుఁ డపారదయాసముద్రుఁ డీ
భూవలయానఁ బాపములఁ బొందినవారి ననుగ్రహించి యే
దే విధినైన మార్పులనుదెచ్చి ముముక్షులఁ జేయుఁ గావునన్
జీవితమున్ ఖుదా యొకరి సేవనె నిల్పి తరింపఁగావలెన్. 658

వ. ఈ బోధల నా మక్కా వాసులు విని 659

గీ. ఒక్కఁ డీశ్వరుఁడను మాట నిక్కమైన
మాపితామహు లెపుడిట్లు చూపలేదె
వారికంటెను ఘను లిఁకెవ్వారు గలరు
మాది బహ్వీశ్వరులఁ గొల్చు మంచి మతము 660

వ. అని యుటంకించిరి. 661

ఉ. సృష్టికి నొక్కఁడీ స్థితికి నింకొకఁడిద్ది లయంబుసేయు నా
చేష్టకు నొక్కఁడీశుఁడని చెప్పెడునట్టి కువాదమందుఁ ద
ద్రృష్టులు గొప్పమోసముల పాలయిపోవుదు రొక్కఁ డీశ్వరుం
డిష్టము వచ్చినట్లు నడిపించును లోకము జీవజాలమున్. 662

వ. కొందఱు భావతార్కికులు. 663

ఉ. భౌతికముల్ స్వతంత్రములు వానికవే సృజియింపఁబడ్డ వీ
రీతిని నీశ్వరుం డెవఁడు సృష్టిని జేయఁగలేదు ద్రవ్యముల్
ప్రాఁతవి శక్తియుక్తములు ప్రాయికమైన జగత్తుదోఁచు వ్యా
ఖ్యాతకు శూన్యమున్ బయలుగాదె మహావధు లెట్టకేలకున్. 664

వ. అని వాదింతురు, మఱియు. 665

ఉ. చావును బుట్టువన్నవి నిజంబుగ వానికవే వెలార్చు నీ
దేవుఁడు పెద్దబొంకు మఱితీఱని శల్యము నంతరంగమం
దావిలముల్ ప్రపుణ్యములునంచుందు భయంబును గొల్పుచుండు నీ
స్థావర జంగమాత్మకము సర్వము మృత్తివికారమేగదా. 666

ఉ. చచ్చినవారు కల్పములు చన్న లయాంతమునందు లేవఁగా
వచ్చునటన్న సూత్రముల వాస్తవ మున్నదె యేమిచావు లీ
మచ్చు దరిద్రజీవితము మట్టిని బోలినదే ప్రమాదమున్
వచ్చుసు బోవుచుండు మఱివాదము నమ్మకమేమి జీవికిన్. 667

ప. అని నాస్తికులు కొందఱనుచున్నారు. 668

ఉ. నాస్తిక వాదమందుఁగల నమ్మక మెచ్చటనుండిపుట్టె నా
యాస్తికమెట్లు గాదనెద వట్టివిశాలత భావవీథి నీ
యస్థికలందుదాఁగి యెటులాడఁగ నీకవకాశమిచ్చెనో
స్వాస్తినెఱుంగు మామఱుగుఁజాటును నీశ్వర మర్మమంతయున్. 669

శా. కాలన్ద్రొక్కిన శీర్ణముల్ తెలిసి వక్కాణింపఁగాఁ జెక్కు లా
ఖీలోద్వేల కలాశిలా ప్రతిమలన్ ; విశ్వంబునందెంతొ వి
ద్యాలంకారముగల్గు నీవు హరిగా ధ్యానింతువే వానిలో
నే లేశంబు యథార్థ మున్నదె యిసీ యేలాకు వాదార్భటుల్. 670

చం. మరణము నొందు పిమ్మటను మాడ్చిన దుమ్ములనెత్తి యెవ్వ రా
చరణము మీఱదాఁచి ప్రమదంబున జీవముపోసి పుణ్య పా
పరచనలెల్లఁజూచి యిదిస్వర్గము, నారకమంచుఁ జెప్ప నీ
పరమ నికృష్టకార్యముల పాలగువారలె యుండరెచ్చటన్. 671

ఉ. పుణ్యము పాపమున్ గడచిపోవును జచ్చినవెన్క వానిలోఁ
బుణ్యము పాపమేర్చెడు ప్రభుండా, పిశాచమొ, యుండ రెవ్వరీ
గణ్యవిభాగమద్ది బుధకల్పిత మెన్నఁగఁ బేడపుర్వులై
వన్యములై జనించి వని పాలయిపోవును వెల్గు ప్రాన్పడన్. 672

గీ. అట్లు నరులు భౌతికపుదేహంబు విడిచి
పోవుదురు వట్టిద్వారాల పొంతలందు
రేబవళ్లను సంధ్యల దృశ్యములను
స్వప్నమును బోలు పాటలఁ బాడుకొనుచు. 673

ఉ. పాపముపుణ్యమున్ గొలుచు పాత్ర సమాధిని ద్రవ్యవాని చే
తః పరిలభ్యమాత్రమగు దండన మంత్రమె స్వ_స్తియందులోఁ
గాఁపురమే దివంబు నరకంబన లోకము నైహికంబుగా
నేపని చేసినన్ గలుష మేది స్వతంత్రుఁడు జీవుఁ డన్నిటన్. 674

వ. అని వితర్కింప. 675

మ. పరతంత్రంపు స్వతంత్రవాదముల సంబంధించి జీవుండు తా
నరక స్వర్గము లొందుచుండునను విన్నాణంబు నిక్కంబుగా
దరయన్ గర్మలు రెండుకట్టి కడుపున్ బ్రారబ్ధ మంచాడు ని
క్కరణిన్ వాదము కావ దెప్పుడు మహాకల్పాంత కాలంబునన్. 676

ఉ. మానవబుద్ధినింద్య మనుమానములన్ గబళింపఁబడ్డ వి
ద్యానవశక్తిఁ దాత్త్వికపదంబులఁ బెట్టు కుమార్గ గామిను;
జ్ఞాని యొకండె యీశుఁడని గట్టిగనమ్మచు విగ్రహార్చలన్
మాని నమాజులోపలి సమాధిని నాధినిబాయఁ గావలెన్. 677

చం. ప్రతి మతమందు దేవుఁడు ప్రవక్తలఁ బంపెను వారివారికిన్
గతివినిపించి యీశ్వరు డొకండను సంగతిఁ జాట నైన స
న్మతిఁ బరికింప కద్ది యనుమానములంబడి విగ్రహార్చనా
కుతుకమునన్ నశించిరి యకుంఠిత పాపదవానలంబులన్. 678

ఉ. యాత్రల, గ్రామదేవతలకై బలిగాఁ బశులన్ మనుష్యులన్
జిత్రముగా వధించెదరు చెప్పఁగ నేటికి జీవహింస, యే
మాత్రము చేయరా దనెడు మాటలు పేరునకే మఖంబు లీ
సూత్రము లొప్పుకో విఁకను సూక్తులు దంభము లాడుకొంటకే. 679

చం. తినియెడు జంతులన్ దినెడు తీరునఁ జంపుట తప్పుకాదు ; వా
నిని బలికై వధించుటది నింద్యము ; ఱాళ్లను రప్పలన్ మృగా
లను నిలువేల్పుగాఁ గొలుచు లంపటులౌచు మనుష్యమాత్రు దే
వునిగ నమస్కరించుటది పూర్తిగ మూర్ఖత పాపహేతువున్. 680

శా. ఆకాశంబున, గాలిలోఁగలిసి గమ్యస్థానముల్ పాయుచున్
లోకాలోకములందు రాలి కడలిన్లోనైన చందాన ము
ల్లోకాధీశ్వరు నీశ్వరున్ వదలి యాలోచించు మూర్ఖుండు దుః
ఖాకారంబగు క్రిందిమెట్లు నురలున్ వ్యర్థప్రలాపంబులన్. 681

కం. అల్లా రుద్రుఁడు పాపుల
నెల్లన్ బరిమార్చి నరకమిడి పుణ్యుల రా
జిల్లన్ గాచు దయాళువు
చిల్లరి దేవతలఁ గొలువఁ జే టుదయించున్. 682

వ. మహమ్మదువారి ప్రవక్తృత్వమును మక్కా ఖురేషులు నమ్మకే పెక్కు వంచనల నుద్దేశించి యెగతాళిచేసి నవ్వి ప్రకారాంతరంబుల నెత్తి పొడిచి, పలుపోకడలఁ బ్రశ్నోత్తరంబులు గావించి కారింపంజొచ్చి రంత. 683

ఉ. మానవుఁడేమి యీశ్వరుని మర్మమెఱుంగుట యేమి వాని వి
జ్ఞానము చెప్పుటేమి యిది సాహస మెంతయు క్షుత్పిపాసలన్
బో నడచన్ బ్రదీప్తమగుపొంత యదేగలదే నదీనద
స్థానములన్ మరల్చి ప్రకృతంబు ఫలింపఁగఁ జేయనేర్చునే. 684

కం. వనముల స్రోతస్సులు త్ర
వ్వనిదే పైకుబికి పొలము పండిన యెడలన్
జనులు ప్రవక్తనుగా మే
దినిఁ బూజించెదరు నిన్ను దివ్యులు మెచ్చన్. 685

శా. ఏవో పెద్దమహత్త్వముల్ ప్రజలకెంతేఁ జూపకేయేను నా
దేవున్ దెల్పు ప్రవక్తనన్న నెద భీతింజెంది యర్థింతురే
లేవోయీ ! నినునమ్మి యీజనములోలిన్ స్వార్థముల్ విడ్తురే
రావేకల్మిలు లేము లీమతములోఁ బ్రారబ్ధముల్ పాయునే. 686

కం. నీవును నీ అల్లాయును
మావాడలఁ దిరిగిచెప్పి మ్రాన్పడ్డను నీ
దేవుని నమ్మము తద్భయ
భావము మాకేమిలేదు పదయని త్రోయున్. 687

వ. అపుడు మహమ్మదువారు. 688

సీ. వైపరీత్యంబగు వ్యాఖ్యానమిది మీది
దేవుని దూత యేతెంచినపుడు
ఏవో మహత్త్వమ్ము లెఱిఁగించు టదియేమి
దేవుని మహిమ మీదృశ్యమెల్ల
దృశ్యప్రపంచంబు దృక్కుల కగపడి
క్షణభంగురంబయి చనెడుఁగాన
దీనిరహస్యంబు దెలిసి మోక్షమునకు
ఋజుమార్గ మెఱిఁగించుటే ప్రవక్త

తే. గీ. కర్థ మజ్ఞాన తిమిరంబు నణఁచి స్వస్వ
రూపమిదియని యీశ్వర రూపమొక్క
టనెడు నమ్మిక పుట్టించు నతఁడు; వాని
నమ్మని జడుండు చెడును జన్మప్రవృత్తి 689

గీ. మతము గలవాఁడు నొకసమ్మతుఁడు; వాఁడు
హితమునేర్చినప్రోఁడ; సన్మతము, జ్ఞాన
విధము నాత్మానుభవము నవిద్యగల్గు
వాని యెడల శోభింప వేమైనఁగాని. 690

గీ. ఎగ్గులుగడించుటకు క్షణమేనిఁగాదు
నీతికి యుగాలుపట్టు నన్నిటికిఁ జిత్త
శుద్ధి కావలె లోకప్రసిద్ధి యనెడు
తెరల మాటున పాపాల నిఱుక వలదు. 691

గీ. నీతి శోభించు నెవ్వ రేరీతినున్నఁ
దనకు లోకానకు హితంబు ధర్మమరయ
నీ నిగూఢం బెవండుగ్రహించు నతఁడె
యెన్న మహనీయుఁ డెవరెన్ని యన్నఁగాని. 692

గీ. నీతి స్వార్థంబొ జడమొ విఖ్యాతమైన
పథము నిక్కమ్ము వాదోపవాదములకు
నెగ్గలేకున్నఁ గడదాఁక నిలుచునేది
యదియె సత్యంబు సుఖము శ్రేయంబు తలఁప.  693

సీ. పయగంబరనఁగ విశ్వమున కల్లా యాన
తులఁజెప్పి దుష్కర్మముల వెలార్చి
ఋజుమార్గమునఁబెట్టి విజితేంద్రియతను నే
కేశ్వరోపాసన నెఱుఁగఁజెప్పి
తప్పులదిద్ది మృద్దారు శిలాప్రతి
మార్చనల్ మాన్పి మోక్షాశయంబు
పుట్టించి ధర్మంబు పోషించి జ్ఞానసం
స్థాపనం బొనరించి తనరు నతఁడె

తే. గీ. కాని ముందుసంగతులు ముక్కారుపంట
లైంద్రజాలాలు హేమ విద్యావిధాన
ములు మహత్తులు మంత్రాలు ముల్లెముడుపు
లిచ్చువాఁడని పొరపడవచ్చు నొక్క  694

సీ. ఆగతానాగతా లవగాహనము సేయు
వాఁడు కేవలము ప్రవక్తగాఁడు
స్వార్థంబునకు హేమసంగ్రహం బొనరించు
వాఁడు కేవలము ప్రవక్తగాఁడు
మహిమలు చూపుచు మాయల రూపించు
వాఁడు కేవలము ప్రవక్తగాఁడు
అరచేతిలో స్వర్గ మగపర్చి తెగనీల్గు
వాఁడు కేవలము ప్రవక్తగాఁడు

తే. గీ. స్వార్థమునురోసి యీశ్వరభక్తి నిలిపి
తప్పుదారులఁ దప్పించి తగిన మోక్ష
మార్గమును జూపువాఁడు నిసర్గకామ
వర్తనుఁడె కేవలమ్ముఁ ప్రవక్త యనఁగ. 695

కం. నేనును మీవలె నరుఁడనె
కాని పరాత్పరుఁడు ప్రణవ గంభీరమహా
ధ్వానమునఁ దెలుపు బోధలు
నేనై మీకిపుడు చెప్పనేర్చెదఁ గనుఁడీ. 696

కం. ఒకఁడే దేవుం డితరుల
నొకనాఁటికిఁ బూజసేయ నొప్పదు ఘనుఁ ద
త్సకలాంతర్యామిని జే
రి కొనన్ బుణ్యంబు వలయు బుజుమార్గమునన్. 697

కం. ఆకాశంబును భూమిని
లోకము సృష్టించినట్టి లోకేశ్వరు సు
శ్రీ కళ్యాణగుణంబుల
నాకర్ణించుచును సతము ప్రార్థింపఁదగున్. 698

కం. ఆహార విహారంబులు
నైహికజీవితమునందు నభిమత ధన సం
దోహంబుల నిచ్చిన అ
ల్లాహ యొకం డనుచు నమ్మ లజ్జింత్రెఖలుల్. 699

కం. నేనును మీవలె మనుజుఁడ
నేనే ; నా విశ్వాసము వినుఁ డేకత్వములో
గాని లయాంతాఘములకు
నేని భయంపడకయుండ నేర్పడ దనుచే. 700

వ. నే నీశ్వరాజ్ఞల నిర్వర్తించవలసియున్నది. 701

ఉ. ఆస్తికబుద్ధి నీశ్వరుని నవ్యయు నొక్కనిగాఁ దలంచుచే
స్వస్తి. జగంబులో నితరవస్తువులన్ గొలువన్ దలంచుచే
నాస్తికమందు నీశ్వరుని నామము పూతముగాఁగఁ బోవ దే
వస్తువుఁ జావుపుట్టుకలవల్ల సతంబును మాఱుఁ గాఁవునన్. 702

సీ. పయగంబరునకును బ్రజలకుఁ గన్నులు
కలవారు లేనివారలు విధాన
భేదంబు కలదెట్టివిధమున నీశ్వరుఁ
జేరనౌనొ యెఱిఁగి చేరలేరు
పయగంబ రెఱుఁగుఁ దత్పథమునఁ బ్రజ నడు
వందగుఁ బుణ్యపాపముల ఫలము
లిర్వుర కొక్కఁటే యెవరైన నీశ్వరా
జ్ఞల మీఱి ద్వైతజిజ్ఞాస లొంది

గీ. తాళ్లరప్పలఁ గొలిచినఁ బ్రళయకాల
వాసర పరీక్షలను బట్టువడుట నిజము
కావునను మనోవాక్కాయకర్మలందు
నీశ్వరైకత్వమున శంకలెపుడు వలదు. 703

కం. తొలుతఁ బ్రవక్తను నమ్మఁగ
వలయును బుజుమార్గదృష్టి వదయుట కొఱ కా
వల నీశ్వరాజ్ఞల నతనిఁ
గొలువంగావలయు నాత్మకోవిదుని వలెన్. 704

సీ. ప్రజలార ! నాకు నీశ్వరుఁ డొక్కఁడను బుజు
మార్గంబు తత్త్వంబు మతము నిదియె
ఆరూఢము మఱి మోక్షార్థ్వతయును నట్ర
హోమాది వేత్తల కాటపట్లు
కావున నాదు పూజావిధానంబును
నాప్రార్థనంబును నాప్రశంస
నాజీవితంబును నాయునికి యాయీశ్వ
రార్థమేకాని యన్యంబు కాదు

తే. గీ. నేను దొలుదొల్త నమ్మితి నీశ్వరుఁడొక
డే యటంచును నదిమీకు నెఱుకఁజెప్పఁ
బూనినాఁడను దొలి ముసల్మాను నేను
నావలెను మీరు తరియించఁగావలయును. 705

ఆ. గీ. అది పవిత్రదేశమట మహామహుఁడగు
నబ్రహాము తొల్లి నార్షలోక
వాసితం బొనర్ప వాసికి నెక్కెను
మక్క చక్కఁదనముయొక్క లెక్క 706

చ. అది ప్రతిమార్చనానిలయ మాలయకోటికి నాలవాలమై
పొదల నికృష్టమార్గములఁ బోనిడి యెల్లరుదేవుఁ డొక్కఁడన్
బదవినినమ్మి కొల్వఁగఁ బ్రవక్తలనంపె నిజానురాగ సం
పద భగవంతుఁ డాబుధులవల్లఁ బ్రజాళి కృతార్థు లౌటకున్. 707

చం. తొలుత మతాలు మంచివిగఁ దోరపు సద్గుణరాశి నీశ్వరున్
గొలుచు విధంబుఁ జెప్పుకొఱకున్ జనుదెంచెనుగాని వానిలోఁ
గలిసినవారు మధ్యమునఁ గాదని విగ్రహపంక్తిఁ గొల్వఁగాఁ
దలఁచిరి వామమార్గముల దహ్యతఁ జెందఁగనాఁడు నాఁటికిన్. 708

ఉ. వారి పురాతనంబయిన పద్ధతులన్ సముపాస్యముల్ సదా
చారము లుగ్గడించుచుఁ బ్రచారముసేయు ప్రవక్త శ్రీరసూల్
వారిని బంపె నీశ్వరుఁడు భక్తి యథార్థపదంబుఁ జూపి యా
దారిని మేలుకొండని పదంపడితెల్పఁ గృపాప్రపూర్ణుఁడై. 709

ఉ. ఎవ్వరు నిక్కముం దెలిసి యీశ్వరు నొక్కనిగా భజింతురో
నెవ్వగ వారలన్ దునుమ నింద్యులు దుష్టులు వత్తురేనియున్
నెవ్వెఱ లేక వారలను నెట్టనపట్టి యెదుర్కొనన్ బలం
బెవ్విధిఁ గూర్పఁగావలయు నెప్పుడు స్వాభిమతంబు సాగఁగన్. 710

ఉ. శాంతము నుగ్గుఁబాలనిడి చక్కని పొందితిఁగూర్చి యౌగికా
నంత కళాకలాపముల నాత్మనెఱుంగు తెఱంగుఁజూపుచున్
దాంత నితాంత భక్తిఁ బ్రమదంబున ముస్లిముజాతి లోక మా
శాంతము ప్రాకిపోవఁగ మహమ్మదు కీశ్వరుఁడిచ్చె నైపుణిన్. 711

కం. అదె చారిత్రక జీవిత
మదె శ్రీ మహమద్ రసూల్ మహామహితంబౌ
పదము ప్రవర్తకుఁ దగు న
య్యది యిహము పరంబు బలము నాదర్శంబున్. 712

సీ. అల్లా యొకండు లయాంతము కలదు దే
వతలు కలరు ఖుదావాణి కలదు
శౌచంబు శీలంబు సంపద సౌభాగ్య
భద్ర విద్యాప్రభావములు గలవు
కలదానిలోన నర్థులగు వారికిఁ దన
వారి కిచ్చెడు నీతిపథము కలదు
ఆడి తప్పకయుండి యాపదలను శాంతిఁ
గోల్పడకుండెడు పొల్పు కలదు

గీ. అనుచు నమ్మినవార లధ్యాత్మవిదులు
పరమ ధీశక్తి యోజస్సు వఱలువారు
అడుగు వెట్టెద రెచ్చట నట్టివార
లచట నిత్యకళ్యాణంబు లలరఁగలవు. 713

కం. అనదల ధనము హరింపఁగఁ
జనదు దరిద్రులకు సాధుజనులకు నేదో
యనుకొన్న దీయనగు మం
చిని జెడ్డగఁ జెడ్డ మంచిచేయుట యఘమౌ. 714

గీ. చేతికందిన ధనము కాఁజేయునట్టి
ఘోరమున కొడంబడునట్టివారు భ్రాతృ
ప్రేమ మన నేమొ యెఱుఁగని పీన్గులా ని
షిద్ధగతిఁ జరించుట పాపజీవనంబు. 715

కం. ధన మైహిక జీవితమున
కును నిత్యము జీవగఱ్ఱ కోర్కెల నిడు సా
ధనము ధనంబునుగని దం
ధనమని నిరసింపరాదు తత్త్వజ్ఞునకున్. 716

మ. ధనమూలంబు జగంబ యాధనములోఁ ద్రైలోక్యముల్ జ్ఞాన సా
ధన మాముష్మిక మైహికంబు గడు సంధానించు సన్మార్గముల్
గనవచ్చున్ నిజజీవనావసథ సాంగత్యంబు ధర్మంబు జీ
వునకుం గర్మవశాన వచ్చునని సద్బుద్ధిం గ్రహింపందగున్. 717

కం. ధనమునకు దాసులై మే
దిని జను లఘము లొనరింత్రు తెంపరులై యా
ఘనతరమగు కర్మఫలం
బునకును లజ్జింప నెట్టి పుట్టువులైనన్. 718

చం. ధనమొక కానివస్తువు పదార్థములన్ వివరించు లాభ న
ష్టనిచయమందు రూఢమగు జ్ఞానము నిట్టులెఱింగి యర్థమం
దనువగు కోపతాప సహనావహమైన ప్రశాంతి దాంతి నె
మ్మనమునఁ బొందువాఁడె ఋజుమార్గమునన్ నడిపించుజన్మమున్. 719

మ. ధనమున్ దానముసేయుటే మెఱుఁగు విద్యాజ్ఞాన హీనుండు వా
నిని వాఁడే యెఱుఁగంగనేరఁడు మహానిర్వాణ మార్గంబులోఁ
దను తాఁబోవునె లోభి ; మానవునిలోఁ దర్శించప లోకంబు లుం
డును; ద్యాగంబున నాత్మనిగ్రహమునొందున్ జూవె తత్త్వజ్ఞుఁడున్ 720

గీ. ధనము ధర్మాన నార్జింపఁ దలఁపవలయు
దానమిడవలె మంచిపాత్రత యెఱింగి
యర్థవంతుని బహుజను లాశ్రయించి
తినుటకై వత్తు, వారి గుర్తింపఁదగును. 721

చం. ధనమన రశ్మి, యాకళలదాఁటిన వాస్తవమందు లేదు లే
దని యెగతాళిసేయుట యనర్థక మాదివిరాట్టునుండి పు
ట్టినది పదార్థరూపము నటించు నధోర్ధ్వముఖాలకర్మ సూ
త్ర నివహకారణంబగు యథార్థము దీనిఁ గ్రహింపఁగావలెన్. 722

మ. ధన మార్జింపఁ జరాచరంబును సముద్యత్ప్రీతివర్తించు నీ
ధనమం దేమిరహస్యమున్నదొ జగత్సర్వంబు కేంద్రంబుగా
ధనమందే కనిపించు జీవితము తాదాత్మ్యంబు కల్పించి చ
క్కని మార్గంబున దానివాడవలయున్ జ్ఞానార్థి దానార్థమై. 723

మ. ధనమార్జింపుఁడు దానధర్మములకై తర్కించి ; దిక్కూచి కం
బును విద్యా ప్రతిపత్తి నైతికముకున్ బుత్తెంచు మార్గాన నీ
ధనమర్థుల్ బరితృప్తిఁ జెంద నిడుఁడీ త్యాగంబు రూపింపఁ ద
ద్ధనసంపాదనకై యఘంబుల పరిత్యాగంబు కర్జంబగున్. 724

కం. తనవారి ధనము మోసం
బునఁ గొనరా దర్థముకయి పోరిగొనరా దె
వ్వని నెవ్వండెపుడు ; వృథా
చన కర్థము ధర్మమార్గసరణిఁ బడయుఁడీ. 725

చం. మతకలహంబులందు ఋజుమార్గముమాని ధనంబులిచ్చి త
ద్వ్రతములు పాడుసేయకుఁడు ద్రవ్యము పాపముగూర్చు త్రోవలన్
బ్రతిన వహింపరాదు ధనవాంఛను బ్రాణములొడ్డువార లీ
క్షితి గలరట్టి ద్రోహములు సేయుట-మంచిదిగాదు జ్ఞానికిన్. 726

వ. కావున నిస్లామునందు. 727

కం. ధనమును ద్రవ్యంబుల మా
నినులను గనకంబుఁ బశుల నిగమంబులఁ జ
క్కని దారి నిలిపి, మతసా
ధనము గ్రహింపుఁడు వివేకతత్పరు లగుచున్. 728

కం. బలులిచ్చుట మతముల పే
రులతో నితరులను జంపి రుధిరము ద్రావన్
దలఁచుఁట పాపము లేతత్
కలుషము లొనరింపరాదు గర్వాంధుండై. 729

మ. వ్యభిచారంబులు నీతిబాహ్యములు గర్భస్రావముల్ పెక్కు చే.
సి భవిష్యత్ప్రతిపాదకంబయిన నిక్షేపంబు స్వర్గంబునం
దభిమానంబు త్యజించి యాసవము జూదంబంగ నాసక్తిలో
రభసం బొప్పఁ జరించు మానవుఁడు దుర్మార్గుండు పాపాత్ముఁడున్. 730

ఉ. అన్నిటికన్నఁ బాపము మహానరకంబని నమ్ముఁ డీశ్వరుం
డన్న శిలాప్రతిష్ఠ ప్రతిమార్చన ; మూఢులెఱుంగ నేరరీ
తెన్నున జన్మకర్మల గతింత్రు గతాగతికంబులందు సం
ఛన్న మనస్కులై చెడి ప్రచండ తమోనిబిడీకృతాత్ములై. 731

ఉ. పాపము రూపమొందునని పామరుఁడున్ దలపోయుచుండుఁ ద
త్పాపము కాటుకట్టులు నిపాతతమోమలినాంకమై మహా
తాపము సంఘటించు నెద ధైర్యముఁ బాయఁగఁజేయు నీకథా
రూపము లెందుఁజూచిన దురూహ్యము లావల నేడ్వ నేమగున్. 732

సీ. దృష్టినివిల్వ ముందేదియో ప్రతిమను
సాధింపవలెనని చాటువారు
రూపంబుపైఁ జూపు రూపించి తత్కేంద్ర
రూపంబు హరియని చూపువారు
ఆకాశ పంచభూతావధియే సుమీ
యీశ్వరుండని వచియించువారు
విష్ణుభైరవమారి విషధర తిర్యగ్వృ
గంబులఁ బూజింపఁ గడఁగువారు

గీ. ఈశ్వరు నెఱుంగ రతఁడొక్కఁడే ప్రపూత
పూజనార్హుండు విగ్రహములను గొలుచు
టన్న దజ్ఞానమును బాపమన్న మాట
తెలియక మహానరకమునఁ బొలియుచుంద్రు. 733

కం. ఏపాపమునకు నైనను
నేపగిదో తిరుగుడుండు నీశ్వర ప్రతిమా
రూపోపాసనమది బహు
తాపముఁ గల్గించుఁబోదు తరతరములకున్. 734

మ. ఇదియే కీలక మన్నిమంత్రములకీ యేకత్వమిచ్ఛాన్వితా
స్పదమై రక్తమునందు లీనమయి నిస్సందేహ రూపంబుగా
నెవయం దీశ్వరచింత వచ్చునెడ నాఁడే మోక్షమున్ స్వర్గ సం
పదలున్ గల్గు జితేంద్రియత్వమున సంభావింపనౌ దీనినిన్. 735

గీ. అణువు మొదలుగ మేరువు దనుక నున్న
చేతనారూపప్రకృతిని జేసి మించి
నట్టి సృష్టికి నవ్వలై నట్టిదేది
యద్దియె వెలుఁ గొకండని యరయవలయు. 736

ఉ. ఆవెలుఁగందు నూసునకునైనను జీకటిలేదు. రాదు నీ
వై వెసఁగన్న మానసికమందుఁ బదార్థము నిక్కమైన తే
జో విలసత్స్వరూపమని చూడకు చూచెదువన్ని రూథముల్
గావు జితేంద్రియత్వమునఁ గాంచెదు నీశ్వరుఁ డొక్కఁడేచుమీ. 737

కం. ఆ యీశ్వరు నేకత్వము
మాయకు నంటనిది సర్వమయమైనది వి
ద్యాయతమగు తేజము నీ
పై యవికలమతిని జూడనగు నిదికంటే ! 738

ఉ. ఆ పరమాత్మ తత్త్వము సమాధిని రూఢముగాను జూడఁగా
నోపును యోగసాధన ముహుర్ముహురూహలమార్చు నాకళా
రూపము రూపవర్జితము రూఢము శాంతి జితేంద్రియత్వ మా
చూపుననే కనంబడుఁ బ్రశోభిత దివ్యపదంబు లేర్పడన్. 739

కొన్ని మతాలు

శా. ఏవో కల్లలు పొల్లు లల్లి మతమందేవో దురాచార మా
యావాల్లభ్యము లుగ్గడించి తనయం దైక్యంబు సంధించు వి
ద్యా వైశద్యము లెంచకేమియు నిధిధ్యాసంబు పోకార్చి య
ర్చా విద్యుత్ప్రతిమార్చనంబులు పదభ్రష్టత్వమున్ గూర్చెదున్. 740

వ. కావున. 741

సీ. వామమార్గంబుల వర్జించి యీశ్వరు
ఋజుమార్గ గామియై యెఱుఁగుటకును
జన్మబంధమ్ములఁ జాలించి కర్మముల్
కల్మషంబులును బోకార్చుటకును
ఈశ్వరు నొకనిగా నెఱిఁగి జీవత్వంబు
జడములనుండి వెల్వాడు విధాన
సకల సాధనమైన సాయుజ్యమును రసూల్
ఛాటిచెప్పిన " నమా " ఋనుసరించి

గీ. నెత్తి నేలమోపి చిత్తంబు హత్తించి
దీక్ష నిలిపి మోక్షదీధితులను
నీశ్వరాకృతి నెద నెఱుఁగంగవలయుఁ బ్ర
పత్తి జ్ఞాన ధనపిపాస మెయిని. 742

వ. అట్లు లొనర్చు వానికి. 743

కం. హృదయము, వాక్కును, గాయము
ముదమొదవఁ బవిత్రమగుచు మొహమద్ నామ
ప్రదమైన "కలమ" అల్లా
పదమును రూపించు నొక్కపర్యాయముగన్. 744

కం. ఆపదమందే యేక
త్వాపాదన మలరు మఱియు నారాధత నం
దేపారు తాత్త్వికపు వి
ద్యోపాసనమె వెస మోక్ష మొగి సమకూర్చున్. 745

కం. ఈ తత్త్వ రహస్యమ్మును
లోతుగ నారసి రసూలు లోకహితార్థం
బై తెచ్చెను "ఇస్లా" మను
ఖ్యాతింగను మతము ప్రజలఁ గడలు కొనంగన్. 746

కం. ఏకాలము నేయుగమును
నే కర్మలు నాగరకత లేయేరీతిన్
పోకడలు మాఱినను నిది
ఝోకరణిన్ వెలయు మాఱు దెప్పటికైనన్. 747

కం. పామరులు తెలియఁలేక వృ
థా మత మమకారములను దప్పుకొనంగా
సామర్థ్యములేకయ యి
స్సీ మార్గానుచంద్రు మోక్షసిద్ధి తెలియమిన్. 748

కం. నానాఁటికి జగము జడ
ధ్యానంబులఁబాసి వస్తుతత్త్వంబులలోఁ
గానఁగ నయ్యెడు నీశ్వర
వాణిని నేకతనుగాంచు వఱకరుదెంచెన్. 749

మ. హృదయంబుల్ వికసింపఁ జీకటుల నెంతేవిచ్చి యాత్మీయముల్
చదువుల్ హెచ్చి నిజానురాగకలనాసంస్కారముల్ వచ్చుటన్
గదలెన్ దార్కిక సంప్రదాయమిల నేకత్వంబు 'ఇస్లాము' త
త్పదమే శ్రీమహమద్రసూలుని మహాతత్త్వంబు విజ్ఞానమున్. 750

చం. ప్రతివిషయంబు లోకమునఁ బ్రత్యహమున్ వినిపించె మంచి సం
గతులను ధర్మమార్గములఁ గాదనకుండఁగ నిస్సలాము నీ
గతి నెఱిఁగింప రెవ్వరును గాపురుషుల్ స్వమదాంధులై సదా
ప్రతినవహించి తిట్టినను వారె గ్రహించిరి దీనిసత్యమున్. 751

చం. ప్రతినవహించి నేఁడుఁ గనవచ్చును లోకము పూర్వరంగపున్
వెతవిడనాడి నాగరక విస్ఫురణంబును జేరునట్టి సం
గతి కిసలామె కారణముగాఁ దనరారెను నాఁడు నేఁడు నీ
మత మొకయింతయేనియును మాఱదు మాఱగలేదు ధర్మమున్. 752

ఉ. లోకములో మతంబులకు లోపములుండిన నుండవచ్చు నా
లోకననేయ; "ఇస్లము"న లోపము లేవియులేవు ; సత్య వి
ద్యాకలనంబు, ధర్మమును, దానము, కల్మ, నమాజు, పావన
శ్రీకరమాత్మ నిగ్రహము సిద్ధిదయాఢ్య తపస్సమాధులున్. 753

సీ. శుచియు శీలంబును జూపించెఁ బ్రార్థనా
విధములోఁగల నిజవిభవములను
భ్రాతృత్వమును విశ్వభారతి కగునలం
కారఁబు విద్య విజ్ఞానగరిమ
నాగరకతస్త్రీల నటనలు మర్యాద
దాయ భాగంబులు ధర్మఫక్కి
అధికార మవనిరాజ్యంబును మతపాల
నము ప్రేమ సమభాగ సమధికతయు

గీ. నేర్పి శాంతిప్రతిష్ఠించి నిత్యసత్య
వ్రతము నిల్పిన యిస్లాము మతము మిగులఁ
దతచతుస్సముద్రపరీత ధరను నేఁడు
వెలయుచున్నది నానందవీచికలను. 754

ముషరీకుల ప్రతిఘటన

వ. అరబు దేశమున. 755

గీ. చాటుమాటునఁ దొలఁత నిస్లాముఁ బ్రజకుఁ
జూపుచుండెను మహమ ద్రసూలువారు
ప్రజలలో నాఁడు నాఁటికిఁ బరిధవిల్లఁ
గటువుగాఁదోఁచె నరబుముక్కడుల కిదియు. 756

సీ. విగ్రహారాధన విడనాడు మంటాఁడు
ఆసవపానంబు నడ్డినాఁడు
వ్యభిచారమును మాన్పవచ్చినా నంటాఁడు
చౌర్యంబు వలదని చాటుతాఁడు
మాలమాదిగలను మర్యాద చేస్తాఁడు
ప్రజకు భ్రాతృత్వంబుఁ బఱపుతాఁడు
స్త్రీలను గౌరవించేదారి చెపుతాఁడు
ప్రతిహింస వలదని పలుకుతాఁడు

ఆ. వె. ఈతఁ డరబువాఁడె యితని నిషేధించి
పరువు నిలుపవలయు నరబునందు
ననుచుఁ బెద్దసంఘటన తటస్థించె ర
సూలు సత్పథంబు చూపుచుండ. 757

వ. అంత శ్రీ మహమ్మద్ రసూలువారిని, వారి పినతండ్రి అబుల్‌హాకం అనువాఁడును, ఉతబ అనువాఁడును శత్రువులై మిగుల బాధించిరి. కావున హాకంకు జహల్ అనులబహ యని పేరువచ్చినది. 758

గీ. అడవికఱ్ఱులు గొడ్డళ్ల యందునుండి
యడవినే నఱుకఁగఁబూను నన్నరీతిఁ
జుట్టములు పగవారిలోఁ జొచ్చినపుడు
హానివచ్చును నెంతటి వానికైన. 759

వ. ఇట్లు దోషదూషితులైన అరబులు, మక్కానగరమునఁగల కొందఱు దుర్మార్గులు అబూజహల్ ఉతబల ప్రోత్సాహమున మహమ్మద్‌వారి నెగతాళి సేయుచు, నానావిధ దూషణము లొనరించుచు, వారి యిస్లామును మునుముట్టనిందించుచు, పకపక నగుచుఁ గొప్ప కోలాహలము చేయుచుండి రంత నొక్కనాఁడు. 760

కం. మహామదు నలువది శిష్యులు
మహనీయులుతోడ కాబమస్జిదునను బ్ర
త్యహమును బ్రార్థన " లల్లా "
మహిమల వర్ణించి చేయఁ బయనం బయ్యేన్. 761

వ. అల్లాఁగి పెద్ద యెలుఁగె త్తి యీశ్వరుండగు అల్లా యొకఁడని నిరూపించుచు బ్రహ్మాండములగు మహాతాత్త్వికవిషయము లేకరువు వెట్టఁగిట్టని పామరులు కొందఱు అబూజహల్ ఉతబాలు పురికొల్పఁగా వారి నావలకు గెంటి ప్రహసించిరి. 762

గీ. మహమ దప్పుడు శాంతంబు మఱవకుండ
నీ నిజంబీ దురాత్ముల కేమితెలియు
నీశ్వరుం డొక్కఁడతనిఁ బూజించువారు
దారు శిలల మ్రొక్కుట చాలఁ దప్పుకాదె! 763

వ. అని వినిపించుచుండెను. కాని వానిమాట లెవరికిని రుచింపవయ్యె నొక్కఁడు. 764

కం. తన శిష్యులు దాను నమా
జునకై యరుదెంచి " కాబఁ " జొచ్చి సలుపుచుం
డినఁ జూచి ఉతబఅబుబకు
లనువా రాతనినిజంప నరిగిరి పెలుచన్. 765

వ. అపుడు మహమ్మదువారు మానవజీవిత విధానమునకుఁగల పరమార్థ ప్రతిపాదకములు వారివారిప్రయత్నములోనే కలవను ఘట్టముల నుపన్యసించుచుండిరి. అంత నా దురాత్ములు దండతాడితభుజంగముల వలె లేచి, కోపముతో రేగి చివరకుఁ గరవాలములుదూసి, యొక్కుమ్మడిగా వచ్చి మీఁదఁబడి ప్రహరింప సమకట్టుచున్నంత. 766

సీ. ఈరేడులోకాలు నేకమైపడులీల
రిక్కలు నేలఁజరించునట్లు
సప్తసముద్రాలు సాగివచ్చినయట్లు
కులపర్వతములెల్లఁ గూలినట్లు
కాలమేఘంబులు కార్కొన్న వఱడ్కని
భూమిలోపల నగ్ని పొంగినట్లు
భూరిభుజంగాలు బుసకొట్టినట్లు, రో
దసి నేలఁబడి దారితప్పినట్లు

గీ. పెద్దయార్భాటముల భయవిహ్వలముల
సమరబీభత్సమైన యాసమయమందు
మహమదును దునుమాడ దుర్మార్గులైన
నరబుమూకలు లేచి రచ్చెరువు గదుర. 767

వ. అది మహాప్రమాదంబు; భయానకము. అల్లా యే యుద్దేశమున మహమద్‌వారి నీ యిహలోకమునకుఁ బంపెనో, యది పురిటిలో సందుకొట్టినట్టు లారంభముననే మూలవిచ్ఛేదమైనచో గొప్పలోపము వాటిల్లునని 'హారిస్‌బిన్ అబీహాలా' అను మహాభక్తు డడ్డుకొని యార్యుఁడగు మహమద్‌వారికై హంతకులు గుఱిచేసిన కత్తికిఁ దా నడ్డుకొని తెగిపోయె నంత, రసూలువారు ప్రమాదము తప్పి యింటికింజని. 768

చం. అరబు జడత్వమీపగిది నాగడముల్ పొనరించె, నీ మహా
జ్వరమునకింక వైద్యమును జల్పెడి సంగతి లేదటంచు నీ
శ్వరుఁ గొనియాడి యీ మలినజాలము మాసెడిరీతి వజ్ర పం
జర నిభమైన జ్ఞానమత సంగ్రహమున్ సమకూర్తునంచొగిన్. 769

చం. ఎదఁదలపోసె హా ! యరబు హీనుల మేనుల కండకావరం
బిది గనమెందు నీకరణి హింస సురారులకైనఁ బోల దీ
మదకరులింక నాయురుల మాటునఁజిక్కి నశించునట్లు నే
వెదకెదదారి దూఱుటకు విహ్వాలమై విషమౌ తెఱంగునన్. 770

వ. అని చింతించి అల్లా నుద్దేశించి, తనకై ప్రాణములు కోల్పోయిన అబీహాలా యాత్మకు స్వర్గమును, శాంతియు సమకూఱుఁగావుతమని నుడివె, మఱియు. 771

కం. ఈవధలును నీకథలును
వావిరినెల్లెడలఁబ్రాకె భయమున నాయా
త్రోపల నడచెడు జను లెం
తో విపరీతముగ వాని నుడువుచుఁ బోవన్. 772

వ. ఈ దురంతములకుఁ బ్రధాననాయకుఁడగు అబూజహల్ మహమ్మదు వారికిఁ బినతండ్రి. వాని పేరు మొదట అబూజహల్ అని యుండి తరువాత అబూలహబ్ అని మాఱినది. అబూ యనఁగాఁ బ్రభువు. అబూలహబన పీతిహోత్రుఁడు. అబూజహలనఁ గ్రూరుఁడు, ఇవి పర్యాయపదములు. వాని భార్య 'అంజుమీన్' మిక్కిలి దుష్టస్త్రీ ఆమె మహమ్మద్‌వారియెడ మఱింత శత్రుత్వము వహించియుండె. 773

కం. ఆక్షేత్రపు ప్రత్యక్షపు
రాక్షసి యన నామె భీకరములగు నానా
కక్షలఁ బెంచుచు మహామదు
నక్షయ బాధలనుబెటు ననవరతంబున్. 774

ఉ. ఆ పెనుదోసి రక్కసి మహమ్మదువారిని దిట్టు నిత్యమున్
పాపములాడు వారి మతపద్ధతులం గడుఁ గేలిసేయు నెం
తేపరితాప మొందిన గతిన్ బతి డాసి మహమ్మదున్ నిరా
క్షేపముగా వధించుమని చెప్పుచు మార్గములందు ముండ్లఁ దా
నై పనివట్టి పెట్టును మహమ్మదుకాళ్లకుఁ గ్రుచ్చుకొంటకై 775

కం రేయుం బవలీ వగతో
నాయువతి చరింప మహమదరసి ప్రతికృతుల్
చేయఁగఁ దనచిత్తమునన్
రోయఁడు తనునామె యెంతొరోసిన నలుకన్ 776

వ. మహమ్మదు వారికి ఉమ్మెకల్సుంరొఖయా యను నిరువురు కొమరిత
లుండిరి. 777

ఉ. ఆ కుటిలాత్మురాలు తనయందలి యాప్రళయాభమైన కో
పాకృతి నారసూలు తనయామణులందగపర్చఁ జొచ్చె నా
శ్రీకర లట్టి బాధలకుఁ జేద్పడితండ్రినిజేరి చెప్ప నా
నాకలుషావహంబగు ప్రణాళికలామె యొనర్చు నన్నిటిన్ 778

వ. కాని యాతఁ డవియెల్ల వినియు నోర్చియుండుఁడని వారి నూఱడించి
పంచుచుండె నంత నాదురాత్మురాలు నేదో మిషపన్ని తనకొడుకుల
కా రసూలు పుత్రికల వివాహముచేసి వెంబడినే విడాకులిప్పించి, మోస
గించి, చెప్పరాని లజ్జ సంఘటింపఁజేసెను. అంత మహమ్మదు
వారిని మహనీయుఁడగు ఉస్మానునకిచ్చి పెండ్లి చేసెను. 779

కం. ఈరీతి నుపద్రవములు
దారుణములచేసి చేసి దారులు మూయున్
గౌరవము చెఱుచుఁ బ్రజలకు
నేరంబులుచెప్పుఁ బెద్ద నేర్పరి పగిదిన్ 780

ఉ. చేటులఁ బెట్టుచున్ జెనఁటిచేష్టలు చేయుచుఁ జెప్పరాని బల్
పాటుల నెన్నొ కూర్చుచు నపారముగా నరకాభమైన దు
ర్నాటకమాడె నందుపలనన్ మదిలోన రసూలువారు నా
నాఁటికి దుర్వ్యధంబడ; జనంబులు ఛీయని తన్నురోసినన్ 781

వ. మఱియు నా ధూర్తురాలు 782

కం. తనప్రజ్ఞ మతము గౌరవ
మును గడు సార్థకముచేసి మోసెత్త రసూ
లును దిట్టి కులము మర్యా
దను గాపాడితినటంచు దంభము లాడున్ 783

వ. ఇట్టు లాదుష్టాత్మురాలు 'అంజమీన్' పెక్కువ్యధలు మహమద్ ముస్తాఫావారికిఁ గలిగించినను వారు వానినెల్ల శాంతముతో సహించి కాలము గడుపుచుండిరి. 784

కం. కతిపయ దివసంబులు త
ద్గతి నడచిన వెనుకదాని కాంతుఁడబూజిల్
ప్రతిన వహించెను మహమద్
మతమును బరిమార్చి యతని మస్తముఁ గూల్పన్ 785

సీ. గర్భశత్రువుపోలెఁ గడకమై నెల్లప్డు
తిట్టును జంపఁగాఁ దిరుగఁబడును
నేమాటలాడిన నేబోధ చేసిన
కాదని యెదిరించుఁ గదలకుండ
నెగతాళి సేయును. హింసించుఁ బ్రహసించుఁ
గల్లలఁ గయ్యాలఁ గాలుదువ్వు
ఱాలను రువ్వు మార్గముల గోతులుత్రవ్వు
పాపంబులాడు రేపగలుకూడ

గీ. ఎన్నొ చిత్రవిచిత్రాలనేకరువిడి
జడుఁడు మాయావి పెద్దగారుడము పన్ని
విగ్రహారాధన మతంబు విడువనిట్లు
మనకుఁ బాఠము చెప్పనే యనుచుఁ గనలు 786

గీ. మహమదు గృహమునవెతాము మసలుచుంద్రు
కొందఱు ఖురేషు లతని వాక్కులను వినఁగఁ
గాని అబుజాహలన్న వాక్యముల దాఁట
కప్పుడప్పుడె కలహింపఁ గడగుచుంద్రు 787

వ. అయినను మహమద్వారు, వారిశిష్యులు నీదుష్టుల లెక్కింపక మత ప్రచారమున నిమగ్నులై నిర్విద్రంబైన ప్రతిభావిభాసమును జూపుచుండి రంత. 788

గీ. దండితాడిత భుజగ చందమునలేచి
అబుజహలు ఉత్పషీమొగై యరులుతాము
తుంటరులఁ దోడికొని వెనువెంటఁ దగిలి
వారివేధింపఁ గడఁగిరి బహువిధముల 789

వ. ఒకనాఁడీదుండగీంద్రులు మహమద్‌వారి పెదతండ్రియగు 'అబుతాలబ్' కడకేఁగి మహారోషకషాయదీధితులు కన్నుల వెడల నీరులై నిలిచి యిట్లు విన్నవించిరి. 790

కం. ఓమక్కాపతి అబుతాల్
మామతమును మావ్రతంబు మా మార్గముఁ దా
నీమహమద్ హరియించెడు
నేమందుము వానిమాన్పవే నీవైనన్ 791

వ. మఱియును 792

సీ. ఆహితాగ్నులమయి యలరుదుము ప్రతిమా
ర్చనము సదాచార శౌచశీల
ములు మనయింటను బుట్టినవే కదా
మనకన్న ఘనులు భూమిని గలారె
మనవంగడముపేరు గనినది మన ఖురేష్
జాతి దేశమున విఖ్యాతిగన్న
దందునబూతాల బాదర్శపురుషుండు
మనతాత పూజ్యుండు మక్కకెల్ల

ఆ. గీ. ఇట్టి సంప్రదాయ మీనాటి కీ రసూల్
వలనఁ బాడఁజెడు నవస్థగలిగె
వచ్చె జాతికెల్ల మచ్చలు నగుబాట్లు
వానిమాన్ప వలయుఁ బట్టుపట్టి 793

సీ. అగ్నిగుండంబుల నార్పివేయుండని
విగ్రహంబులఁగూల్చి విడువుఁ డనుచు
బలులు దానంబులు పూజలు కుంభాలు
తర్పణంబులు దేవతార్చనములు
నిత్యకైంకర్యంబు నిత్యాగ్నిహోత్రంబు
మంత్రతంత్రాలు హోమములు జపము
లవియెల్ల వలదని యవి మోక్ష మిడవని
నరకాల కీడ్చునం చఱచుచుండు

ఆ. గీ. చెప్పుఁ బెద్దపెద్ద చిత్రాలుసూత్రాలు
మతము సంస్కరింప మంచియగునె
పితృపితామహంబు వృద్ధమాదర్శంబు
మన మతంబు నగ్నికని ఘనంబు 794

వ. అని నివేదింప అబూతాలబ్ వారినూఱడించి పంపించెను. 795

కం. ఈరీతి పెక్కువిధముల
దారుణములుచేసి చాలదారులు మూయన్
దూఱిరి క్రూరులగు ఖురేష్
ధీరులు అబుజహలు తమకు దిట్టగనిలువన్ 796

వ. కాని మహమద్వారు వీరియాటంకములఁ బాటింపక యేకేశ్వరోపాసనమతమగు ఇస్లాము శాశ్వత ప్రతిభాభాసమై ముముక్షుత్వమును గూర్చునని ప్రజల కప్రమత్తుఁడై బోధించుచు నెట్టి ప్రతిఘటనలు వాటిల్లినను నవరోధములు సంఘటించినను మానక అల్లా యాదేశములఁ బ్రజలకు నివేదించుచుండెను. 797

సీ. రేయుంబగళ్లు, మైరేయంబు జూదంబు
వ్యభిచారమును బ్రతిమార్చనంబు
పరనింద యనృతంబు పరధనహారణంబు
పరదారగమనాది పాపములును
వధలును హింసలు వామమార్గంబులు
భ్రాంతులు బలులును బామరతయు
పరపీడనము గర్వగరిమ కామక్రోధ
ములు వడ్డి స్త్రీలనిందలును వీని

తే. గీ. విడిచి మొదలంట నీశ్వరవిధుల సత్య
శాంతముల జితేంద్రియత నిస్సంశయముగ
నీశ్వరుండొక్కఁడని విశ్వసించి జనులు
మోక్షమునుబొందుఁ డనుచును బోధసేయు 798

కం. నేనీశ్వరుని ప్రవక్తను
నానుడువులు 'అల్ల' చెప్పినాఁడు రసూల్ పు
రానును విని భవబంధము
లీనాఁడు త్యజించుఁ డనుచు నెంతయుఁబలుకున్ 799

వ. అదివిని పగతులగు నరబుఖురేషులు 800

ఆ. గీ. తాలు రువ్వుచుంద్రు రాయిడి కలిగింత్రు
రవ్వపెట్టి పెద్దరణముపెంచి
కలుషములు వచింత్రు కల్లాపిచల్లుదు
రరబువా ర్మహామదు దరికి వచ్చి 801

వ. ఈదుష్కార్యములఁగని యివియేనా మీపౌరుగున మీగోత్రమున మీజాతిని, మహనీయుఁడగు అబ్దమునాఫ్ వంగడమునఁ బుట్టిన నాకుఁ జేయవలసిన మర్యాద లనుచు మహమద్‌వారు వారిని దప్పించుకొని పాఱిపోవుచుండెను. మహమద్ రసూలు వారి కీ దుండగులు గలిగించిన వ్యధలు చారిత్రక మహాప్రళయపరంపరలు పెక్కులు కలవందు. 'తారఫ్‌బిన్ అబ్దుల్లా' నుడివిన కొన్నియుదంతములు వినఁదగును. 802

కం. ఒకనాఁడు మహమ్మదు వా
రకలంకుఁడు ప్రజలఁజూచి "అల్లాహో రసూల్''
ప్రకటిత మంత్రము పాడఁగఁ
బకపకమని నగుచువచ్చెఁ బామరుఁడటకున్ 803

ఆ. గీ. వాఁడబూజహాలు వచ్చె మహమ్మదు
వారి తలను రెండు బద్దలుగను
జిందెరక్త మచటఁ జేరినవారెల్లఁ
జెదరి పోయినారు చింతనొంది 804

వ. మఱియు 805

ఆ. గీ తపసుచేసి కొనుచుఁ దనయింట మహమదుం
డఁగ జహాలచటకు డాయవచ్చి
కల్లుకుండ తలను గదలకుండఁగఁ బెట్టి
నవ్వుచుండెఁ బెద్దరవ్వచేసి 806

వ. అది మహమద్ పుత్రికారత్న మెఱింగి యా కుండను దింపి తండ్రి శ్రమ నపనయింపఁ జేసెనంత. 807

సీ. ఒకనాఁడు కాబ నుద్యోగించి తత్ప్రాంగ
ణమునఁ బ్రార్థన చేయుసమయమందుఁ
గ్రూరుఁ డొక్కఁడు తలగుడ్డ రసూలుపై
వేసియీడ్చి కొనుచు వెళ్లుచుండెఁ
గాయమంతయుఁ బెద్దగాయముల్పడి నెత్తు
టేఱులుపాఱ కన్నారఁజూచి
అబుబకర్ వచ్చి యయ్యదిమాన్పి యా దుండ
గుని దెసఁజూచి యిట్లని వచించె

తే. గీ. ఈతఁ డల్లా ప్రవక్త మీ రితనిఁ జంపఁ
దలఁచిరే మీకు నీశ్వర ప్రళయమొదవి
సరగునను మీదు వంశనాశనము సేయు
నరుగుమింకను నీదు దుశ్చరిత మీఁగి 808

వ. మఱియు నచ్చటి తుంటరులు పలువురు 809

సీ. సతము పైగంబరుస్వామిని బాధింత్రు
వారి శిష్యుల కెన్నొబాములిడుచు
ఇస్లాము లెవరైన నెదుటకువచ్చినఁ
గొట్టుచుండిరి వారిఁ బట్టుపట్టి
మతము మాన్పించెడు మార్గంబు బోధింత్రు
నిరసింత్రు ప్రహసింత్రు నేరములను
గల్పింత్రు బోర్లపైఁ గఱకుఱాలను దాపి
యెండలో బోర్ల పరుండఁబెట్టి

తే. గీ. మానుఁ డిస్లా మనుచుఁ బలుమార్లు చెప్పి
పొడుచుచుండిరి సేవకపుంజ మెసఁగి
అందులోను బిలాల్బు సీనబ్బిసీను
కథలు కడగండ్ల చరితలు కలవుకొన్ని 810

వ. మఱియు బిలాక్బసీనాదాసి అబిసీనియా దేశవాసి. అబీఖలఫ్ బాని సీఁడు. వీ రిస్లామమతము నవలంబించిన కతమునఁ బెక్కు పరిభవము లకు, నగచాట్లకుఁ బాలయిరి. అబుబక రనెడు మహనీయుఁ డిది యెఱింగి వారిని వెలకుఁ గొని విముక్తులఁ గావించెను. మఱియు 811

కం. అమ్మారు నతని బాబును
అమ్మయు నిస్లామమతము నందేఁగుట దం
డమ్మునఁ బ్రహరించి మహో
గ్రమ్ముగ నిధనమ్ము సేయఁ గడగెడు వేళన్. 812

వ. రసూలువా రాదారిం బోవుచుఁ జూచి నర్మగర్భిత దీనవాక్యంబుల వారి నూఱడించి నాయనలారా! మీకు స్వర్గ మీశ్వరుఁడు ప్రసాదించుఁ గాత మని యాశీర్వదించి రంత 813

కం. ఆ తీరు దండనల పా
లై తలపగిలి యిరువురు మహావేదనతో
నాతనులఁ బాసి దివిఁ జని
రా తార్కాణములు భక్తులందఱు వొగడన్. 814

వ. ఇట్లు వేనవేలుగ వధలు క్రూరులగు ఖురేషులు అబూజహాలును బురస్కరించికొని యొనరింపుచుండిరి. కాని భక్తులలో నొకండును ఇస్లాము మతమునందలి విశ్వాసము భక్తి మానకుండెను. 815

కం. "ఒసమా" నసమాన కళా
లసిత మహాభక్తుఁ డిస్సలామును గొన నా
యసురులు ఖురేషు లతనిన్
విసిగించిరి ఱాలు రువ్వి విసవిసలాడన్. 816

వ. అందాతని పినతండ్రి ఖర్జూరపుఁ జాపల బోర్లించి యాతనిని శవసమ ముగఁజేసి చెఱఁబెట్టి ఇస్లాము మాన్ప మిగుల నగచాట్లు గుడుపుచుండెను. మహావేదనాదోదూయమానమానసుండయు నాతఁ డీశ్వరు నేకత్వము, పయంబరుని వాస్తవము నందభిముఖుఁడయి యుండ "నన్ను మీచెఱ బంధింపలేదు, మీబాధలు నన్నంటవు." అని యూఱడిల్లునంత నాఖురేష్ మూర్ఖులు మండిపడి మహమ్మదు వారి పెద తండ్రి యగు అబుతాలబునుజేరి ప్రభూ! 817

కం. ఇదియేమి యాగడము మహ
మదు మామతమును సతంబు మార్గాని పెలుచన్
దుదముట్టఁ బీకివేయఁగ
మొదలిడె నిఁకనేమి ముందు ముప్పున్నదియో. 818

వ. అని పలువిధముల వేఁడి విన్నవింప నాతడు రసూలు వారిని రావించి పుత్రా! ఇదియేమి యాగడ మీఖురేషులు మొఱలిడు నుద్యమము నీకుఁ దగదని వారింప నంత మహమ్మదు 819

ఉ. ఓ మహనీయమూర్తి యిహ ముత్తది స్వర్గమె శాశ్వతంబు నీ
భూమి జరామృతుల్ వెలయు పొచ్చెములన్ గలదిందు నీశ్వరుం
డీమహనీయ మిస్లము సృజించె ముముక్షులకెల్లఁ గానముం
డీమతమందుఁ జేరఁదగు నెల్లరు సత్యమెఱింగి వేడుకన్. 820

ఆ. గీ. నేను బ్రతికియున్న నేనాఁటికైనను
ఇస్సలాము లోకమెల్ల స్వీక
రించు మఱియు నొక్కఁ డీశ్వరుండను నిజ
మెల్ల మతమువార లెఱుఁగఁ గలరు. 821

ఉ. నేను చరాచరంబునకు నీశ్వరు డొక్కఁడు వానిఁగొల్చి వి
జ్ఞానము నొందు టర్హము; యజాండము ప్రేమమయంబు నందులో
మానవుఁడున్ స్వతంత్రుఁడను మాట నెఱింగి యిహంబు మోక్షమున్
గానఁగవచ్చునంచుఁ బురఖానును జాటెద మాటలేటికిన్. 822

సీ. ఈ ఖురేషులెగాక యీరేడులోకంబు
లాఁగిన నాఖురా నడ్డుపడదు
ఈ మూరులేగాదు దృగ్ద్రుశ్యములు వచ్చి
కాదన్న నిస్లాము కదలఁబోదు
ఈ మతస్థులెగాదు భూమి యాకాశంబు
నెదురుకొన్నను దీనిఁ గదపలేవు
ఈ తార్కికులెగాదు భూతభేతాళులు
పోరిన " ఉమ్మతు " పొదలఁగలదు

గీ. ప్రళయకాల పర్యంతంబు భద్రముగను
మాయలోనుండి దివ్యమౌ మహమునకును
బాఱునేటికిఁ జవుటికాల్వ లెన యగునె
యన్నిమతములు నొక్కటే యనఁగఁ జనదు. 823

చం. ఒక మహిమాస్పదంబయిన యోషధి జాతిని బైడిసేయు దా
నికి నిఁక సందియంబె మఱి నేరవు పోలిక లిస్సలాము కీ
సకలచరాచరంబునకు సాధకమైనపదంబు చూడ నై
హికమునకున్ బరంబునకు నెందు మతొక్కటిలేదు నమ్ముఁడీ ! 824

వ. కావున 825

సీ. ఈ ప్రాణముండిన నేఁగిన నిస్లాము
వ్యాప్తిగాంచెడుదాఁక వదలలేము
ఈ ప్రజనమ్మిన నీనాఁడు తిట్టిన
నేనాఁటికైనను నిదియెదిక్కు
ఈ ఋజమార్గంబు నేకేశ్వరత్వంబు
నీయహింసామత మీప్రతిష్ఠ
ఈ రాజయోగంబు నీత్యాగ మీప్రబో
ధాధ్యవసాయంబు ధారణంబు

తే. గీ. ఏమతంబున యందున నెఱుఁగఁబడవు
మిథ్యలును మాయలును నవిమృశ్యములును
బలులుదోషదూషితములు గలుగు మతము
పోలదెన్నడు నైహికాముష్మికముల. 826

వ. అని యిస్లామును నేతత్ ఖురాను సుధావాక్యపరంపరలను నేకరువిడి పవిత్రమయిన అల్లాపరిభాషను భాషాంతరీకరించి చెప్పి వల్లెయని తిరోహితంబై వెడలినంత. 827

తే. ఆఖురేషులకు మహమ్మదాడినట్టి
మాటలు కఠోరములగుచు నాఁటుకతన
వైరమూని బాధలఁబెట్టి పలుతెఱఁగుల
రగులఁజేసిరి కలహకారణము లచట 828

ఆ. గీ. ఎన్నియును సహించి యిది నిర్వహింతునా
అల్లకావవలయు ననుచు లేచు
శక్తివంచనంబు సలుపక యిస్లాము
బోధసేయు జనము మూఁగుచుండ 829

తే. గీ. కాని పెక్కుఁరఁజంప నాకఠినమతులు
చూడఁగాలేక మహమ ద్రసూలువారు
అనుచరులఁగాంచి స్థలముమార్పనగు ననుచుఁ
జెప్పి రశ్రులురాల పచ్చికలమీఁద. 830

తే. గీ. అగ్నికణములవలె రాలె నశ్రుజలము
జన్మభూమినివిడిచి ప్రాచ్యమునకేఁగుఁ
డని వచింప రసూలుని తనువు వడకెఁ
బ్రాప్త మేతీరు జరుగునో పలుకలేము. 831

కం. క్రూరతను ఖురేషులు మితి
మీఱి మనల బాధపెట్టి మృషలల్లి మహా
దారుణములుచేసి సదా
చారంబులు పాడుసేయఁ జను చుండంగన్ 832

కం. ఈ తీరుగన్నఁ బ్రాణము
లేతీరుననైనఁ గాచు టెంతయుఁ గష్టం
బీతెన్నును దప్పించుక
యేతావునకైనఁ బోవుటే మేలనుచున్ 833

వ. అబిసీనియా దేశము సమంజసమైనభూమి. యచ్చటిఘేలిక క్రైస్తవుఁ డైనను వినయశాలి. విజ్ఞానధన్యుఁడు. మనల నాదరించి ప్రాణముల కపాయము రానీయక శరణమిచ్చును గాన యిష్టమున్నవారు వెడలుఁడనుడు. 834

కం. కొందఱకిష్టంబును మఱి
కొందఱకు ననిష్టమగుట గుసగుసలాడన్
దొందర తొందరగాఁ బో
వందలచి రసాయముల నెపంబున వలసన్. 835

వ. అంతఁ బన్నిద్దఱుమగవారును నలువురాడువాండ్రును, లేచి అబిసీయాని దేశమునకు వలసపోవఁ బ్రయాణమై రదిరజ్జబ్ మాసము. నిశీథి. 836

సీ. ఘూకంబు లోకమూలఁ గూయుచునుండె, ను
    ల్కాలురాలుచుండె. నల్గడలయందు
అశనిపాతములయ్యె నాశాంతములను బీ
    భత్సంబు రోదసిఁ బరిఢవిల్లె
ఝంఝూనిలంబులాక్రాంతంబు భూనభో
    వీథులఁ దలక్రిందు వెట్టుచుండె
పాతాళలోకంబు పైకివచ్చెను నర
    కాగ్ని గుండాలు వాయనము లిడెను.

తే. గీ. కాలుసాగదు కటికిచీకటుల నెనసి
యడుగులు తడబడుచునుండ నబ్బిసీని
యాకు నభిముఖులై పోయి రాపదార్థు
రును బురాతన జన్మభూమిని త్యజించి 837

వ. ఇది ముసల్మానుల వలసకుఁ బ్రారంభమందు 838

కం. ఒసమాను నతని సతియ
త్యసమాన కళాధురీణయగు రొఖియాయున్
వెస నబిసీనియకునయి వ
లసపోయిరి జన్మభూమి లాగుచునున్నన్. 839

వ. దుర్మార్గులు ప్రచండమార్తాండ మండల సన్నిభ మహాకోపతాప పరీవృత మానసులు నగు దుష్టులునగు ఖురేషులదాడికి జడిసి ప్రాణభయంబున దేశాంతరములకుఁ బ్రయాణంబై పలువేసటలంగాసిచెంది పడరాని బాధలుపడి నానాఁటి కబిసీనియా దేశమును రక్షణాగారముగా నవలోకించిరది. 840

కం. పాలించుతేఁడు క్రైస్తవుఁ
డా లావణ్యంబుఁ బ్రేమ నాదర్శముగా
మేలెంచి వేఁడి విడిసిరి
శ్రీలు సుశీలములు శాంతి చేకూఱంగన్. 841

వ. అదివిని వారిమార్గ మనుసరించి మక్కాలో ముసల్మానులగు ప్రజలు మఱికొందఱుగూడ అబిసీనియాకు వలసపోయి కాఁపురములు సేయుచుండిరి. వారిసంఖ్య నాఁనాటికి నూఱుగాఁ బరిగణింపఁబడెనంత. 842

ఆ. వె. నెనరు మీఱవారు నిత్యకళ్యాణంబు
పచ్చతోరణములఁ బరగుచుండి
రబ్బిసీనియా ప్రయాణం బరబ్బు ము
స్లిమ్ము లాటపట్టు చేసికొనిరి. 843

వ. ఈ యుదంతము మక్కాఖురేషులకుఁ దెలియఁగా, 'ఉంరుబిన్ ఆస్ అబుల్లాబిన్‌రచయ' యనువా రబిసీనియాకుఁబోయి రాజును దర్శించి పెక్కు పారితోషకములు సమర్పించి సంవిధానముచేసి. 844

ఉ. నీవుమహామహుండవు వినిర్మల తేజుఁడ వందరాని నీ
భావములున్ బవిత్రములు పార్థివ! మా యరబీయపామరుల్
నీవసుధన్ వసించుటకు నేకరణిన్ సహింతు వయ్యయో
నీవిఁకనైన వీరలను - నెట్టనత్రోలుము తొంటివీటికిన్. 845

కం. వీ రపరాధులు కడు దు
ర్వార పురాతన మత మనివార్యము దావిన్
దూఱి వినూతన మతమునఁ
జేరిరి పురికెల్ల నిందచేకూఱంగన్ 846

వ. కావున 847

తే. గీ. దోష దూషితులీ మహాద్రోహు లరయ
జాతిని దిరస్కరించి నైజమగుభక్తి
వ్యక్తిప్రతిమార్చనంబులుఁబాసి వేఱు
మతము ధర్మంబులోఁ జేరు మానవుండు
దండనార్హుండు చూవెయుద్దండుఁడయిన 848

వ కావున నీపురినుండి యీపాషండులఁ బాఱఁద్రోలుము. లేనిచో నీమత తిరస్కారదవాగ్ని మీభూమింబ్రాకిన నావల నార్పుట కెవరితరమును గాదని పెక్కుసాహసవాక్యంబు లాడిన నంత, అబిసీనియా సార్వభౌముఁడు వలసవచ్చిన వారిం గబురంపి యుదంత మేమని యడిగినంత. 849

తే. గీ. అరబునుండి వలసవచ్చి యబ్బిసీని
యాను విడిసిన యాముసల్మానులందు
"జాఫరెతయరు" ముందఱ సాగి మోక
రించి పేరోలగంబులక్షించి పలికె 850

ఆ. సార్వభౌమ ! మమ్ము సభకురావించి నీ
వడిగినట్టి ప్రశ్న లర్థమయ్యె
మేము మున్ను తమములోమున్గి యుంటిమి;
మావిధంబు దుఃఖమయముగాదె. 851

కం. ప్రతిమలఁ గొల్చుటయును ద
ద్వ్రతములు బలియాసవంబు వ్యభిచార దురా
గతములు సలుపుచుఁ బాపపు
బ్రతుకును సాగించుచుండవలసెను మాకున్ 852

కం. చిక్కిన పేదలధనమును
ముక్కడ్డు యపహరింత్రు పొరుగుసతుల బల్
టక్కరి తనములు సలుపుచు
రక్కసులయి కయికొనెద రరబ్బులుగంటే 853

వ. అట్టి మూర్ఖులమగు మమ్ము జ్ఞానమార్గంబులకు మరలించుట కొఱక మహా పురుషుని మాలో నీశ్వరుఁడు సృజించె. 854

కం. ఆతం డుపదేశంబునఁ
బాతకములు బలులు వధలు ప్రతిమార్చనముల్
జాతి మత కలహ కలుష
వ్రాతంబులుమాన్పి నీతివర్తన గఱపెన్ 855

కం. నమ్మక, మనృతమ్ములు నె
పమ్ములులేనట్టి ధర్మమార్గంబును దై
వమ్మొక్కండను భక్తి ప
థమ్మను బోధించె మహామ దఘములువాయన్ 856

కం. ఋజుమార్గములకు ధరణీ
ప్రజలను మరలించి యీశ్వరైకత్వమ్మొం
దజితమని చాటి విజయ
ధ్వజమెత్తె రసూ లరబ్బు వసుధవడంకన్ 857

వ. మఱియు నాయరబు పూర్వమెట్టిదైనను నేఁడు 858

ఉ. ఆవసుధామతల్లి తనయందు సువాసన లుప్పతిల్ల నా
నావిభవాస్పదంబు సుమనస్సముదాయము చేరరాఁగ వాం
ఛావిలసత్ కళాకలిత సంగతి శ్రీమహమద్రసూలుతే
జోవిజితార్యముం డచట శోభిలుప్రేమ నుషస్సుకై వడిన్. 859

వ. అతఁడు మానవలోక కళ్యాణదాయకుఁడు. 860

ఉ. పుట్టువునుండి మంచిగుణముల్గలవాఁడు, మహానుభావుఁ డే
పట్టుననేని ధర్మమును బాయక, తన్నెదిరించు కట్టిఁడుల్
పెట్టెడు సిల్గులోర్చుచు వివేకము తెల్పెడు మేల్ప్రవక్త్రృ స
ద్రమాట్టు రసూల్మహమ్మ దలరారు నరబ్బును నుద్ధరింపఁగన్ 861

కం. ఆమహనీయుని నీతి మ
హామార్గము ధర్మనిరతి యారబు లెఱుఁగన్
వేమాఱతని ప్రభావము
లే మన్నించెదరు జనము లేమఱకుండన్ 862

వ. ఆమహనీయుఁడు మమ్ముఁబిలిచి 863

మ. ఉపదేశించెను దేవుఁ డొక్కఁడని యుద్యోగించి తత్పూజనే
యుపపాదించె నుపాసనాక్రమముతో నూహించె నాధ్యాత్మిక
స్వపదంబంతయు విగ్రహార్చనము దూష్యంబంచు దానాది కం
బుపవాసంబులు ముఖ్యధర్మములుగా నుద్బోధముల్ చేసెడున్. 864

వ. 'కల్మా' మంత్రము నమాజు, ప్రార్థనము, జకాత్ 'దానము' రోజా ఉపవాసము, హజ్ యాత్ర లనునైదుతెఱంగులు గల కర్మములు విధించి సత్యవ్రతులై వానిననుష్ఠింపలయునని యుపదేశించె మఱియు నిట్లు బోధించు. 865

ఆ. ఒరులు దాచుకొన్న నెరసైనఁ దిరిగి వా
రలకుఁజెందఁ జేయవలయు నిరుగు
పొరుగువారిఁజుట్టములఁబ్రేమ మెయిఁజూడ
వలయుఁ జేతనైన వఱకునరుఁడు. 866

వ. కావున రసూలువారి ప్రబోధము నానాఁటికి ఇస్లామ్అను పేరవ్యాప్తి గాంచెను. 867

"ఇస్లామ్"

ఉ. అన్నిటికన్నగొప్ప మహిమాస్పదమైన మహత్త్వమొందు దా
నున్నది యాఖురాననెడు నుత్తమగ్రంథము దైవదత్తమై
సన్నుతమై పవిత్రమయి శాసనమై సచరాచరంబులో
నున్నరహస్యముల్ దెలుపుచున్నది కేంద్రముగాఁగ సృష్టికిన్. 868

చం. మతములు పెక్కులీధరణి మానవులున్ రచియించి రందులోఁ
గృతకములైన ధర్మములనేకముఖన్నవికాని యిస్లామ్
మతముసమస్త మీశ్వరుని మార్గము; మార్పు వహింప దెప్పుడీ
ప్రతిన మహమ్మదాడెను బ్రవక్తసుదానసె నేరు కారనెన్ 869

చ. భజనలుచేసి చేసి భగవంతునిఁ గాంచఁగలేరు మూర్ఖులీ
ప్రజలు తమఃప్రవృత్తి భవపాపమలీమసమైన కర్మపుం
గ జిబిజినిన్ "నమాజ" ను నగాధ వినిర్మల యోగశక్తిచే
రజమొనరించి యీశ్వరుని రాజ్యముగొందురటంచుఁ దెల్పెఁదాన్ 870

చ. గగనము నెక్కిపోయి దివిఁగాంచి సురాళినెఱింగి స్వర్గపున్
సొగసునుతించి యీశ్వరునిఁజూచి యభేదమహాపదార్థ
రా గగరిమ నైక్యరూపమునఁ గైవసమున్ బొనరించి సృష్టిసో
యగము 'మెరాజ్' పదానఁగొనియాడె మహమ్మదుభక్తకోటినిన్ 871

శా. ఏతేజంబుననెల్ల తేజులును నెంతేతేజమున్బొంది యీ
భూతవ్రాతము తేజమొందుటకును ద్యూతంబునుంజెందెనో
యాతేజంబున భౌతికంబును యథార్థార్థంబు 'అల్లా" నుగాఁ
జేతంబందుఁదలంచి యొక్కడనుచున్ జెప్పెన్ రసూలెంతయున్. 872

ఉ. నైతికరాజకీయములనంత మహామహనీయతత్త్వసం
జాతరహస్యమార్గములు సాంఘికరూపసముత్సవంబులం
ద్యోతకమున్ బొనర్చితనతో సరిబోధకు లుండరంచు వి
ఖ్యాతి గడించె నెంతయు మహమ్మదు శాశ్వతమైవెలుంగఁగాన్. 73

తే. గీ. అందులో గొప్పసత్యంబు లలరుచున్న
వందులో గొప్పజ్ఞానంబు నలరుచున్న
దీశ్వరుని యేకతను ప్రబోధించె మహమ
దెవరుచెప్పురహస్య మింకేమిగలదు. 874

తే. గీ. ఒక్కఁ డీశ్వరుఁ డనుటలోనున్న మర్మ
మాగమంబులమతము నధ్యాత్మవాద
ఘనమహాసౌధపుఁబు నాదిఁ గదిపివేయఁ
దలఁకి నిర్విణ్ణులై జనుల్ నిలువవలసె. 875

శా. లేఁడా స్వర్గమునందు లేఁడుభువిపై లేఁడా పయోరాశిపై
లేఁడా జాలను గుళ్ళగోపురములన్ లేఁడా ఖగోళంబులోఁ
దోడై యీశ్వరుఁడెప్డు భక్తజనహృద్వ్యోవీథివర్తించునం
బాడెన్ యౌగిక దృష్టి శ్రీమహమదధ్యాత్మన్ విలోకింపుచున్. 876

సీ. ప్రజలందు భ్రాతృభావంబులు నెలకొల్పె
నశిథిలరాగ రసానుభూతి
స్త్రీలందు స్వాతంత్ర్యజీవితంబునుగూర్చె
శౌచశీలాచారసాధనమున
దాయభాగంబుల ధర్మంబు నిలిపెను
బడఁతుల కర్థంబు పంచియిచ్చి
విగ్రహారాధనా విషవృక్షమును గూల్చెఁ
గూఁకటివేళ్ళతోఁ గ్రుంగిపోవ

తే. గీ. ఆసవముఁ గూల్చె వ్యభిచారమణఁచివైచె
హింసఁ బరిమార్చె విద్యాప్రవృత్తినిలిపె
శాంతినెలకొల్పె నెల్ల దిశాంతములను
శ్రీమహమ్మదుస్వామి జేజేయనంగ 877

ఉ. నొష్టనునేలమోపి తననోట "కలీమ" పఠించుచున్ మహా
నిష్ఠఁదపస్సమాధినెద నిల్పిపరాత్పరుముంగలన్ బద
భ్రష్టుఁడుగాక యావెలుగు భావములోఁ దలపోసెనేని యీ
సృష్టిని నాత్మనున్ దివిని నీశ్వరునిన్‌గనవచ్చు భక్తుఁడున్. 878

ఉ. ఈగతి నీశ్వరున్‌దెలియ నిద్ధవివేకము ధర్మమార్గమున్
రాగరసంబుతోడను ఖురానుపఠించి నిజంబుగా మహా
యోగుల కందరాని విమలోక్తి నమాజను కర్మపుంబరి
త్యాగ పథంబునేర్పిన మహమ్మదులక్ష్యముగాఁదెయన్నిటన్. 879

శా. సంసారంబు పరిత్యజించిన మహాసన్న్యాసులున్ వైభవో
త్తంసుల్ రాజులు నిమ్నజాతులను భేదంబెల్లఁబోనాడి వి
ధ్వంసాపాదక మార్గముల్ గడిచి విశ్వభ్రాతృభావంబు ని
ర్హింసాసక్తి నిజానురాగములు నేర్పెన్ శాంతి "ఇస్లామ" నన్ 880

మ. ఇసలామన్న పవిత్రధర్మము మహాస్వేచ్ఛాప్రశాంత ప్రభా
లస దుద్వేగ కళాప్రపంచ కలనాలావణ్య సంవాసితం
బున మానోన్నత దివ్య భవ్యచయమధ్యాత్మైక తత్త్వంబు నీ
దెస "అల్లా" ను గ్రహింపవచ్చును మనోదీక్షప్రభావంబునన్. 881

చ. చలనము లేనిదీశ్వరుని సత్యము జీవరహస్యమీ జగ
త్కలన మెఱుంగఁజేయునది తాత్త్వికమైనది యిస్సలాములోఁ
గల మహిమస్వరూపములఁగాంచిన నైహిక పారమార్థికం
బులు సమకూడు శాంతమును మోహవిదూరమునైన పద్ధతిన్. 882

ఉ. ఎందఱో యెన్నొమార్గములు నెన్నియొనీతులుపన్యసింతు రిం
కెందఱొ యెన్నొధర్మములు నెన్నియొ యుక్తులుగూర్చి యీశ్వరుం
జెందగ వచ్చునంచును వచింతురు తార్కికపద్ధతిన్ నిజం
బెందునెఱుంగరాదు పరికింపఁగ నీయిసలాము తక్కఁగన్ 883

ఉ. ఏల వృథాశ్రమల్ పడుచు నీశ్వరుఁగూర్చి తపంబుచేసి మి
ధ్యాలప దుర్విదగ్ధులయి తత్త్వములోని యథార్థమారయం
జాలక భ్రాంతిపాలగుచు జన్మమనంబడు శూన్యభాండమున్
గాలహతిన్ బ్రభిన్నమయి నష్టముగాఁబొనరింతురార్తులై. 884

ఉ. కాలము నమ్మరాదు చిరకాలము మానవులందరీ జగ
జ్జాలము భ్రాంతిమూలమయి చావునుదెచ్చుచు నున్నదీ మహా
కాలుజయించుమార్గమును గాంచెడు కోరికయున్న నిస్సలామ్
శీలములన్ 'నమాజును' విశిష్ట 'ఇమానును' నేర్వఁగావలెన్. 885

సీ. 'అల్లా' యొకండని యంతరంగంబున
నేనాఁడు నమ్మిప్రార్థింపవలయు
అల్లా ప్రవక్త మహమ్మద్రసూలని
యెంతయు మది విశ్వసింపవలయు
అయిదుపూటలు నమాజధ్యాత్మ విద్యతో
నిద్ధతపంబు సాగించవలయు
ప్రతివర్షమును నుపవాసంబు ముప్పది
దినము- చేసెడి దీక్షవలయు

గీ. ధనము గలిగెనేని దానంబు వలయును
హజ్జనియెడు తీర్థయాత్ర వలయు
నిట్లు పయి విధులను నేర్పొద్దు నొనరించు
వారు పాయఁగలరు బంధచయము. 886

ఉ. శీలము నీతియున్ నిజము చెప్పువ్రతంబు యథార్థవాదమున్
దాలిమియున్ బ్రశాంత సముదార గుణంబులుగల్గి మోసమున్
బాలిశవృత్తిమాని సముపాసిత సత్యపథంబునందు నే
కాలము నీశ్వరున్ గొలుచు కర్మమె ముక్తి రసూలు చెప్పెడున్ 887

తే గీ. ఎల్లవారు సమానమే యెడలనైనఁ
బ్రభువు బానిసభేద మీశ్వరునికెందు
లేదు గాన మీరును నుంచరాదటంచుఁ
దఱచుబోధించు నారసూల్ ధరణిప్రజకు 888

తే. గీ. స్త్రీలు తల్లులు జనులు భ్రాతృవరులంచుఁ
గడుఁబవిత్రభావంబులు గలుగువారె
యలరి ''ఇస్లాము'' నిర్వాణమందఁగలర
టంచు బోధించు నారసూలవని ప్రజకు 889

సీ. లా ఇలాహాఇల్ల లాయటంచును ''కల్మ''
వోరార సతతంబు నుడువవలయు
వివిధ కర్మములందు బిస్మిల్లహిర్రహ
మానిర్రహీమని పూనవలయు
అల్‌హందొలిల్లాహ అని నమాజున సూర
పాతెహాపఠియించి పరఁగవలయు
వహదహూలాషరీక్ లహూయని యేకేశ్వ
రోపాసనము సేయుచుండవలయు

తే. గీ. ఇట్టు లిస్లాము మతము నర్థించి ప్రేమ
పాఠములునేర్పి విజ్ఞాన పక్కిగూర్చి
మానవోద్ధారకుండన మహినివెలసి
మలినములు మాపె శ్రీరసూల్ మహమదెలమి 890

వ ఇంత మాత్రంబునకు మాజాతి మాపైఁ గలహించినది. పెక్కుకడ గండ్ల పాలుగావించి దేశభ్రష్టులనుజేసి మావెన్నాడి యీమీయాస్థానమునఁ దలదాఁచుకొన్నను వచ్చి యపవాదంబులు నెపంబులు పన్ని యాపదల పాలుసేయ సమకట్టుచున్నారు. వారిబారినుండి మమ్ము తప్పించిమీప్రేమామృతధారాప్రవాహమున మమ్ముద్ధరింతురను పేరాస మిమ్మాశ్రయించినారము. మా కన్నివిధముల శరణమై కాపాడఁగల తేఁడవని యీశ్వరుండగు అల్లాను ద్దేశించి యీవేగు సాగించితిమని 891

ఉ. కన్నులనీళ్లు వాడఁ దమ కష్టపరంపరలెల్లఁ జెప్పునా
ఖిన్నుల వాక్యమొక్కొకటి కించనుగూర్పఁగ తేఁడు చూచి యా
పన్నులఁ గావ మావిధి; నిపాతదురంతవిషాదమిందు మీ
రున్ననురాదు నిర్భయతనుండుఁడు పొందని చెప్పవారలున్ 892

కం. కనికరమును ప్రేమము నొరు
లనుగూర్చి సహాయపడుట, లలనలయెడమం
చిని గౌరవించుటయు మృష
లను మానిపి మంచిత్రోవలను జూపించెన్ 893

కం. వధలును నపహరణంబులు
నధములతోఁ బొత్తు కలుషమనృతము కితవ
ప్రథిమము నాసవపానము
వ్యధలను వర్జింపవలయునని బోధించెన్ 894

వ. అట్టి వన్నియు మేమాచరణమందుఁ బెట్టుచున్నాము, మఱియు 895

కం. దేవుండొకఁడని కొల్తుము
యేవి నిషేధింపఁ బడెనవేమియు ముట్టం
బోవము మంచికిఁ జెడ్డకు
నావిశ్వాత్మకుఁడెయంచు నర్పింతు మెవక్ 896

వ. అని మఱియు నివేదింప విని, అబిసీనియా చక్రవర్తి కన్నుల నుండి బాష్పకణములు రాల నారంభించెను. అయ్యవసరంబునఁ దక్కుంగల సభ్యులను నార్ద్రిహృదయంబున నెంతయు వగచిరి. అంత నా ముస్లిములు ఖురానులోని కొన్ని సూక్తముల వినిపింప నాధరణీశుఁ డిది మానవాసాధ్యమైన యీశ్వరవాణి మున్ను "మోసేప" యుగంబునకై యవతరించిన 'తౌరేత్' వంటి పవిత్రగ్రంథ మని హర్షించి 897

కం. ఈమహమద్నే బైబిలు
లో మాక్రీస్తుసుడివెనుకనలోకమహా వి
ద్యా మహితులు ప్రవక్తల
లో మాన్యుఁడటంచునుభయలోకము లెఱుఁగన్ 898

వ. అని చెప్పనదివిని యరబు ముస్లిము నాయకుఁడగు 'జాఫరెతయార్' ఖురానులో ఏసుక్రీస్తు నభినందించు మండలములు, ఋక్కులు నుద్ఘోషించి చదివెను. 899

కం. ఆ యేసుక్రీస్తుని కథ
వ్రాయుటలోఁ గలుగు ప్రేమ వా
క్యాత్మకమౌ గేయము మానవహృదయ
ప్రాయికమగు జడతఁబాపుఁ బ్రజలకు నెల్లన్ 900

శా. ఏసుక్రీస్తు మహానుభావుఁడనఘ స్వేచ్ఛావిహారక్రియా
వాసో_త్తంస విలాసభాసుర కళాస్వర్గీయగానంబులో
మోసెత్తన్ దనప్రేమపాఠముల నుద్బోధింపఁగా భక్తివి
శ్వాసంబుల్ ప్రకటించి ప్రాణముల సోపానాల నర్పింపఁడే 901

తే. గీ. ఇట్టి పుణ్యకాలముననేఁ బుట్టుటన్న
నది మహాభాగ్యమనితేఁడు హర్షమొంది
మక్కరాయబారుల సభామందిరమును
వెడలనడిపెను బెడచెవి నిడిన పగిది 902

వ. మఱియు మక్కాఖురేషుక్రూరులపోరు పడలేక యెట్టకేలకు 'అబూ బకర్' అను మఱియొక ముస్లిముశ్రేష్ఠుఁడు అబిసినియా ప్రయాణమై 'బరల్నుమా' వఱకు వచ్చెనదివిని "ఇబనుల్దగనా" అను నతఁడు వచ్చి వారించి 903

ఆ. ఓ అబూబకర్ మహానుభావుఁడ పీవు
వలస పోవవలదు; పాపులెన్ని
యాడనిమ్ము పువ్వువాడకుండ నినుఁగా
పాడుదునని పూటపడెదనేను 904

వ. అని బాసాడి మరలింప అబూబకర్ నిలిచిపోయెను. తరువాత రెండు న్నర నెల లగుసరికి 905

సీ. గాలిధూళినిలేపి గగనభాగంబెల్లఁ
గప్పి బ్రహ్మాండంబుఁ గదిపినట్లు
పుష్కలావర్త సముద్రాంతమేఘ పం
క్తులువచ్చి కార్చిచ్చు కురిసినట్లు
కాఱుచీకట్లు ముక్కారు వర్షాలతో
వార్ధులుముంచి యేపారునట్లు
దావాగ్ని దగ్ధ నిద్రాముద్రితంబైన
ప్రళయంబు పురుడించి వచ్చినట్లు

గీ. నీలివార్తలువచ్చి దేశాలుప్రాకి
పెద్దరాజ్యాలు తలక్రిందుపెట్టివేయు
నట్టివాతావరణ మరికట్టవలయు
ఱేఁడు ప్రజలను గాపాడ వేఁడునపుడు 906

వ. మహమ్మదు వారికిని, మక్కాలోఁ గలహించు ఖురేషులకును నైక మత్యము కుదిరినదనువార్త నానాఁటి కబిసీయాయందు వ్యాపించినది, అది 'జాఫరెకరార్' విని తనతో వచ్చిన వారిని బ్రయాణముచేసి మక్కా చేరునంత. 907

కం. నీలాపనిందె కాని ని
జాలాపము సుంత గానఁజాలక యెదలో
నాలోచించుచు వగచుచు
వైళంబ ప్రవేశమైరి వారలు మక్కన్ 908

వ. వారివెంట నబిసీనియాకు వలసవచ్చినవారెల్లఁ గతిపయదివసంబు లలో మక్కాచేరి విడిసిరంత 909

ఆ. గీ. జన్మభూమియెంత సామాన్యమైనను
విడుచుటన్నఁ బెద్దవేదనయగుఁ
దిరిగి చేరుటన్నఁ దెలియదుగాని యా
చెలువు చెప్ప నెవరికలవిగాదు. 910

ప్రాపంచిక వాంఛలు

వ. మక్కాలోఁ గలహప్రేరితులు మహమ్మదు నవలోకించి నచ్చెరువడి
యిదియెంతయు వింతయని తలపోసి 911

కం. మముఁజూచి వెఱపఁ దేమియు
సమన్వయముగఁ దన మతము సాగించును నిం
క మనము చేయున దేమని
తమలోఁదా మనుకొనిరి పెద్ద తగవులు పడుచున్ 912

వ. మఱియు నబ్సీనియా వెడలిపోయినవారును దిరిగివచ్చి మక్కా విడి
సిరి. వారందఱు ముసల్మానులు. 913

కం. పేరోలగంబు దీర్చియు
దారుల జనువారి బుద్ధి తల్లడపడ వి
స్ఫార వినూత్న కథాసం
స్కారంబులఁ దత్త్వబోధ సాగించునదే । 914

వ. కావున నీతనితోఁ గలహించుటకన్న మనప్రాచీన విగ్రహారాధన
సాధనంబైన మతమును దూఱని దారిని మన మతని నిమక్కాకుఁ
బట్టాభిషిక్తునిఁ గావించి పూజించుదమని నిశ్చయించిరి. అంత "అగ్బా"
అను ప్రధాని మహమ్మదువారిని సందర్శించి. 915

ఉ. ఓయి మహానుభావ ! 'సుగుణోజ్జ్వలతేజ ! చరాచరాత క
స్థేయ విరాట్స్వరూప సముదీర్ణవిధంబు లెఱుంగు నీకు మే
మే యననేల యీ యరబుమేదిని చెప్పున దాలకించి నీ
వై యధికారముల్ సలుపవచ్చెదవే యని విన్నవింపఁగన్ 916

వ. మహమ్మ దవనతవదనుఁడై యది యేమన 917

ఉ. మాది పురాతనంబు ప్రతిమార్చన మార్గమునందు నీవు కా
లూది ప్రపంచవాంఛలకు లోపములేని తెఱంగున న్నిజా
మోదమునన్ జరించుము ప్రబుద్ధులు మెచ్చఁ ద్వదీయ మార్గమం
దేదియుముక్తిలేదు యిదియెంతయు నారయుమన్న నాతఁడున్ 918

ఉ. నాకుఁ బ్రపంచవాంఛల మనంబున నిచ్చ జనింప దింత ; యీ
లోకులు కామషట్కముల లోలత్మైఁ జరియింత్రుగాని తా
మేకరణిన్ బరాత్పరుని నెర్గి తరించెదు నట్టిదారికై
శోకవహింప రీవిధము చూడఁగ దుఃఖమువచ్చు నాకొగిన్ 919

సీ. ఏయూరఁజూచిన నిహము పరిసారంబు
సాగింపవలెనని సాగువారె
యేపల్లెఁగాంచిన నీహాప్రకారంబు
నెఱవేర్చుటకు నేదఁ బఱపువారె
యేమూల వెదకిన నిద్ధసంస్కారంబు
లను స్వార్థములకయి పనుచువారె
యేతెన్ను నరసిన నీ పొట్టకూటికై
తప్పుమార్గంబులఁ దనరువారె

తే. గీ. ఇంక నీశ్వరుండేమి పూజించుటేమి
యతని యేకత్వ సిద్ధికై యరసి కొంత
త్యాగమును జేయవలదె సత్యమును వదలి
విగ్రహంబులఁ గొలుతురే వికలమతిని. 920

కం. అధికారములును బదవులు
నధిక మహాభాగ్య మైహికా వాప్తికె స
త్పథమున నీశ్వరు నేక
త్వధర్మమార్గంబుఁ జేరవలదా ? సుగతిన్ 921

వ. అనిన నామక్కావాసులు. 922

ఉ. ఈశ్వరుఁ డన్నిటన్ గలుగునేని శిలాదులయందు లేఁడె యా
శశ్వదనూన విగ్రహము సాక్ష్యముగా గుడినిల్పి పూజదా
విశ్వజనీనతావిభవ విశ్రుతమై ఘటియింపఁజాలదే
శాశ్వతముక్తినిన్; మనసుశాంతియెగాదె పరంబు ముస్తఫా! 923

వ. అనిన 'ముస్తఫారసూల్' 924

ఉ. ఈశ్వరుఁడన్నిటన్ గలుగు నేకముఖానఁ దదీయ లక్ష్య మీ
విశ్వమెఱుంగరానిదది వెట్టిగజాలను బెట్టెదేని నీ
శాశ్వతముక్తి కడ్డమయి చావుఘటించుఁ బునాదినుండి యే
కేశ్వరబుద్ధి రావలయు నింత వచించెదుదేమి జ్ఞానికిన్ 925

వ. కావున 926

కం. నేనా యీశ్వర విజ్ఞా
నానూనప్రతి పదార్థమగు సాయుజ్యం
బీనాఁడు చెప్పవచ్చితిఁ
గాన, ననున్ దెలిసి తెలివిగాంచుఁ డటన్నన్. 927

వ. ఇట్లు ఖురానులో 928

కం. అల్లా ఖురఆను విరా
జిల్లఁగ ధర్మంబు నిర్వచించె ఖలుల్ రా
నొల్లరది వినుటకై నను
దల్లడపడి తప్పుత్రోవ త్రొక్కుచుఁ గరమున్ 929

వ. అనినఁ గొందఱు మహహమ్మదు వారిం జూచి 930

కం. నీవును మేమును నొకటే
కావున నీవేమి చేయఁగలవని కొఱుల్
కావరముతోడఁ బలికిరి
దేవునిఁ దెలియంగలేక తెంపరు లగుచున్. 931

వ. అప్పుడు మహమ్మద్ వారిట్లు చెప్పిరి. 932

కం. నావద్దకు నీశ్వరుఁ డా
యావేళలవార్త లంపి యజ్ఞానుల నా
నావిగ్రహార్చకులఁ దన
త్రోవకు రప్పింపఁ బుణ్యశ్రుతులను నేర్పున్. 933

వ. కావున 934

కం. ఆయల్లానే తప్పు మ
ఱేయీశ్వరునిన్ భజింప నెసఁగదు ; శరణం
బా యేకేశ్వరుఁడే యని
యే యెడ ధ్యానింపఁబరము నిహమున్ గలుగున్. 935

కం. ఖలులెఱుఁగరు దానమునన్
గలమేలను ముక్తిమార్గ గామిత్వము "మూ
సలమాను" లెఱిఁగి ధర్మం
బు లొనర్తురు వారినంటి పోవుటతగదే ? 936

వ. మఱియు మహామదువారా కూళల నుద్దేశించి యిట్లు పలికెను. 937

ఉ. ఓరి దురాత్మలార ! విభవోన్నతు నీశ్వరు నీసడించి దు
ర్వార దురంతదుఃఖములఁ గ్రాఁగఁగఁబోకుఁడు రెండునాళ్ళనున్
జేరి విశాలవిశ్వము సృజించెఁ జరాచర భూతకోటి నె
వ్వారికి శక్య మీబలము వానికెగాని మఱెందు నున్నదే ! 938

కం. అతఁడే శరణము రక్షకుఁ
డతఁడే సకలాంతరాత్ముఁడతఁడే ; అల్లా
యతఁడే యిహమును బరమును
నతనికి మఱిసాటియున్నె యాదర్శములన్ ! 939

వ. అని మహామహిమాస్పదములైన ఖురానులోని సూక్తములు శ్రీరసూలువారు చదువ విని, 'ఉ త బ' అను ఖలుఁడు 940

ఉ. ఏది వచింప నేమనుట కేమియు దోఁపని వాని భంగియై
వాదము మానియా ఉ త బ వైశమవింతగ మాఱిపోయి యు
న్మాదునిఁబోలె లేచి యజమానుల డాసి మహమ్మదన్న నే
దేదొపచింత్రుగాని యతఁడెక్కడ తక్కినవార లెక్కడన్. 941

ఉ. ఆమహనీయుజోలి కొకరైనను బోవకుఁ డాతఁ డీ యరబ్
భూమిని దప్పఁబుట్టె మనబుద్ధులుమాఱి తదీయబోధచే
క్షేమము నొందకున్ననది కేవలమున్ మనప్రాప్తియే; మహా
స్వామిని నిందచేయు టనఁ బాపము సుందని పల్కె గట్టిగన్. 942

కం. ఆతఁడు నోట ఖురానును
నాతతముగ నిర్వచించునప్పుడు రోమ
వ్రాతము పులకాంకితమై
చేతోమోదంబొనర్పఁ జెప్పఁగఁ దరమే? 943

సీ. గాలిచలింపదు కదలవు నదులు పు
ర్ఖాను పఠించు నక్కాలమందు
యుడుపతి చనక తా జడిమనునుండు పు
ర్ఖాను పఠించెడి ప్రస్తవమున
ధూళిరేగదు నభోద్యుతులు మ్రాన్పడును పు
ర్ఖాను పఠించు సంరంభమునను
రిక్కలురాలును దిక్కరుల్ బెదరు పు
ర్ఖాను చదువు పవిత్రంపువేళఁ

తే. గీ. జెప్పనేటి కజాండంబు సృష్టికదలి
పోవుచుండు పుర్ఖాను మార్మ్రోయఁగాఁ బ
ఠించుచున్నప్పు డెంతకఠినుఁడయినను
గరఁగు నినుకరముల మంచు విరియునట్లు. 944

కం. ఆధారాపాతము వి
ద్యాధరులకు రాదు గీత తాత్త్వికమగు వి
ద్యాధుర్యము మాధుర్యము
సాధకున కెగాని తెలియఁజాలదు సుండీ ! 945

కం. మహామదును దిట్టఁగూడదు
ప్రహసింపఁగఁ బోలదతని పద్ధతిపై ని
స్పృహులమయి యుంట మంచిది
యిహపరములు గలుగు మనకు నితరుల కెలమిన్ 946

వ. అని పెక్కువిధములవినుతించ నచ్చటి దురాత్ములు విని లేచి 'ఉతబా'
నుద్దేశించి 947

కం. మతిపోయెఁ బాపమీఖలుఁ
డుతబాపై మహమదేమి యూఁదెనొ మంత్రా
లతనికిఁ దెలియనివుండవు
కుతుకంబున మరులు మందుకూర్చెనొ యేమో ! 948

ఆ. గీ. నిన్న మొన్నదాఁక నేఁటిదాఁకనుదిట్టి
కొట్టవచ్చు నుతబకులము మఱచి
పొగడుచుండె మహమద గణితవేత్తగాఁ
గాలమెంత మార్పుగలుగఁజేయు ? 949

వ. అనిపలికి ఖురేషులు లేచిపోయిరంత మఱికొంద ఱిదిపనిగాదని 950

కం. అతిచిత్రం బర్థములకు
నతివలకున్ విభవములకు నాతిథ్యములన్
మతివిడిచి మతము మానఁడు
ప్రతిమలకున్ మ్రొక్కఁ డెంతవాఁడో గదరా! 951

కం. అబిసీనియపోయిన యా
రబులు తిరిగివచ్చినారు రారాజులనే
నుబుసులఁ దనయెడఁజేర్చుచుఁ
గబురులుచెప్పును రసూలు కతపులియేమో! 952

వ. అని వితర్కించి తాము మహమ్మదు పినతండ్రి యబూతాలబ్ కడకేఁగి యతని మూలమునఁ గార్యమును సాధింపఁదలంచి యాతనితో 953

సీ. నీకుమారుఁడు మాకు రాకాసి కైవడి
మా మతమర్యాద మట్టుపెట్టె
నేనాఁటికిని మా దుకాణాచివిగ్రహా
రాధన వలదని బోధసేయు
నానాఁటి కాతని నాటక మీవీటఁ
జెలరేగి మమ్ము వంచింపఁ దొడఁగెఁ
గథ యెదురు తిరిగెఁ గాదనకీవు నీ
వాతని దిద్దెదవా? ప్రబుద్ధ
గీ. మతిని మాకిష్టమగురీతి మందలింపు
మట్లు కాదన్న మిముఁ గులమందువెలిని
వేసి హాషమువంశానఁ దీసివేసి
వాసిచెడగాసి పెట్టఁగావచ్చినాము. 954

వ. అని పలుకఁగాఁ బరాక్రమముతోనుపక్రమించు నాదురాగ్రహగ్రస్తు
లగు ఖురేషులదాడికి అబూతాలబువెఱచి మహమ్మదువారినిబిలిచి 955

కం. అన్నా ! విను నాప్రేమకుఁ
గన్నప్రియకుమారుకన్న గణ్యుఁడవయి నీ
వున్నావు నీమతంబును
నెన్నఁడు వీడెదవొచెప్పు మెల్లరు వినఁగన్ 956

కం. నీకులము నిన్ను నన్నును
వ్యాకులపెట్టంగ వీర లవ్వారిగ బల్
కేకలువేయుచు నున్నా
రేకరణిని మాన్పవచ్చు నెఱిఁగింపుమనన్. 957

వ. మహమ్మద్రసూలు గంభీరములయిన మహామహిమాత్మకములయిన
ప్రేక్షణంబులు సాగించి తన పినతండ్రి జడానుభూతి నుపలక్షించి
తండ్రీ ! 958

కం. వెఱచెదవేటికి దైవము
తెఱఁగెఱుఁగవె ధర్మమార్గదీక్షకలనం
బరయుమ యిహపరముల కీ
శ్వరుఁడొకఁడే మనకు నతఁడె శరణము గాఁడే 959

శా. ఆదుర్మార్గులదేమిసేయుదురు మాకాయీశ్వరుండే సదా
ప్రాదుర్భావముమీఁఱఁగాయుటకునై వాదోడుచేదోడుగా
మాదారిన్ జనుదెంచుఁ బామరులు ధర్మంబున్ గ్రహింపంగ లే
కేదోఖేదము తెచ్చిపెట్టుదు రిసీ యేనాఁటి కానాఁటికిన్ 960

వ. అనిన నా అబూతాలబు 961

శా. అన్నా నీవు గ్రహింపవా ఖలఖురేషార్భాటముల్ క్రూరపుం
బన్నాగంబులు గూర్పనందుఁబడగా బాగౌనె ? విజ్ఞానసం
పన్నుల్ పూజ్యులు తత్త్వమార్గముల సంప్రాప్తంబులౌ కాల సం
ఛన్నంబుల్ వెలిఁదీయనెంతురసుమీ ? చాటంగ లోకానకున్ 962

వ. అనిన మహమ్మ దాతనింజూచి 963

కం. నాకేమి కోర్కెలేదు సు
మా ! కాలము తెచ్చిపెట్టునది మానదొ కిం
తే కరణిఁ దప్పుకోఁగల
మీకర్మ ఫలానుభూతికే గద ! తండ్రీ 964

కం. నా చేత సూర్యచంద్రులు
రాచటికము ధనము స్త్రీలు రత్నంబులనే
వోచాలఁ దెచ్చి పోసిన
నా చదువును మతము వీడననుచుఁ దెలియుమా ! 965

ఉ. ప్రాణము పోవుచుండునది వచ్చినకైవడి నీవిధంబులే
మేనరయంగఁ బోల దల యీశ్వరుఁడొక్కఁడు వానిఁ గొల్చి యీ
మానవులుం దరింతురని మాటికి సత్యము చాటుచుందు నే
మైనను మానదీని బ్రతుకాస యొసంగదు నాకులేశమేన్. 966

వ. అని యెఱిగించి లేచి వెడలెనంత 967

కం. తనమతముఁ దన ప్రబోధము
లను వారింతురను భయములవిడిచి యవ్వా
నిని నీశ్వరుఁడె వడుపునని
మనమున భావించు చెపుకు మహమద్ మసలున్. 968

వ. అంతఁ గొన్నినాళ్ళకు మహమ్మదు తన పినతండ్రి అబూతాలబును జూడ నేతెంచె నప్పుడాతండు సంతోష కందళితుండై మహమ్మదు వారి నక్కునఁజేర్చి గౌరవించి మృదుమధుర భాషణంబుల నుగ్గడించుచు. 969

శా. వత్సా! నీమతమున్ ప్రబోధమును నీబ్రహ్మాండ విశ్వాస మా
యుత్సాహంబును మానకీశ్వరుని నుద్యోగించి బోధించు త
త్తత్సూత్రంబులఁ బెంపు సేయుము నిధి ధ్యాసంబుసంధిల్ల బీ
భత్సం బేమియులేదు నీతెరువులో భద్రంబుగా నుండుమా! 970

వ. అని యాశీర్వదించి బిడ్డా! నీకు నేనెంతయుఁ జేదోడువాదోడునై యుండెదనని బాసాడి పంపెను. మఱొకప్పు డంతకుఁబూర్వము ఖురేషులు ఉమాబిన్‌వలీదు అనువానిని అబుతాలబువద్దకుఁగొనిపోయి యానవయువకుని, బానిసీఁడుగాఁగొని మహమ్మదును దమ కిమ్మని యడిగిరంత అబూతాలబ్. 971

శా. ఓరోరీ ఖలులార పొండు ననునేదో మూఢుఁడంచెంచి మీ
రీరీతిన్ దనయున్ హరింపఁబరు నేదేనొక్కనిందెచ్చి యీ
తీరుల్‌కొంటులు ప్రేలవచ్చునె యిసీ దిఙ్మాత్ర మీదారినిన్
బోరా దింక వదుందు నా ఖలులు తెంపుం జేసి యేతేరఁగన్ 972

వ. ఆఖిలులు ఖురేషులు మహమ్మదు నంతమొందించ నెంచిరని యబూ
తాల బెఱింగి తన బనీహాషవంశ్యులందఱ రావించి. 973

గీ. మన మహమదొక యవతారి మనకు మహికి
మానవు లెఱుంగరీతని మహిమ నేఁడు
మానవోద్ధారకుండు సన్మాన్యుఁడగుట
నరులనుండి కాపాడఁగానగును మీకు 974

వ. అనినంత యాబనీహాషావంశ్య లామోదించి, 975

మ. మనవంశానఁ గులక్రమాగతముగా మాన్యుల్ మహాపూరుషుల్
జనియింపన్ వినినార మీమహమ దాజన్మాంత మీ విశ్వధా
త్రిని సంస్కర్తగ నున్నచో మనకుఁగీర్తిన్ ధన్యతంగూర్చు మే
లని భావించుచుఁ గాయఁబూనుకొని దత్యానందమున్ బొందుచున్ 976

కం. కన నబుజహలను నాతం
డును హాషముజాతి వాఁడటు లబూతాలబ్
కనుఁజుడు మహమదు పక్షముఁ
గొనఁడయ్యెను నెట్టిబోధఁ గూర్చిన నేనిన్ 977

హంజా - ముస్లిం ప్రవేశము

కం. ఆపేండ్లు గడచె మహమదు
వారిప్రవక్తృత్వపదవివచ్చి 'కొరోసఫ్'
ధారాధరమునఁ గూర్చు
న్నారని విని అబుజహాలు నడచె నచటికిన్ 978

వ. చని యాతఁడు మహమ్మదు వారి నకారణముగా దూషింపుచు,
ఇస్లామును నిందించుచు నానాప్రకారంబుల దురుక్తులాడుచు బెడ్డ
తీసి వారిశిరస్సు గాయపఱచెనంత 979

కం. నెత్తురు తలపగులఁగ సు
వ్వెత్తుగ జొటజొటనుగాఱ, వేగమహంజా
తొ త్రొకతెచూచి స్వామికిఁ
దత్తరమున వెడలిచెప్పెఁ దత్తద్విధమున్ 980

వ. ఆవార్త హంజావిని, మహమ్మదు 981

కం. నాసోదరుని కుమారుఁడు
నాసమముగ నతఁడు కుడిచె నాతల్లిపయః
శ్రీసర్వము కావునఁ గాఁ
డే సాక్షాత్ ప్రియుఁడు నాకు, నేమనుకొంటే! 982

మ. అని కాలాగ్ని సమానవీక్షలను రౌద్రాకారుఁడై లేచి పే
ర్చిన విశ్వంబు విశాలనేత్రములతో దృష్టించి యుగ్రంబు లౌ
ధనువున్ బాణము చంద్రహాసమును సంధానంబుగావించి పో
యె నబూజల్‌గలచోటి కద్దితెగి యెంతేవచ్చు చందంబునన్ 983

వ. అంతఁగ్రుపణుఁడైన అబూజహాలు నుద్దేశించి 984

శా. ఓరీపాపి: మహమ్మదేమి భవదీయోత్కృష్టతన్ దూఱె, నీ
వారీతిన్ బ్రహరించి తేలయివి యత్యాచారముల్ వేగ నీ
ప్రారబ్ధంబుసతంబు కట్టికుడుపున్ వాయెత్తఁబోకంచు దు
ర్వారుండౌచు శిరానఁగొట్టె నొసటన్ రక్తంబు జాల్వాఱఁగన్ 985

వ. అంత నచ్చటిఖురేషులు హంజాపైఁదార్కొనఁ జూచిరికాని 986

కం. నేనెవరనుకొంటిరి, హం
జానని యిపుడైన నెఱుఁగఁ జాలరె? మహమద్
మానవలోక ప్రవక్తను
జ్ఞానముతెచ్చికొని మసలఁగావలె మీరల్ 987

వ. అని వారిని వారించి 988

కం. ఒక వంగడ మొక బిడ్డను
నకటా! వైరంబు నేల? యాధ్యాత్మిక వి
ద్యకుఁబగతగునే; హో యీ
వికటంబులుతెచ్చిపెట్టు విధినేమందున్? 989

వ. అని వగచి 990

కం. నేను బనీహాషంకుల
భానుఁడు మహమద్రసూలు భక్తుఁడ మీయ
జ్ఞానము వీడ్కొనుచు ముసల్
మానులరైమనుట మంచిమార్గము మీకున్ 991

వ. అని మందలించి మక్కాకాబాయావరణమిది. యెందఱు ఖురేషు
లిచ్చట గుమిగూడియున్నారో చూచితిరాయని మహమ్మదువారిఁజేరి
స్వామీ! మీశత్రునకుఁ దగిన ప్రతీకారము చేసితి నని విన్నవింప
మహమ్మదువారు 992

ఆ, అతనినేలకొట్టి మతిమరలించితి
వయ్యః నన్నుఁదిట్టి యడరనిమ్ము
కొట్టినఁ దల పగులఁగొట్టిన నాకేమి
లే దతనికి పట్టివాదెగాని 993

వ. దీనికేమిగాని నీవునాకన్నఁ గొన్నియేండ్లు పెద్దవాఁడవు. నీవు నాతండ్రి సోదరుఁడవు. నీతల్లిపాలు నేను త్రావితిని. నామతము నీ వవలంబించి ముసల్మానుఁడ వగుదువేని నేను మిక్కిలి సంతసించెదనని పలుక 994

క. హంజాయౌనని యారబు
కుంజరుఁ డయె ముస్లిముగను గూర్చున్న ఖురేష్
పుంజము లచ్చెరువడ నా
సంజమహమ్మదును నెల్లజనములు వొగడన్ 995

వ. అపుడుహంజ 996

ఆ, గీ. నేను నిస్సలాముకానినాఁడును శ్రీమ
హమ్మదాడు మతము నందు దేవుఁ
డొక్కఁ డన్నమాట నొప్పుకొన్నాఁడ నా
కిడియె ముక్తినిచ్చు నెలవిధుల 997

కం. అని యూరూరను జని చె
ప్పిన తీరు నరబ్బుధాత్రివిని హంజాపై
జనులాడిరి వివిధవిధము
లను నిందాస్తుతులుపెక్కు లయఖేచ్చముగన్ 998

### ఉమర్ ఇస్లా మవలంబించుట

ఆ. గీ. ఉమఁరు కడుఁ బలీయుఁడున్నత పదవియం
దున్నవాఁడు కలిమియున్నవాఁడు
ఖలులతో నబూజహాలునకుఁ దోడయి
ముసలమానులన్న విసుగుచెందు. 999

మ. బలదర్పంబుల నూఁతచేసికొని సంభావ్యంబులన్మాని యా
ఖలుఁ డీలోకము దుఃఖపెట్టుటకునై కైఁజేసెఁ బాపంబులన్
దలపెట్టెన్ సతులంగలంపఁగ ననాథల్ సాధుసంఘంబులున్
దలఁకన్గూర్చెను బెక్కుబాధలను నుత్సాహంబుతో .వేమఱున్. 1000

వ. మహాధనికుఁడును బ్రతాపవంతుఁడు నగు నీయుమరు తనదాసి ముస్లిము
కాఁగా దాని నాతఁ డనేకవిధంబులఁ బ్రహరించుచుండె నట్లే అబు
జహాలును మహాబద్ధవైరమ్ము సాగించుచుండెనంత 1001

కం. ఆగర్భశత్రువునివలె
రాగంబువెలార్చి భక్తరాజినిగని నా
నాగతుల బాధపెట్టు మ
హాగర్వితమతియగు నుమరాహ్వాటమునన్. 1002

వం. అంతనొకనా డబూజహల్వచ్చి 1003

కం. మనవంగడమున మాయా
జను లుదయించుచును బెక్కు సాకుల మర్యా
దను దీసివేసినారని
తనవేదనవిన్చె మిగులఁ దహతహతోడన్. 1004

వ. మఱియు నుమరు నుద్దేశించి. 1005

కం. ఉమరు ముసల్మానులకున్
యముఁడని పేర్వడసెను నితఁ డబుజహలే కా
దమరులుచెప్పిన మానం
దమానుషుఁడు మహమదన్న నాగడపడఁగన్. 1006

వ. అని పలికెను. అంతవారిరువురు హంజాముసల్మానగుటకు నివ్వెఱఁ
గంది ఖురేషులనెల్ల నొలగంబునకు రాఁ జాటించిరి అప్పుడాసమావేశ
ములో అబూజహ లిట్లు గంభీరముగ నుపన్యసించెను. 1007

ఆ. వె. ఓ ఖురేషులార - యో వీర్యధనులార !
మీజగాన నొక్కమిత్రుఁ డఘము
సేయ మనమతంబుఁ బాయఁగంటిరిగాదె
హంజనాఁగ వధ్యుఁడతనిగురువు 1008

కం. మనలను ఖలులని ప్రతిమా
ర్చనము మహాపాపమని నిరాటంకముగాఁ
బనివడి తిట్టుచు నిరసిం
చును నాకుమనోవికలత జొబ్బిలఁగరమున్ 1009

మ. ఇదిగో నేనుపణంబుఁబెట్టితిని మీరేగాక యేరైన నీ
యుదయాస్తాచలమధ్యభూమిని మహోద్యోగంబు తోడన్ మహ
మ్మదు శీర్షంబునుగొట్టి తేఁగలిగిరే న్మాతంగముల్ నూఱు, వే
యి దినారంబులొసంగువాఁడనని యెంతేవేడ్క సంధిల్లఁగన్ 1010

కం. అని పలికిన వెంటనె యుమ
రును రోసమురేపఁ దోఁకఁద్రొక్కిన త్రాఁచో
యనఁ గాలాగ్నిమహో రు
ద్రునివలె నిప్పుకలు కనులదొర్లుచు రాలన్. 1011

కం. చని తన తరవారిని గై
కొని పరువెత్తెను రసూలు గొంతుక కోయన్
జనములు గుంపుల గుంపులఁ
జన మహాప్రళయము భువి. సమకుఱెననుచున్ 1012

ఉ. తారలు డుల్లె, వార్ధు లతిదారుణమంచును ఘోషపెట్టె, దు
ర్వార ఖగోళమంతయును బారుననేడ్చె, ఘనాఘనంబులున్
దోరణకట్టినట్టులయితోఁ బిడుగుల్ వెలిఁ జిమ్మె నా మహా
క్రూరుఁడు శ్రీరసూల్ శిరముగూల్చుట కేఁగెడువేళ భీతిమై 1013

వ. ఇట్లా ఉమరు తమ కంఠలుంఠనమొనర్చ తమఃపరీత ప్రకారంబు
నందుండుట మహమ్మదువా రెఱింగియే యుండిరి. 1014

కం. అల్లా ! యీదుర్మార్గుల
నెల్లరముస్లిములఁ జేయవే యని మది రం
జిల్లఁగ వేఁడెడునది సం
ధిల్లఁగ నీశ్వరుఁడువరము నిచ్చిననదియున్ 1015

వ. ఈసమయమునవచ్చినదికాఁబోలుననఁగ ఘాతుకులలోఁ బ్రధానులగు
నాఅబూజహల్, ఉమరులలో రెండవవాఁడు పైనిజెప్పినట్లు. 1016

మ. కరవాలంబునుదీసి భాస్వరమహాకాలానలాభీల భీ
కర రౌద్రంబున నిండి మండిపడుచున్ గర్వాంధకారంబుతోఁ
బఱతెంచన్ నడువీథిఁబోయెడు జనవ్రాతంబు కంపించి య
చ్చెరువయ్యెన్ విపరీతమిద్దియని చర్చింపంగ స్వాంతంబులన్ 1017

వ. నాయించిన్ అబ్దుల్లా యను నొక్క పురుషుఁడప్పుడు ఉమర్‌ను
వారించి. 1018

కం. ఇదియేమి కోపమయ్యా !
పదపద యెటకేఁగెదో కృపాణముతో నీ
పదమున నీపగవా రెవ
రది తెలుపుము పోవచ్చు నావల ననినన్. 1019

వ. అదివిని ఉమర్ మహమ్మదును దునుమాడఁబోవుచున్నానని పలికె
నంత నాయించిన్ అబ్దుల్లావిని యచ్చెరుపడి. 1020

కం. ఏమిటికి నిరపరాధులఁ
దామసమునఁద్రుంచి కోపతాపములను నీ
భూమిని మనియెద వయయో !
యామహమదుఁ దునుమ బ్రహ్మకైనను వశమే ! 1021

కం. నీవు మహమదుఁ దునిమిన
త్రోవనె అబ్దుల్ మునాప్సుతులు వెంటనె నీ
జీవములన్ గొనియెద రిది
దేవుండే వ్రాసె నేల తెలియవుదీనిన్ ? 1022

వ. మఱియు 1023

తే. గీ. బ్రతుకఁదలఁచినవాఁడవు, బాలుఁడవు ప్ర
పంచవిజ్ఞానగరిమ నార్జించినావు
తారతమ్యం బెఱుంగని తామసమునఁ
బొలియఁజేయఁజెల్లునె లోకమును గడంక 1024

చం. అచటకుఁ బోయెదేని భవదాశయముల్ కొనసాగనేర వీ
ప్రచలితరాగరోగపరివర్తితవామపథంబు మాని నీ
విచటనె యాగిపొమ్మనిన నెంతయుఁ గన్నులనగ్నిరాల్చి యో
యచలమతీ! సురాసురులు నడ్డఁగనేరరునన్ను నెర్గవే. 1025

వ. అని యుమర్ మాఱువల్కి యాతని నుద్దేశించి

శా. నీవేరీతిని నడ్డుచుంటివొ భవన్నిర్ణీతమార్గం బునా
కే వింతై గనిపించు నీవు మహమద్ కేల్వట్టితో యేమొ ని
న్నేవారించిన మున్నె యీతమను వారింపన్ బడున్‌గాన నీ
త్రోవల్‌దాఁచక చెప్పవే యనిన నెంతోవేడ్క నాతం డనెన్ 1026

గీ. నన్నుఁజంపిన నిస్లాము సున్నగాదు
నీసహోదరి ఫాతిమానీసహోద
రీవరుండు సయీదువరించి రిస్ల
లాము నాకన్నముందు తలంచవేమి. 1027

వ. అనిన విని కథ యెదురుతిరిగినదనియెఱింగి తత్క్షణమ ఉమరు తన
బావకుని గృహంబుచేరినంత. 1028

కం. ఫాతిమయును సైయీదు మ
హాతపసి 'ఖబాబు' తమగృహంబున, షర్ఖా
నాతఱిఁజదువుచు నుండిరి
చేతోమోదమున నుమరుచేరిన తోడన్ 1029

ఆ. గీ. దాచివేసి వాని వాచామగోచర
మైన తెలఁగుచూచి యచ్చెరువడి
యేమియాగడమని యెంతగా నడిగినఁ
జెప్పఁడయ్యెఁ దనదు చెనఁటితలఁపు 1030

వ. అంతలోఁ 'ఖబాబు' ఉమరుభయఁబునంజేసి యింట దాఁగికొనియె 1031

ఆ. గీ, ఏమి చదువుచుండి రెవ్వఁరాతఁడు దాఁగె
నేమి కతము మీరలెఱుకనేయుఁ
డన్న ఫాతిమ తనయన్న యుమరుఁజూచి
యూసులాడుకొనుచునుంటిమయ్య 1032

వ. అని విన్నవింప ఉమరు 1033

కం. కాలాగ్ని రుద్రుఁడోయన
వాలాయము మండిపడుచు భావుకునితలన్
గీలించి కొట్టఁజొచ్చెను
దాలుపుతెగి రక్తధార తరలెడు దాఁకన్ 1934

వ. అది మహాపతివ్రతాతిలకమగు ఫాతిమాచూచి సోదరు నవరోధించి యిట్టిదుండగమునీకుఁ దగదనిచెప్ప, ఉమరు యుక్తాయుక్త వివేచనమువిడిచి తోడఁబుట్టువని తలంపక యామె శిరోజములఁగేలఁగీలించి సికనుబాయలుగఁదీసి నెత్తినెత్తురుకారునట్లు ప్రహరించుచు. 1035

శా. ఓసీ! తొత్త! కులక్రమాగతములౌ సుద్యోగముల్ మాని పెన్
దోసంబిస్లములై ఖురానుచదువన్ దుర్బుద్ధులైనారె, హా!
గాసిన్బెట్టక పోవనిత్తునె భవత్కాలుష్యముల్ వీడఁగా
బాసన్జేయుఁడు లేనిచో మిముఁజెఱన్ బంధింతు నంచాడఁగన్ 1036

వ. ఫాతిమా కోపంబున నుమరునెదుర్కొని 1037

కం. ఏమిటి తెఱఁగిది నీకును
నామగనికి నేమిసాటి నాపయినే నీ
భీమపరాక్రమమును నెఱ
పన్ మార్కొని కొట్టఁదిట్టవచ్చితి చెపుమా! 1038

కం. నేనాఁడుదాన నామగనిఁ
దేనాఁడును నిన్నుఁ బ్రతిఘటింపఁడు మాపై
నీనాఁ డిట్టులు చన నే
మైనన్ బాగున్నదియె దురాత్ముడ! నీకున్ 1039

వ. మఱియు మేము మహమ్మదురసూలువారి శిష్యులము. ఖురాను పఠించుటమాపని. మమ్మేమిచేయఁదలఁచితివో చేయుమని వీరమతియై వచించుసోదరి ఫతిమాను ఉమ రచ్చెరువడి వీక్షించి. 1040

కం. ఈగఱితకు నీధైర్యము
నీగతి శౌర్యంబును మును పెఱుఁగను నిపుడే
లాగు లభించెనొ యని వి
రాగము మైఁ దలపఁసాగెఁ బ్రమథిత మతియై. 1041

కం. ఈ యిసలామున నేదో
నాయెఱుఁగని జీవశక్తి నానావిధమై
ర్వాయతమగు తేజముగల
దాయుక్తులెఱుంగ శక్యమగునే నాకున్. 1042

వ. అని విచారించి నిలువునసీరై, తనసోదరి శిరమున నెత్తురులు వాఱు దృశ్యము నవలోకించి కోపముడించి, యుచితాసనముపైఁ బోయి కూర్చుండి. 1043

చ. తనచరితంబుఁగోపమును దర్కవితర్కము చేసిచేసి నూ
తన సువిలాసమంజులము ధర్మము తత్త్వపథంబు నిస్సలా
మని తలపోసి త న్నిగమ మంత నెఱింగెదనంచుఁ జిత్తమం
దనుకొనిలేచి క్రమ్మఱ దయార్ద్రహృదంతర మెచ్చరింపఁగన్ 1044

ఉ. చెల్లెల ! నీవు నాయెడలఁజేసిన నేరము లేదటంచు నా
యుల్లముచెప్పుచున్న దది యుక్తదికాదు నిజంబు ; దివ్య సం
ఫుల్లవినూత్నవాసనలఁ బొల్చు ఖురాను పఠించుమాసుధా
వల్లరి వెంబడిన్ బడినవారలు ముక్తు లటంచు నెంచెదన్. 1045

వ. ఇదివిననతోడనే ఉమరునకు జడిసి దాఁగిన 'ఖబాబు' వృద్ధుఁడు ప్రబుద్ధుఁడు ఉమర్ సమీపమున కెదురుగావచ్చి ఫాతిమా యానతిని ఖురానులోని సూక్తములు స్వరభూయిష్ఠముగాఁ బఠించునంత 1046

ఉ. వెల్లువపాఱినట్టులును విశ్రుతకోకిలకంఠమెత్తి రా
జిల్లుచుఁబాడినట్లు కడుఁజిత్రవిచిత్ర విలాస విస్ఫుర
త్ఫుల్లచకోర దంపతులుమూఁగినభంగి ఖురాన్పఠించు నా
చల్లనివేళ నాస్వరముచాఱెను రాగరసంబు నెల్లెడన్ 1047

మ. కదలెన్ గుంభినిమేరు భూధరముతో ఖద్యోత చంద్రాదులున్
జెదరన్ దారలు దుల్లె నామహిమ నార్జింపన్ సమర్థంబులౌ
పదముల్ ప్రాసలలంకృతంబులగుచున్ వ్యాపింపఁ దద్వాణిలో
హృదయంబంతయు నీరుగాఁగరఁగ పర్ణించెన్ ఖుదాతత్త్వమున్. 1048

వ. అంత ఉమరు పులకితగాత్రుఁడై సహజాతయెడఁ దా నొనరించిన యకార్యకరణంబులకు లజ్జావనతవదనుఁడై యామెను గారవమునఁ జేరంజీరి. 1049

కం. అమ్మా ! నీమత విధము మ
హమ్మదు మఱి యాఖురాను నత్యంత పవి
త్రమ్ములుగా నీబుజుమా
ర్గమ్మునఁ దెలియంగవచ్చెఁ గదనాకిపుడున్ 1050

వ. అని పలికించి మీమత విధానములు వివరింపుఁడని విన్నవింపఁ "ఖదాబు" ముందఱకు వచ్చి స్నాన సంధ్యాద్యనుష్ఠానాచమనంబుల 'వజూ' ప్రకారంబుగ నెఱిఁగించిన విని శుచియై 'వజూ' నాచరించి ఉమరు శ్రీరసూలువారి పాదారవిందముల దరి కేతెంచు తలంపునఁ బ్రయాణమై యస్త్రశస్త్రంబులను బాణతూణీరములను ఖడ్గముద్గరాది బహువిధాయుధంబులను డించి, భక్తునివిధంబునఁ బవిత్రహృదయుఁడై 1051

ఉ. జన్మ తరింపఁజేయుటకుఁ జాలిన మార్గమెమార్గమందు నీ
యున్నతభంగి లెస్స యెదనూఁపెడు ధావతరంగ రాశిలో
నన్ముసుఁగందలంచుట వినాశన కారణమౌసుగాన నా
జన్మ మహమ్మదీయమున సంస్కరణం బొనరింతు నింతయున్ 1052

వ. అని తలపోసి ఖదాబువెంట నడువ నేరుగా మహమ్మదు ప్రవక్తవారి కుటీరమునకుం దారితీసి వెడలి తలుపుతట్టిన 'హంజా' లేచి ఉమరు నందు గలిగిన చిత్తపరిణామమునకు నాశ్చర్య సంభ్రమములు ముప్పిరిగొన 1053

ఆ. ఇతఁడు వహ్నికన్ననెంతయుఁ దీక్షత
గలిగి ఖాతికంబెఁ గఠిన తముఁడు
క్రూరులందుఁ బెద్ద పేరున్న వాఁడిట్టి
యుమరుభక్తుఁ డగుట యమరునొక్కొ 1054

వ. అని వితర్కించి యేలవచ్చితివన ఉమరు ప్రసన్నహృదయుఁడై నే నిస్లాము నవలంబింప వచ్చితినని పలికె నదివిని సభ్యులు అచ్చపడి యుచ్చైస్స్వనంబుల జయజయధ్వానము లొనర్చి "అల్లాహో అగ్బర్" అని దిశలు ఘూర్ణిల్లునట్లుగా నఱచి రంత రభసంబున 1055

ఉ. వార్ధులు పొంగిపోయినవి వాసరముల్ వికసించెఁ బ్రేమమై
స్వర్ధుని నేలకున్ దిగెను స్వర్గమునుండి సురాంగనల్ ప్రసూ
నార్ధసువర్ణ వృష్టిగురియన్ మహనీయ విలాసవిస్ఫుర
ద్వర్ధిత జాతిగీతముల భక్తులు పాడిరి వేడ్క సంధిలన్ 1056

వ అంత ఉమరు ఇస్లామమత మవలంబించి కృతార్థుఁడయి వెండియు మహమ్మదు వారి నవలోకించి స్వామీ! మనము నమాజు, ప్రార్థనము రహస్యముగా నేల కావింపవలయునో బోధింప "కాబా" లో సభ తీర్చి ప్రసన్నులమై, అల్లాయాధ్యాత్మిక ప్రకారంబున నమాజు నెఱ వేర్పుదమన వల్లెయని యందఱు నటకు వెడలిరి. 1057

శా. హంజాయొండె, మహమ్మదొండె, యుమరున్ హర్యక్షసంకాశులై
పుంజీభూత రమావికాస విలసత్పుంభావ ముస్లీమ్మహా
కంజాతాండమునిండు కొల్వుగను మక్కాకాబముక్కారులన్
సంజాతప్రతిభావిభాసముల నిస్సాణంబు మోయింపఁగన్ 1058

కం. బెదరి ఖురేషులు దామిఁక
నెదురాడఁగలేక యుమరునేకమయి మహ
మ్మదుతోఁ గలిసెంగాయని
సదనములనువీడి రతి విచారము తోడన్. 1059

వైరుల నిర్వేదము; నిర్గమనము

ఆ. గీ. ఎంతపంతగించి యెంతవారించిన
నంత యధికమయి యనంతలీల
హెచ్చిపోవుచుండె నిస్లాముమతములో
నేమి మహిమకలదొ యెఱుకపడదు. 1060

వ. మఱియు. 1061

సీ. అబిసీనియాపోయి హాయిగాఁదిరిగివ
చ్చినవారి నేమియుఁ జేయలేదు
అబుతాలబును దన యండకుఁ ద్రిప్పుమ
హమ్మద్ ప్రవక్తఁగాదనఁగలేదు
హంజాఉమరులు మహాభక్తి అల్లాను
గొలుచుట మాన్పింపఁ గుదురలేదు
మక్కాను కాబాను ద్రొక్కరాదనియాంక్ష
చేసిననదియేమి - చెల్లలేదు.

ఆ. గీ. ఇంకమహమదీయ మేరీతి నరికట్టఁ
గలము గుడులను బ్రతిమలను నెట్లు
కావగలమటంచుఁ గలగుండువడి ఖురేష్
వర్గమెల్ల నేఁగె వగపుతోడ. 1062

గద్య

ఇది శ్రీమహర్షి మొహిద్దీన్‌బాద్షాచానియాంబికా గర్భశుక్తిముక్తా
ఫలాయమాన, సరసకవితాధురీణ, శ్రీఉమర్ ఆలీషాకవి
వరేణ్య విరచిత శ్రీమహ్మాద్ రసూలు ప్రవక్త
దివ్యచరిత్రంబునందుఁ బ్రథమ భాగము
సంపూర్ణము.

# శుద్ధపత్రిక

| పుట | పద్యము | పాదము | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1 | 1 | 3 | ఇసాం | ఇస్లాం |
| | | 4 | భకి | భక్తి |
| 5 | 21 | 3 | ప్రవక్త | ప్రవక్తృ |
| | 23 | 4 | నటి | నట్టి |
| 10 | 42 | 2 | ధానడి | ధానది |
| | 43 | 1 | పురాను | ఫుర్ఖాను |
| | 43 | 1 } | ప్రవక్త | ప్రవకృ |
| | 46 | 4 } | | |
| 12 | 49 | 4 | దొరకదువి | దొరకదెందు |
| 14 | 62 | 4 | శక్తి | శక్తి |
| 18 | 77 | 1 | జూచి | జూచి |
| 21 | 91 | 1 | తౌమర | పౌమరు |
| | 98 | 6 | గదుపు | గడపు |
| 22 | 98 | 4 | తప్పనియెంచ | దోసమనెంచ |
| 24 | 106 | 1 | మేఘాల | మేఘాలు |
| | 107 | 3 | బొద్దు | ప్రొద్దు |
| | 118 | 1 | మనుషులా | మనుష్యుఁడా |
| 27 | 121 | 1 | వరసు | వర్లము |
| | 122 | 1 | తగు | తగ్గు |
| | 123 | 1 | దీరుల | దీర్ఘుల |
| | | | ధార | ధార |
| 28 | 130 | 2 | గ్రహించు | గ్రహియించు |
| 29 | 135 | 1 | దాగార | దంగణ |
| | | 4 | పాటించి | పాటించి |
| 31 | 140 | 4 | నొసఁగఁబడ | లెసఁగవాక |
| | | | దాకర్షమగు | ర్షకములా |
| 32 | 146 | 1 | గడిచె | గడచె |
| 33 | 151 | 3 | స్ఫురము | స్ఫురణము |

| | | | | |
|---|---|---|---|---|
| 100 | 445 | 2 | మదీప్సిత | హృదీప్సిత |
| 100<br>101 | 445<br>to<br>443 | | వీనిని 106 పుటచివరనున్న 480 సంఖ్యగల పద్యముతరువాత చదువవలెను. | |
| 101<br>to<br>106 | 449<br>to<br>481 | | వీని సంఖ్యలను వరుసగా 445 to 478 గా మార్చి కొనవలెను. | |
| 110 | 497 | 1 | అమీర్ | అమీన్ |
| 120 | 514 | 3 | దట | దట్ట |
| 123 | 559 | 3 | నరించి | నర్పించి |
| 126 | 576 | 1 | టంచు | టంచును |
| | 579 | 4 | దతటన్ | దంతటన్ |
| 138 | 639 | 2 | లహాబూ | లహాబు |
| 139 | 646 | 2 | ముముక్ష | ముముక్షు |
| 142 | 654 | 4 | ముంటే | ముగంటే |
| 150 | 700 | 1,2 | మనుజుఁడ నేనే | మనుజుఁడనే |
| 155 | 722 | 3 | ముఖాలకర్మ | ముఖాలఁగర్మ |
| 167 | 778 | 3 | తండ్రిని<br>జేరిచెప్పు | తండ్రికిఁజెప్పి<br>తాత్రి |
| 168 | 780 | 2 | దారుణముల | దారుణములు |
| | 781 | 4 | దుర్వధం | దుర్వ్యధం |
| 169 | 789 | 1 | దండి | దండ |
| 171 | 794 | 3 | పెద | పెద్ద |
| 172 | 799 | 3 | పురానును | పుర్ఖానును |
| 173 | 802 | 2 | అబ్ద | అబ్దుశ్ |
| 176 | 817 | 4 | సయంబరు | పయగంబరు |
| 180 | 836 | 1 | అబిసీయాని | అబిసీనియా |
| 181 | 840 | 2 | మానసులు<br>నగు | మానసులు |
| 184 | 859 | 4 | శోభిలు ప్రేమ | శోభిలుఁబ్రేమ |
| 187 | 876 | 4 | బాడెన్ | చాడెన్ |
| 192 | 888 | 3 | మహితుఁడు | మహితుండు |
| 209 | 997 | 4 | నెల | నెల్ల |
| 216 | 1039 | 1 | మగనిఁ | మగఁ |

| | | | | |
|---|---|---|---|---|
| 35 | 156 | 2 | నేమూల | యేమూల |
| | 157 | 1 | యూద | యూదు |
| 37 | 163 | 9 | కహ | ఖహ |
| 39 | 168 | 11 | నెల్లదఁబెరు | నెల్లెదఁబేరు |
| | 171 | 1 | యసుక | యిసుక |
| | | 2 | పోలాల | పొలాల |
| 41 | 177 | 2 | ద్యోత | ద్ద్యోత |
| 42 | 182 | 1 | గలిన | గల్గిన |
| | | 3 | గౌరవము | గౌరవము |
| 43 | 186 | 8 | గాపురంబుల | గాఁపురంబులు |
| | | 12 | చుందర | చుందురు |
| 44 | 190 | 2 | రావ్చనా | రార్చనా |
| 45 | 193 | 4 | నైన | నైనన్ |
| 47 | 202 | 4 | కహార్తు | కహార్త్రు |
| | 203 | 4 | చుంఁదు | చుంఁదు |
| 48 | 207 | 1 | అరబుల | అరబులు |
| | | 4 | గూదు | గూర్చు |
| 49 | 213 | 6 | పాటి | పాటు |
| 51 | 216 | 14 | ననవతరము | ననవరతము |
| | 217 | 3 | టోల్వ | టోల్పు |
| 52 | 224 | 2 | మాట్కి | మాడ్కి |
| | | 3 | చుందు | చుంఁదు |
| 53 | 226 | 3 | నొకచో | యొకచో |
| | 127 | 2 | యూరల్ | యూరన్ |
| 54 | 232 | 2 | కినులు | కనుల |
| 57 | 245 | 2 | మదిసినన్ | మదినిన |
| | 246 | 4 | ఁమొకు్క | ఁమొక్కి |
| 57 | 247 | 2 | రూద | రూఢ |
| | | 4 | నిల్పె | నిల్పి |
| | 248 | 1 | అ॥గీ | తే॥గీ |
| | | | బెద | బెద్ద |
| 58 | 250 | 1 | వరక | వర్రక |
| | 251 | 2 | దుర్గాలను | దుర్గాను |

| | | | | |
|---|---|---|---|---|
| 59 | 252 | 2 | కాసెన | కాసైన |
| | | 3 | గాని | గాంగ |
| | 254 | 4 | అకట నకటా | అక్కటా ! యకటా |
| | 258 | 3 | పదలి | పదలాయీ |
| 61 | 260 | 2 | యుజ్వల | యుజ్జ్వల |
| | 261 | 2 | యుబ్రాహ్మ్ | యుబ్రాహ్మ్ |
| 62 | 266 | 1 | దగఱ | దగ్గఱ |
| | | 2 | విహితులు | నందలిహితులు |
| | 267 | 1 | వ్రిభుతను | ప్రిభుతయు |
| | 268 | 1 | హింతుడ | హితుండ |
| 63 | 270 | 4 | దల్లా | వల్లా |
| | 272 | 4 | దీర్ష | దీర్షం |
| | 273 | 1 | తదయు | తద్దియు |
| 64 | 276 | 6 | ప్రవప | ప్రవపత్తి |
| | 277 | 1 | మిధ | మిధ్య |
| | 278 | 2 | వలన | వడయు |
| | | 3 | సిడుతే | సిరేదు |
| | | 4 | నంబుఖ్య | నంబుముఖ్య |
| 65 | 285 | 2 | ఘనతర్క | ఘనతర |
| 68 | 293 | 4 | భరిత | మహిత |
| 70 | 303 | 1 | నామెచూచి | నామెఁజూచి |
| | | 4 | జీన్గు | భీన్గు |
| 78 | 343 | 1 | జాలు | చాలు |
| 79 | 353 | 2-3 | నిర్మాణ | నిర్మింప |
| | | | దోహదము | దగినకృషి |
| | | 3 | న్చిశిత | నిశ్చిత |
| 84 | 363 | 2 | అబుల్ | అబ్దుల్ |
| 90 | 393 | 11 | విశుద | విశుద్ధ |
| 93 | 410 | 3,4 | సంపుల్లం | నుత్ఫుల్లం |
| 95 | 418 | 6 | నుద్వేగిం | నుద్వేగిం |
| 98 | 428 | 3 | నేళ | నేళ్ళ |
| 99 | 436 | 3 | నేడ్చి | నేడ్చె |
| | 439 | 2 | ఉమీ | బసిఉమీ |